సూర్య
18 వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

శనివారం | 30 నవంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 39
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం చతుర్దశి ఉ.9.35 వరకు విశాఖ మ.12.35 వర్జ్యం సా.4.53 నుంచి 6.37 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.37 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 759 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 216 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 4 శాతానికిపైగా లాభపడ్డ భారతీ ఎయిర్ టెల్

## ఎందుకు ఓడిపోయాం



6 లో

- హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మేధోమధనం
- ఏఐసీ హెడ్ క్వార్టర్స్ సమావేశానికి అధ్యక్షత వహించిన మల్లికార్జున్ ఖర్గే
- హాజరైన , లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సీడబ్ల్యూసీ సభ్యులు

## బీజేపీపై కోపంతో
# దేశంపై కుట్రలు


- ఎవరైనా రాజ్యాంగ బద్ధంగా తమ అభిప్రాయాలను వెల్లడించొచ్చు
- అధికారం తమ జన్మహక్కుగా భావించే వారికి దశాబ్ద కాలంగా అది దక్కలే
- వారి అబద్ధాల దుకాణం 50-60 ఏళ్లుగా నడుస్తోంది
- ప్రతిపక్షాలు పౌరులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం
- భువనేశ్వర్‌లో బీజేపి పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రధాని మోడీ



6 లో

## రెవెన్యూ సేవలు
# సులభతరం

- ఆన్‌లైన్‌లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలి
- ధృవపత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండకూడదు
- రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీల పరిష్కారంపై థర్డ్ పార్టీతో ఆడిట్
- రీసర్వేతో తెలెత్తిన 2.29 లక్షల సమస్యల సత్వర పరిష్కారం, సమస్యలకు తావు లేకుండా రీ సర్వే చేపట్టాలి
- రెవెన్యూ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



2 లో

రాష్ట్రంలో రెవెన్యూ సేవలు సులభతరం కావాలని.....ఆన్లైన్ లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ కాలంలో కూడా సర్టిఫికేట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని సిఎం అన్నారు.



2 లో

## తమ రాజకీయం కోసం విద్యార్థుల్ని
## బలిచేసే కుట్రలు చేస్తున్నారు

- బిఆర్ఎస్ నాయకులకు గురుకుల హాస్టల్లో కొంతమంది ఉద్యోగులకు సంబంధాలు
- మంత్రి సీతక్క

## బీఆర్ఎస్ నేతల దీక్షా దివస్ ర్యాలీ

- 2009 నవంబర్ 29న ఆమరణ దీక్ష చేపట్టిన కేసీఆర్
- బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, కవిత, తలసాని శ్రీనివాస్ యాదవ్ తోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దీక్ష దివస్ ర్యాలీ

7 లో

## ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తా



2 లో

- అర్జీదారులకు హోమ్ మంత్రి హామీ
- ప్రజాదర్బార్‌లో ఫిర్యాదుల వెల్లువ

సమస్యలో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తా..వారి కష్టాలు తీరుస్తానంటూ హోం మంత్రి వంగలపూడి అనిత భరోసానిచ్చారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ఉద్ఘాటించారు.

## అత్యంత నిరుపేదలకు
# తొలి ప్రాధాన్యం

- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీపై ఇప్పటికే కమిటీల ఏర్పాటు
- దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులకు ప్రాధాన్యక్రమం
- పంపిణీలో గ్రామ కార్యదర్శితో పాటు మండ్ల స్థాయి అధికారుల్ని బాధ్యులను చేయండి
- ఉన్నతాధికారుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
- పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కాంగ్రెస్ ఎన్నికల ఆరు గ్యారంటీల హామీల్లో కీలకమైనది ఇందిరమ్మ ఇళ్ళు . సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే ఈ హామీ అమలుపై కసరత్తులు జరుగుతున్నాయి. ఇదివరకే ఇందిరమ్మ ఇళ్ల పంపిణీపై ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. ఇక ఇళ్ల పంపిణీపై శ్రద్ధ పెట్టింది. అందులో భాగంగా శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు.



7 లో

## పోలవరం ప్రాజెక్టును
## ఎత్తుకు నిర్మిస్తాం



- 41.15 మీ.ఎత్తుకే నీరు నింపుతామని గత ప్రభుత్వమే కేంద్రానికి ప్రతిపాదన పంపింది
- దానిపై ఆర్టీఐ ద్వారా అడిగిన ప్రశ్నకు పిపిఏ ఇచ్చిన సమాధానం వైసిపికి చెంపపెట్టు
- రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు డా.నిమ్మల రామానాయుడు

వివరాలు-3లో

## ఫుడ్ పాయిజన్‌పై
# సర్కార్ సీరియస్

- హాస్టల్ ఫుడ్ పాయిజన్‌పై రాజకీయం చేస్తున్నారు
- విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది
- హాస్టల్ విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత రేవంత్ సర్కార్‌దే
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



3 లో

హాస్టల్లో జరిగిన కల్తీ ఫుడ్ పై ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. శుక్రవారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి తో కలిసి సిద్ధిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని శ్రీ రుద్రేశ్వర్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీరుద్రేశ్వరుని దర్శనం చేసుకోగా వేద పండితులు శ్రీ రుద్రేశ్వర్ ఆలయ ప్రశస్తిని మంత్రికి వినిపించి, ఆలయ అభివృద్ధికి సహకరించాలని విన్నవించి ఆశీర్వాదం అందజేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సీఎం పదవిపై కొనసాగుతున్న
# మహా ఉత్కంఠ

- మీటింగ్ రద్దు చేసి సొంతూరుకు వెళ్లిపోయిన శిందే..!
- మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు
- ఎన్నికలు పూర్తయినా ఇంకా తేలని సీఎం పేరు
- పదవికి అర్హులెవరన్నది తేల్చని బిజెపి అధిష్టానం

అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా మహారాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. సీఎం పీఠం కోసం చర్చలు జరుగుతున్నాయి. అయితే ముంబయిలో జరగాల్సిన కీలక సమావేశం రద్దు అయినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.



6 లో

## ట్రంప్ ప్రాణాలకు
## రక్షణ లేదు



6 లో

- ఇప్పటికే హత్యాయత్నాలు దిగ్భ్రాంతి కలిగించాయి
- రష్యా అధినేత పుతిన్ హెచ్చరిక

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. ఈక్రమంలో అగ్రరాజ్యానికి కాబోయే అధ్యక్షుడిపై రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. ఆయన తెలివైన రాజకీయ నేత అని అన్నారు.

## పోర్ట్‌లోకి రేషన్ బియ్యం
# ఎలా వచ్చాయి

- నేను తనిఖీకి వచ్చే సమయంలో ఎస్పీ సెలవుపై వెళ్లడం అనుమానం కలిగిస్తోంది
- కాకినాడ పోర్టును తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- అక్రమ బియ్యం రవాణా చేస్తున్న షిప్‌ను పరిశీలించిన వైనం
- ఎన్నికల సమయంలో తాము చెప్పిందే ఇప్పుడు నిజమైందని వెల్లడి

కాకినాడలోని యాంకరేజ్ పోర్టులో రేష్న బియ్యం ఎలా వ్చాుయంటూ అధికారుల్ను నిల్దీశారు ఉప ముఖ్యమంత్రి ప్వ్ క్ల్యాణ్ . ఈ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం ఇంత భారీగా అక్రమ రవాణా జరుగుతుంటే ఏం చేస్తున్నారని పోర్ట్ అధికారుల్పైనా, డిఎస్పీపైనా ఫైర్ అయ్యారు..



2 లో

## ట్రయల్ కోర్టు ఎలాంటి
## ఉత్తర్వులు ఇవ్వొద్దు



6 లో

- సంభాల్లోని ప్రార్థనా మందిరం సర్వేలో భాగంగా ఘర్షణలు
- ఈ వ్యవహారంపై సుప్రీం ఆదేశాలు

ఉత్తర్రపదేశ్‌లోని సంభాల్లో న్యాయస్థానం ఆదేశాలతో ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై సంభాల్ జామా మసీద్ కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సర్వేపై స్టే విధించాలని కోరింది.



# రైతు భరోసాపై మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రైతు భరోసాపై కీలక అప్‌డేట్ వచ్చేసింది. రైతు భరోసాను ఎప్పుడు ఇస్తారనే దానిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టతనిచ్చారు. అలాగే వచ్చే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 7 లక్షల కోట్లు అప్పు చేసి కాళేశ్వరం కడతా అని చెప్పి కూలిపోయే కాళేశ్వరం కట్టారని విమర్శించారు. వచ్చే మూడేళ్లలో ప్రతీ ఊరికి బీటీ రోడ్ వేస్తామని.. మండలం నుంచి జిల్లా కేంద్రానికి రహదారి విస్తరణ చేస్తామని వెల్లడించారు. నిజామాబాద్, నవంబర్ 29: రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రైతు భరోసాపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన చేశారు. నిజామాబాద్ సమీపంలోని రాంరెడ్డి గార్డెన్‌లో ఈరోజు (శుక్రవారం) నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... సంక్రాంతికి ఎకరాకు 7 వేల చొప్పున రైతు భరోసా వేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. కేసీఆర్ 10 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకి ఇవ్వలేదని విమర్శించారు. వచ్చే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తామని తెలిపారు. 7 లక్షల కోట్లు అప్పు చేసి కాళేశ్వరం కడతా అని చెప్పి కూలిపోయే కాళేశ్వరం కట్టారని విమర్శించారు. వచ్చే మూడేళ్లలో ప్రతీ ఊరికి బీటీ రోడ్ వేస్తామని.. మండలం నుంచి జిల్లా కేంద్రానికి రహదారి విస్తరణ చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం వచ్చిన మూడో రోజు నుంచే బావ బామ్మర్ది ప్రజా ప్రభుత్వం పడిపోతుందని విమర్శిస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్షా దివస్‌పై మంత్రి కోమటిరెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. "ఇందాక ఎక్కడోకాయన కేసీఆర్ బొమ్మ పెట్టి దీక్షా దివస్ అని పోస్టర్ చుసిన.. బీఆర్ఎస్ నేతల హడావిడి చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు. అయన గ్లూకోజులు, విటమిన్స్ తీసుకుంటూ చేసిన దీక్షకు కూడా ఇంత బిల్డప్ ఇస్తారా? కేసీఆర్ దీక్షలో ఏం తీసుకున్నారో మా గోనె ప్రకాష్ రావుని అడిగితే కుల్ల కుల్ల చెప్తడు" అంటూ కామెంట్స్ చేశారు.

# రెవెన్యూ సేవలు సులభతరం కావాలి

**● ఆన్‌లైన్‌లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలి ● ధృవపత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండకూడదు ● రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీల పరిష్కారంపై థర్డ్ పార్టీతో ఆడిట్ ● ఆన్‌లైన్ రికార్డులు మార్చి ప్రజలను భయపెట్టి భూములు కొట్టేసిన వారిపైన కఠిన చర్యలు ● రెవెన్యూ శాఖ సమూల ప్రక్షాళన....తప్పు చేసే అధికారులకూ శిక్ష ● రీసర్వేతో తలెత్తిన 2.29 లక్షల సమస్యల సత్వర పరిష్కారం, సమస్యలకు తావు లేకుండా రీ సర్వే చేపట్టాలి ● ఫ్రీ హోల్డ్ భూముల్లో జరిగిన 7,827 ఎకరాల అక్రమ రిజిస్ట్రేషన్‌లపై విచారణ ● రెవెన్యూ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో రెవెన్యూ సేవలు సులభతరం కావాలని.....ఆన్లైన్ లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ కాలంలో కూడా సర్టిఫికేట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని సిఎం అన్నారు. బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్ కం సర్టిఫికెట్ వంటి సర్వీసుల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా ఆన్ లైన్ లో సేవలు పొందేలా చేయాలన్నారు. రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. ఈ సమీక్షకు మంత్రి అనగాని సత్యప్రసాద్ తో పాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం తీరుపై సిఎం సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలపై అన్ని శాఖలకు సంబంధించి 1,74,720 అర్జీలు రాగా అందులో 67,928 అర్జీలు కేవలం రెవెన్యూ విభాగం నుంచే వచ్చాయి. మొత్తం అర్జీలలో 1,32,572 పరిష్కరించగా...ఇందులో 49,784 రెవెన్యూ సమస్యలకు సంబంధించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ రికార్డులు, భూ కబ్జాలు, అసైన్మెంట్ భూములు వంటి సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు వివరించారు. ప్రజల నుంచి వచ్చే వినతులపై సత్వర, పూర్తి స్థాయి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. తమ వినతులు, సమస్యలపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇకపై ఉంటే సహించేది లేదని సిఎం వ్యాఖ్యానించారు. ఒక దరఖాస్తు వస్తే దాన్ని పూర్తి స్థాయిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని... మొక్కుబడి తంతు కుదరదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా ఎప్పుడూ లేనంతగా రెవెన్యూ శాఖ పరిధిలో పెద్దమొత్తంలో సమస్యలు తలెత్తాయని...వీటి పరిష్కారం కోసం ప్రజలు కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని సిఎం అన్నారు. ప్రజలు సులభంగా రెవెన్యూ సేవలు పొందేందుకు అవసరమైన ప్రక్షాళన చేపట్టాలని సిఎం అభిప్రాయపడ్డారు. ఏ తరహా ఫిర్యాదును ఎలా పరిష్కరిస్తున్నారు, ఎంత సమయం తీసుకుంటున్నారు, ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవుతుందా లేదా అనే అంశాలపై థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చెయ్యాలని సీఎం అన్నారు. గత 5 ఏళ్లలో జరిగిన భూ కబ్జాలు, తప్పుడు లావాదేవీలు, వివాదాలపై శాఖా పరంగా తీసుకుంటున్న చర్యలను, నివేదికలను అధికారులు వివరించారు. రాష్ట్రంలో గత 5 ఏళ్లలో 13,59,805 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారని...వీటిలో 4,21,433 ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చేసినట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. మొత్తం ఫ్రీ హోల్డ్ భూముల్లో 25,284 ఎకరాలు రిజిస్ట్రేషన్ అవ్వగా...అందులో 7,827 ఎకరాల భూముల రిజిస్ట్రేషన్ లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ 7,827 ఎకరాలకు సంబంధించి జరిగిన అవకతవకల్లో రెవెన్యూ అధికారుల, సిబ్బంది సహా ఎవరి పాత్ర ఉంది, కారకులు ఎవరు, తెరవెనుక ఉన్న వాళ్లు, బీనామీలు, రాజకీయ నేతల ప్రమేయాన్ని కూడా తేల్చాలని సిఎం ఆదేశించారు. ఫ్రీ హోల్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ లు జరిగిన మొదటి 10 మండలాలపై అధికారులు సీఎంకు వివరించారు. పెనుకొండ, నందలూరు, వెదురుకుప్పం, ధర్మవరం, వీరబల్లి, సోమందేపల్లి, ఏర్పేడు, దోర్నాల, రొద్ద, రామాపురం మండలాల్లో పెద్ద మొత్తంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు అధికారులు తెలిపారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి.....కారకులపై చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. అదే విధంగా 4,21,433 ఎకారాల ఫ్రీ హోల్డ్ భూమల్లో జరిగిన నిబంధన ఉల్లంఘనలను కూడా తేల్చాలని సిఎం అధికారులను అన్నారు.

**రీ సర్వే సమస్యల సత్వర పరిష్కారం**

మొత్తం 16,816 గ్రామాలకు గాను 6,698 గ్రామాల్లో 85 లక్షల ఎకరాలల్లో రీ సర్వే పూర్తి అయ్యింది. అయితే ఆ రీ సర్వేలో తప్పులపై ప్రజల నుంచి 2,79,148 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని పరిష్కరించడంతో పాటు...ఇప్పటికే రీ సర్వే జరుగుతున్న గ్రామాలతో పాటు....రీ సర్వే మొదలవ్వని గ్రామాల్లోకూడా పారదర్శకంగా, సమస్యలు తలెత్తకుండా సర్వే పూర్తి చెయ్యాలని సిఎం అదేశించారు. అనంతరం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం 77,98,516 సరిహద్దు రాళ్లు నాటి సిఎం బొమ్మలతో ముద్రించింది. కూటమి ప్రభుత్వం వీటిని తొలగించి సరిహద్దు రాళ్లు ఇస్తామన్న మాట మేరకు...ఆ రాళ్లపై బొమ్మల తొలగింపు జరుగుతోంది.

# పోర్ట్‌లోకి రేషన్ బియ్యం ఎలా వచ్చాయి

**● నేను తనిఖీకి వచ్చే సమయంలో ఎస్పీ సెలవుపై వెళ్లడం అనుమానం కలిగిస్తోంది ● కాకినాడ పోర్టును తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ● అక్రమ బియ్యం రవాణా చేస్తున్న షిప్‌ను పరిశీలించిన వైనం ● ఎన్నికల సమయంలో తాము చెప్పిందే ఇప్పుడు నిజమైందని వెల్లడి ● కేసులు పెట్టినా అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారని అసంతృప్తి**





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడలోని యాంకరేజ్ పోర్టులో రేష్న్ బియ్యం ఎలా వ్చాయంటూ అధికారుల్ను నిల్దీశారు ఉప ముఖ్యమంత్రి పవ్న క్ల్యాణ్ . ఈ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం ఇంత భారీగా అక్రమ రవాణా జరుగుతుంటే ఏం చేస్తున్నారని పోర్ట్ అధికారుల్పైనా, డిఎస్పీ పైనా ఫైర్ అయ్యారు.. ఇటీవ్ల బియ్యం అక్రమ రవాణా వ్యవహారం వెలుగు చూసిన నేపథ్యంలో కాకినాడ పోర్టును మంత్రి నాదెండ్ల మనోహర్తో కలిసి పరిశీలించారు. అలాగే రెండు రోజుల క్రితం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆధ్వర్యంలో సముద్రం లోపల సుమారు 9 నాటికల్ మైళ్ల దూరంలో రవాణాకు సిద్ధమై పట్టబడిన నౌక వ్ద్ద స్ముద్రంలో ప్యిణించి అక్కిడికి చేరుకున్నారు.. అందులో ఉన్న 640 టన్నుల బియ్యాన్ని పవన్ స్వయంగా వెళ్లి చూశారు. పశ్చిమ ఆఫ్రికా దేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న బార్జో బియ్యాన్ని పరిశీలించారు. ఈ సంద్ర్భంగా ప్వ్న మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, నాయకులు వచ్చి అక్రమ రవాణాను ఆపితేకానీ . చర్యలు చేపట్టరా అని పోర్ట్ అధికారుల్ను నిలదీశారు. కాకినాడ పోర్టు నుంచి ఈ స్థాయిలో బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. అలాగే డీఎస్పీ రఘువీర్ విష్ణువు, ఎమ్మెల్యే కొండబాబును కూడా ప్ర్శ్నించారు. దీని వెనుక ఎంతటి వారున్నా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# భవిష్యత్ తరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం

**● ఏపీని వదిలివారంతా వస్తున్నారు ● విజన్ 2047కు అనుగుణంగా సీఎం చర్యలు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందని మంత్రి కొల్లురవీంద్ర అన్నారు. గత ఐదేళ్లల్లో రాష్ట్రం వదిలిన వారు ఇప్పుడు మళ్లీ ఏపీ వైపు చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వపరంగా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సహకాలు ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశం ఉపయోగించు కోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనకు అనుగుణంగా ఏపీ ఛాంబర్ ఈ బిజినెస్ ఎక్స్‌పో ఏర్పాటు చేయడం అభినందనీయం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం ఏపీ ఛాంబర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా బిజినెస్ ఎక్స్‌పోను మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను ఎక్స్ పోలో వివరిస్తున్నారన్నారు. పారిశ్రామికవేత్తగా ఎదగాలంటే అనువైన మార్గాలు ఇక్కడ తెలుసుకోవచ్చన్నారు. మనకి తీర ప్రాంతంలో ఎంతో సంపద ఉందని... దాని పై దృష్టి పెట్టకపోవడం వల్ల నష్ట పోయామని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు వచ్చాక నేడు ఏపీ రూపు రేఖలు మారుతున్నాయన్నారు. గతంలో చంద్రబాబు విజన్ 2020 అంటే నవ్వారని.. కానీ ఇప్పుడు హైదరాబాద్‌ను చూస్తే చంద్రబాబు దూరదృష్టి అందరికీ అర్థమైందన్నారు. విభజన తరువాత బస్సులో ఉండి పాలన చేశారని.. ఎన్నో పరిశ్రమలను ఏపీకి తీసుకువచ్చారని తెలిపారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల అన్నీ వెనక్కిపోయాయని మండిపడ్డారు. ఇప్పుడు విజన్ 2047 అని చంద్రబాబు ప్రకటించారని.. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందన్నారు. గత ఐదేళ్లల్లో రాష్ట్రం వదిలిన వారు ఇప్పుడు మళ్లీ ఏపీ వైపు చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వపరంగా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సహకాలు ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశం ఉపయోగించు కోవాలని కోరారు. ఇటువంటి ఎక్స్ పోలకు వచ్చి ఉన్న అవకాశాలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కూడా ఎంతో అవసరమన్నారు. ఎక్కడకి వెళ్లినా మన తెలుగు వాళ్లు సత్తా చాటుతున్నారన్నారు. మచిలీపట్నంలో పోర్ట్ నిర్మాణం జరుగుతోందని.. అక్కడ కూడా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. లక్ష్యాలను నిర్దేశించుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

**రండి.. మీ కలలను నిజం చేసుకోండి: మంత్రి శ్రీనివాస్...**

ఏపీ ఛాంబర్ బిజినెస్ ఎక్స్ పో అందరికీ ఉపయోగకరంగా ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 160 మంది ఎగ్జిబిటర్స్ ఈ ఎగ్జిబిషన్ లోపాల్గొన్నారని తెలిపారు. గత ఐదేళ్లల్లో పరిశ్రమ రంగాన్ని పట్టించుకోలేదని.. ఉన్న పరిశ్రమలు కూడా తరలి పోయేలా భయపెట్టారని మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారన్నారు. ప్రతిభ ఉన్న యువత ... పొట్ట చేత పట్టుకుని అవకాశాల కోసం తరలివెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. సీఎం చంద్రబాబు స్వయంగా అనేక మంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడారని.. పరిశ్రమలు, పెట్టుబడులు పెట్టాలని ఏపీకి ఆహ్వానించారన్నారు. చిన్న తరహా పరిశ్రమలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా మారాలనేది చంద్రబాబు ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. రతన్ టాటా ఎలా ఎదిగారన్నది నేటి యువత తెలుసుకోవాలన్నారు. కొత్త కొత్తగా అవకాశాలకు సాంకేతికత జోడిస్తే రాణించవచ్చున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల తరహాలో అనేక చిన్న పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ కింద ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. చేతి వృత్తుల ఉత్పత్తులు, మైక్రో ఇండస్ట్రీస్‌కు మార్కెటింగ్ అవసరమన్నారు. ఏపీలో తప్పకుండా పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని.. లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని వెల్లడించారు.

## ఒక్కనాడైనా జై తెలంగాణ అన్నావా

### రేవంత్‌పై హరీష్ విసుర్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉద్యోగ గర్జన సన్నాహక సమావేశంలో ఆమరణ నిరాహార దీక్షకు కేసీఆర్ సంకల్పం తీసుకున్నారని.. కరీంనగర్ నుంచి దీక్ష కోసం కేసీఆర్ వస్తుంటే ఆయన్ను అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారని హరీష్‌రావు అన్నారు. కేసీఆర్‌కు మద్దతుగా సిద్దిపేటలో దీక్ష శిబిరంలో దీక్ష చేస్తున్న తమపై గొర్రెల మందపై తోడేళ్ళు పడ్డట్టు పోలీసులు అరెస్టులు చేశారని మండిపడ్డారు. ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి, రంగాధంపల్లి అమర వీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ కొందరు దొంగలు పార్టీలోకి వచ్చారని పందికొక్కుల్లగా తిని మళ్లీ వెళ్లిపోయారని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణను కాపాడాలని ఆరోజు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. ఇకపై అలాంటి వారికి పార్టీలో చోటు ఉండదని స్పష్టం చేశారు. 1956 లోనే ఉమ్మడి రాష్ట్రాన్ని నాటి పెద్దలు వ్యతిరేకించారని తెలిపారు. నాటి పరిస్థితుల్లో రాజకీయ ప్రక్రియ ద్వారా స్వరాష్ట్ర సాదనకు కేసీఆర్ బయలుదేరారని తెలిపారు. కేంద్రంలో కామన్ మినిమం ప్రోగ్రాంలో తెలంగాణను చేర్చారని... షిప్పింగ్ శాఖ ఇస్తే, డీఎంకే వాళు ్ళ అడిగితే ఇచ్చేశారని వెల్లడించారు. తెలంగాణ కోసం శాఖ లేని మంత్రిగా ఆరు నెలలు కేసీఆర్ పని చేశారని గుర్తు చేశారు. అయినా కాంగ్రెస్ ఏం చేసిందో తెలిసిందే.. ఎన్నో పోరాటాలు, అవమానాలు ఎదురయ్యాయన్నారు. గడ్డి పోచల్లాగా పదవులను తెలంగాణ కోసం త్యాగం చేశామన్నారు. కాంగ్రెస్, టీడీపీలు తెలంగాణకు అనుకూలమని తీర్మానాలు చేసి, అవసరాలు తీరాక మాట మార్చారని దుయ్యబట్టారు. బీజేపీ ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని చెప్పి మాట తప్పిందన్నారు. ఉద్యోగ గర్జన సన్నాహక సమావేశంలో ఆమరణ నిరాహార దీక్షకు కేసీఆర్ సంకల్పం తీసుకున్నారని.. కరీంనగర్ నుంచి దీక్ష కోసం కేసీఆర్ వస్తుంటే ఆయన్ను అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారన్నారు.

# ఉద్యమానికి ఊపిరిలూదిన కరీంనగర్

**● మాజీ మంత్రి కేటీఆర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉద్యమానికి ఊపిరిలోదిన గడ్డ కరీంనగర్ అని మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీకి జన్మనిచ్చిన పురిటి గడ్డ కరీంనగర్, కరీంనగర్ లో జరిగిన సింహాగర్జన ద్వారానే కేసీఆర్ దేశానికి పరిచయమ్యారన్నారు. ఎక్కడుంది తెలంగాణ అన్నోళ్లకు ఆనాటి లోక్ సభ ఎన్నికల్లో 2 లక్షల మెజార్టీ ఇచ్చి తెలంగాణ వాదం ఎంత బలంగా ఉందో ఇక్కడి ప్రజలు చూపించారు. 2009లో ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందన్నప్పు డు చాలా మంది అవమానకరంగా మాట్లాడారు. తెలంగాణ వాదం ఇక లేదని అన్నారు. కానీ కేసీఆర్ ఇదే కరీంనగర్ వేదికగా నా శవయాత్రనో ..తెలంగాణ జైత్రయాత్రనో అంటూ గర్జించారు. అలాంటి కరీంనగర్ గడ్డకు, కరీంనగర్ బిడ్డకు వందనం తెలియజేస్తున్నా అని అన్నారు. కరీంనగర్ ప్రజల పోరాట స్ఫూర్తి లేకుంటే తెలంగాణ సిద్ధించేదో లేదో తెలియదు. కేసీఆర్ ఆమరణ దీక్షా చేపట్టి 15 ఏళ్లు గడిచిన సందర్భంగా ఇవ్వాళ. మనం ఎటు పోవాలో.తెలుసుకోవాలంటే..ఎక్కడ ప్రారంభమయ్యామో తెలుసుకోవాలని కేసీఆర్ నిత్యం చెబుతుంటారు. అప్పట్లో 8 ఏళ్లు హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా ఉన్న మన రాష్ట్రాన్ని బలవంతంగా ఆంధ్రా తో కలిపారు. తెలంగాణను ఆంధ్రాతో కలిపినప్పుడు ఒక అమాయక అమ్మాయికి...ఉషారైన అబ్బాయి చేస్తున్న పెళ్లి ఇది అని అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నిజామాబాద్ వేదిక గా అన్నారు. ఈ బంధం బాగుంటే సరే...లేదంటే ఎప్పుడైనా విడిపో వచ్చని చెప్పారు. ఆనాడే ఇష్టం లేని పెళ్లి చేసినట్లు ఆయనే అంగీకరించారు. ఆనాడు తెలంగాణను ఆంధ్రాతో కలిపి ఈ ప్రాంతానికి అన్యాయం చేసింది ఈ కాంగ్రెస్ పార్టీయే. 1956 నుంచి 1969 జరిగిన అన్యాయలకు రగలిపోయిన తెలంగాణ ప్రజలు 1969 తొలి దశ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1971 వరకు ఈ ఉద్యమం అద్భుతంగా సాగింది. తెలంగాణ పౌరుషం చాటుతూ అప్పుడు ప్రజా సమితి పార్టీ 14 పార్లమెంట్ సీట్లలో 11 సీట్లు గెలిచింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న ఆత్మను ప్రజలు సాక్షాత్కారించారు. 371 మంది ఆనాటి పోరాటంలో అసువులు బాసారు. అయిన సరే తెలంగాణ ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ బేఖాతరు చేసింది. అయిన ప్పటికీ ప్రొఫెసర్ జయశంకర్ గారు, ఆర్ విద్యా సాగర్ రావు గారు, మేధావులు, కవులు, కళాకారులు ఎప్పటికైనా ఎవరైనా ఉద్యమ నేత రాకపోతారా అని తెలంగాణ వాదాన్ని వ్యాప్తి చేశారు. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు అన్నట్లుగా కేసీఆర్ వారు అనుకున్నట్లుగా ఉద్యమాన్ని ప్రారంభించారు. కరీంనగర్ వేదికగా రణగర్జన తో కేసీఆర్ చచ్చుడో...తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఆయన ఉద్యమాన్ని ప్రారంభించారు. ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టండంటూ ఎంతో ధైర్యంగా కేసీఆర్ గారు ప్రకటన చేశారు. పదవి త్యాగంతో ఉద్యమాన్ని మొదలు పెట్టి... ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నేత కేసీఆర్ మాత్రమే అని అన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ గారి ఒక్కో మాట తూట లాగా పేలింది. రాజకీయ వేదిక ద్వారానే తెలంగాణ సాధిస్తామని ఆయన చెప్పారు.

## ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తా

**● అర్జీదారులకు హోం మంత్రి హామీ ● ప్రజాదర్బార్‌లో ఫిర్యాదుల వెల్లువ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సమస్యల్లో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తా..వారి కష్టాలు తీరుస్తా నంటూ హోం మంత్రి వంగలపూడి అనిత భరోసానిచ్చారు.ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ఉద్ఘాటించారు. నక్కపల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆమె శుక్రవారం ప్రజదర్బార్ నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాలు నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరాగా హోం మంత్రి అర్జీలు స్వీకరించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.సుమారు 1000 కు పైగా అర్జీలు వచ్చాయి. భూ సమస్యలు, శాంతిభద్రతలు,కుటుంబ సమస్యలు, కొత్త ఫించన్లు,రేషన్ కార్డులు తదితర అంశాలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరిస్తామని ఆమె చెప్పారు. కొన్ని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు. జిల్లా అధికారులతో పాటు పాయకరావుపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## తమ రాజకీయం కోసం విద్యార్థుల్ని బలిచేసే కుట్రలు చేస్తున్నారు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బిఆర్ఎస్ నేతలు తమ రాజకీయాల కోసం విద్యార్థుల్ని బలి చేసే ప్రయత్నం చేస్తున్నారని వీరిపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ప్రభుత్వాన్ని అస్థిరపరిచే విధంగా వ్యవహరిస్తున్న వారిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర దర్యాప్తు చేసి వాస్తవాలు ప్రజల ముందు ఉంచాలనీ, బిఆర్ఎస్ నాయకులకు గురుకుల హాస్టల్లో కొంతమంది ఉద్యోగులకు సంబంధాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు టిఆర్ఎస్ తప్పు ప్రచారం చేస్తుందన్నారు. గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచిన తర్వాతే కొన్నిచోట్ల ఫుట్ పాయిజన్ ఘటనలు జరగడం వెనుక కుట్ర ఉందన్నారు. ఈ కుట్రలపై సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర విచారణ జరపాలని కోరారు.

## దిలావల్‌పూర్ ఇథనాల్ కంపెనీ ఎపిసోడ్

### విచారణలో విస్తుపోయే నిజాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు అంశం తీవ్ర చర్చకు దారి తీసిన నేపథ్యంలో ఈ ఎపిసోడ్‌పై సర్కార్ సీరియస్ అయ్యింది. గత ప్రభుత్వ అండతో పీఎంకే డిస్టలరీ కంపనీ నిబంధనలు తుంగలో తొక్కిందని ఫైర్ అయ్యింది. ప్రభుత్వ విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈసీ తీసుకునే విషయంలో సదరు కంపనీ కేంద్రాన్ని, పర్యావరణ శాఖను మోసం చేసినట్లు గుర్తించింది. 2023, డిసెంబర్ 7కు ముందే టీఎస్-ఐపాస్ ద్వారా ఆ కంపెనీకి అనుమతులు జారీ అయినట్లు సర్కార్ చెబుతోంది. పీఎంకే డిస్టిలేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఫ్యూయల్ ఇథనాల్‌కు మాత్రమే కేంద్రం అనుమతి ఇచ్చింది.. కానీ ఇథనాల్, ఎక్స్ ట్రా న్యూటల్ ఆల్కహాల్, ఇండస్ట్రియల్ స్పిరిట్స్, అబ్జల్యూట్ ఆల్కహాల్ లాంటి అన్ని ఉత్పత్తులకు అప్పటి మంత్రివర్గం అనుమతి ఇవ్వడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితి. కేసీఆర్ ప్రభుత్వం పీఎంకే కంపెనీకి అనుకూలంగా మంత్రివర్గంలోనే అడ్డగోలు అనుమతులు జారీ చేసిందని రేవంత్ సర్కార్ చెబుతోంది. ఫ్యూయల్ ఇథనాల్ సాకు చూపించి ఏకంగా ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మినహాయింపు పొందేందుకు ఇథనాల్ కంపనీ అడ్డదారులు తొక్కినట్లు గుర్తించింది. కేంద్రం ఇచ్చిన పర్యావరణ అనుమతి ప్రకారం అక్కడి స్థానిక సంస్థల నుంచి ఎన్వోసీ తీసుకోవడం తప్పనిసరి. ఎన్వోసీ తీసుకోకుండానే పీఎంకే డిస్టిలేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ.. అప్పట్లోనే ప్రహరి నిర్మించేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం అండదండలతోనే పర్యావరణ అనుమతుల నిబంధనలను యధేచ్ఛగా ఉల్లంఘించిందనేది సర్కార్ వారి మాట. 2022, అక్టోబర్ 22న 600 లక్షల లీటర్ల ఇథనాల్ / ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్/ ఇండస్ట్రియల్ స్పిరిట్స్ / అబ్సల్యూట్ ఆల్కహాల్ తయారీకి లెటర్ ఆఫ్ ఇండెంట్ కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసింది.

## తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం

### లగచర్ల భూసేకరణ రద్దు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో సంచలనంగా మారిన లగచర్ల భూ వివాదంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల ఆందోళనకు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. లగచర్ల భూసేకరణ రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. వికారాబాద్ జిల్లా లగచర్ల భూ వివాదంలో గిరిజనుల ఆందోళనకు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ మేరకు భూసేకరణ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫార్మా విలేజ్ కోసం దుద్యాల మండలం లగచర్లలో భూసేకరణను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. భూ సేకరణ చట్టం 2013లోని సెక్షన్ 93 ప్రకారం ఉపసంహరించుకున్నట్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామాలలో ప్రజల అభిప్రాయ సేకరణ తర్వాత భూసేకరణ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటన చేశారు. ఆయా గ్రామాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో రేవంత్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటును స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ఈ నెల 11న వికారాబాద్ జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు ప్రజల అభిప్రాయ సేకరణ కోసం గ్రామానికి చేరుకోగా వారిపై స్థానిక రైతులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో వెంకట్ రెడ్డి అనే ప్రత్యేక అధికారి తీవ్రంగా గాయపడ్డారు. అంతేకాకుండా, కలెక్టర్ సహా ఇతర అధికారుల వాహనాలు కూడా ధ్వంసం అయ్యాయి. ఘటనపై రేవంత్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేయగా.. మ్నొత్తం19 మంది రైతులను నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేశారు.

## ఏపీలో క్రీడలపై కొత్త పాలసీలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నూతన క్రీడా పాలసీపై క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రీడలను ప్రోత్సాహించేందుకు అత్యుత్తమ పాలసీని రూపొందించిన సీఎం చంద్రబాబుకు విద్యార్థులు, క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం నారావారిపల్లె నుండి రేణిగుంట విమానాశ్రయానికి వెళ్తున్న సమయంలో శ్రీనివాస మంగాపురం వద్ద దాదాపు 2 కి.మీ మేర దారికి ఇరువైపులా బారులు తీరిన క్రీడాకారులు థ్యాంక్యూ సీఎం సర్ ప్లకార్డులతో చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.




# ఎపిలో 88 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆమోదం

● ఎన్టీఆర్ జిల్లాకు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు
● ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్రం బదులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజా నివేదిక ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాలో మొత్తం 88 కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పి.హెచ్.సి) లు ఏర్పాటు చేయనుండగా, ఎన్టీఆర్ జిల్లాలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆమోదం లభించినట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.
టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ ఆంధ్రప్రదేశ్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల గురించి అడిగిన పలు ప్రశ్నలకు శుక్రవారం కేంద్ర సహాయ మంత్రి బదులిచ్చారు. అలాగే ఎన్టీఆర్ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 72 మంది స్టాఫ్ నర్సులకి ఆమోదం లభించగా ప్రస్తుతం అందుబాటులో 68 మంది స్టాఫ్ నర్సులను నియమించినట్లు తెలిపారు. డాక్టర్ల విషయానికి వస్తే 45 మంది డాక్టర్స్ కి ఆమోదం లభిస్తే ప్రస్తుతం అందుబాటులో 42 మంది డాక్టర్ల నియామకం జరిగిందన్నారు.
జిల్లాలోని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిపుణులైన వైద్యుల నియామకం జరగలేదని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 97 మంది స్టాఫ్ నర్సులకి ఆమోదం లభించగా ప్రస్తుతం అందుబాటులో 86 మంది స్టాఫ్ నర్సులను నియమించినట్లు తెలిపారు. డాక్టర్ల విషయానికి వస్తే 49 మంది డాక్టర్స్ కి ఆమోదం లభిస్తే ప్రస్తుతం అందుబాటులో 48 మంది డాక్టర్లు నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఈ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిపుణులైన వైద్యుల నియామకం జరగలేదన్నారు.

# రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతాం

● ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు పుష్కలంగా అవకాశాలున్నాయి ● విజన్ 2047తో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నాం ● గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి సర్వనాశనమైంది
● యువత పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలి
● పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది
● కేంద్ర, రాష్ట్ర సబ్సిడీలతో ఉపాధి కల్పనకు ప్రాధాన్యం
● విజయవాడలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిజినెస్ ఎక్స్‌పో ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పరిశ్రమల స్థాపనతో ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటుగా, రాష్ట్ర ఆర్థిక స్థితి కూడ మెరుగుపడతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడలోని ఎస్.ఎస్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ బిజినెస్ ఎక్స్‌పోను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు, పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే వారికి సలహాలు సూచనలు అందించాలనే ఉద్దేశ్యంతో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో అపారమైన వనరులు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల పరిశ్రమల ఏర్పాటుకు కూడా సానుకూల వాతావరణం ఉంది. సుమారు 900 కి.మీల సముద్ర తీరం ఉంది. తద్వారా పర్యాటకం, మత్స్య గుమతులు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు పుష్కలంగా అవకాశాలున్నాయి. మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఖనిజ సంపదు ఉపయోగించుకుని మరిన్ని మెరుగైన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మనం ఏదైనా సాధించాలనుకుంటే అందుకు విజన్ ఎంతో ముఖ్యమని, గతంలో నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన విజన్ 2020 అందుకు నిదర్శనం. అప్పట్లో అందరూ విజన్ అంటే చూసి నవ్వుకున్నాగానీ, ప్రస్తుతం దాని ఫలాలు అనుభవిస్తున్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో ఐఎస్‌బీ లాంటి విద్యా సంస్థలు, మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీలు రాష్ట్రానికి వచ్చి లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి. అంతెందుకు 2014లో రాష్ట్రం ఎలా ఉంది? ఇప్పుడెలా ఉంది.? అది కాదా విజన్ అంటే. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినా.. తిరిగి కోలుకుంటామనే నమ్మకంతో రాష్ట్ర ప్రజానీకం ఉంది. అదే నమ్మకంతో విజన్ 2047 రూపొందించాం. రాబోయే కాలంలో చేయబోయే అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు కదులుతున్నాం.

**చంద్రబాబు విజన్‌కు.. జగన్ రెడ్డి విధ్వంసానికి మల్లవల్లి ప్రాజెక్టు ప్రత్యక్ష నిదర్శనం**

యువత పారిశ్రామక రంగంలో అడుగు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే కోరుతున్నారు. ఉద్యోగాలు చేయడం కాదు.. ఉద్యోగాలు సృష్టించే స్థాయికి యువత ఎదగాలని పిలుపునిస్తున్నారు. మన రాష్ట్రానికి చెందిన యువత ఎక్కడికో వెళ్లి అక్కడ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు.
ఇక్కడే ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. మచిలీపట్నం నియోజకవర్గంలో త్వరలో పోర్టు నిర్మాణం పూర్తి కాబోతోంది. ఆ ప్రాంతంలో కూడా పెట్టుబడులు పెట్టి అనుబంధ పరిశ్రమల్ని ఏర్పాటు చేయాలని యువ పారిశ్రామిక వేత్తలకు మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. నాలెడ్జ్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఇప్పటికే ఏపీలో స్కిల్ సెన్సస్ కూడా నిర్వహించాం. టూరిజంలో కూడా అనేక ఉపాధి అవకాశాలున్నాయి.





ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా మరిన్ని ఉద్యోగాలతో పాటుగా ఉపాధికీ పుష్కలంగా అవకాశాలున్నాయి. ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధికి వీలుగా పాలసీలు ప్రకటించాం. గత పాలకుల్లా.. విధ్వంసాలను కాకుండా.. అభివృద్ధి జరగాలని బలంగా కోరుకుంటున్నాం. విజన్ 2047 ద్వారా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రశ్రేణి రాష్ట్రంగా మార్చేందుకు పారిశ్రామిక వేత్తలు కూడా సహకారం అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు.
అనంతరం ఎక్స్‌పోను ప్రారంభించారు. స్టాల్స్ అన్నింటినీ పరిశీలించారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు. వీలైనంతగా ప్రభుత్వ సహకారంతో ముందుకు కదలాలని సూచించారు. కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, విజయ డెయిరీ ఛైర్మన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల గారూ.. మీకు తెలుగు అర్థం కాదా?

# ఇంగ్లీష్ అర్థం కాదా?

● జగన్ మీద బురద జల్లడమేనా మీ పని ● వాస్తవాలు తెలుసుకోరా
నిన్న మీ సోదరుడు తెలుగు, ఇంగ్లీష్‌లో సెకీ ఒప్పందం గురించి
● చెప్పినా, వితండత వాదంతో ఉన్నారేమిటి ● మాజీ మంత్రి రోజా ధ్వజం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీలో గత వైసీపీ హయాంలో సౌర విద్యుత్ కోసం సెకీతో చేసుకున్న ఒప్పందం వివాదాస్పదమైన నేపథ్యంలో మాజీ సీఎం జగన్ నిన్న ప్రెస్ మీట్ పెట్టి పూర్తి క్లారిటీ ఇచ్చారు. ఇంత చౌకగా విద్యుత్ కోసం తాను ఒప్పందం చేసుకుంటే అదానీ పేరుతో తనను వివాదంలోకి లాగుతున్నారని ప్రత్యర్థులపై మండిపడ్డారు. దీంతో ఈ వివాదం సద్దుమణిగినట్లు భావిస్తున్న తరుణంలో ఇవాళ ఎంట్రీ ఇచ్చిన పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల తిరిగి అన్నపై విమర్శలు మొదలుపెట్టేశారు. వీటికి వైసీపీ నేత రోజా ఘాటు కౌంటర్ ఇచ్చారు. షర్మిల గారూ.. మీకు తెలుగు అర్థం కాదా? ఇంగ్లీష్ అర్థం కాదా? నిన్న మీ అన్న గారు రెండు భాషల్లో సెకీతో ఒప్పందం అంశానికి సంబంధించి ఆధారాలతో సహా పూర్తి వివరాలు ఇచ్చారు. అయినా సరే ఆంధ్రజ్యోతి రాసిన స్టోరీలో పాయింట్లు పట్టుకుని మీరు మళ్లీ ఒక వితండవాదనతో తిరిగి జగన్ గారి మీద బురద జల్లుతున్నారంటూ ఆర్కే రోజా ఇవాళ ట్వీట్ చేశారు. 2021లో మే నెలలో సెకీ ఎక్కడ వేలం వేసింది? 2.14 పైసలకు ఎక్కడ అమ్మిందంటూ షర్మిల చేసిన వ్యాఖ్యల్ని ప్రశ్నించారు. అదానీ వద్ద గుజరాత్ కరెంటు కొనలేదని, గుజరాత్ ప్రభుత్వ విద్యుత్ కంపెనీ అదే గుజరాత్‌లోని డిస్కంల నుంచి కొనుగోలు చేశాయని రోజా గుర్తుచేశారు. అదానీతో ఒప్పందం చేసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ఏమీ పరుగులు తీయలేదని, 2021, సెప్టెంబరు 15న కేంద్ర ప్రభుత్వ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) నుంచి ప్రభుత్వానికి లేఖ వచ్చిందని, రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, మనకు అంతకు ముందు టెండర్లలో వచ్చిన అత్యల్ప ఆఫర్ అంటే రూ.2.49 కే తమ మార్జిన్‌తో సహా విద్యుత్ సరఫరా చేస్తామని సెకీ ఆ లేఖలో వెల్లడించిన విషయం మీకు తెలియదా అని రోజా ప్రశ్నించారు. గుజరాత్ లో కానీ, రాజస్థాన్ లో కానీ, సోలార్ పవర్ రూ.1.99కి కానీ, రూ.2.10 కానీ వచ్చినా అది మన రాష్ట్రానికి ట్రాన్స్‌పోర్టు చేసే సరికే ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జ్ మరో రూ.1.98 కూడా పడుతుందని రోజా గుర్తుచేసారు. అప్పుడు యూనిట్ ధర డబుల్ అవుతుందన్నారు. ఈ విషయం మీకు తెలియదా? అని షర్మిలను ప్రశ్నించారు. సెకీ మనకు ఇన్సెంటివ్‌గా, ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జెస్ (ఐఎస్‌టీఎస్) మాఫీ అని చెప్పడం కారణంగా యూనిట్ రూ.2.49లకే వస్తోందన్నారు. గుజరాత్ లో యూనిట్ రూ.1.99 అని చెప్పిన చోట ఎక్కడ జనరేట్ చేస్తున్నారని, ఎక్కడ కన్జూమ్ చేస్తున్నారన్నది చూస్తే మాన్యుఫాక్చరింగ్ టేకింగ్ ప్లేస్ గుజరాత్. అమ్మే డిస్కంలు.. మధ్య గుజరాత్, దక్షిణ గుజరాత్, ఉత్తర గుజరాత్ కొనే వాళ్లు. అక్కడే మాన్యుఫాక్చర్ చేసి అక్కడే కొంటున్నారు. కాబట్టే వాళ్లకు ఆ రేట్లు వర్తిస్తున్నాయి.

**LOST DOCUMENT NOTICE**

I, Akkina Srikar, S/o Akkina Venkata Ratnam, aged 40 years, Occupation: Private Employee, residing at H.No: 1-119, Kondalaraopalem, Rayannapalem, Pedavegi Mandal, Eluru, West Godavari District, Andhra Pradesh - 534475, hereby declare that the Triplicate Copy (3rd Copy) of my original Partition Deed, bearing Document No. 10642/2012, registered at the Eluru Registrar Office (R.O.), West Godavari District, Andhra Pradesh, has been lost while shifting my residence.
If anyone finds the above-mentioned document, please contact me at the earliest at - 9666637667



## పోలవరం ప్రాజెక్టును

# 45.72 మీ.ఎత్తుకు నిర్మించి తీరుతాం

● 41.15 మీ.ఎత్తుకే నీరు నింపుతామని గత ప్రభుత్వమే కేంద్రానికి ప్రతిపాదన పంపింది
● దానిపై ఆర్టీఐ ద్వారా అడిగిన ప్రశ్నకు పిపిఏ ఇచ్చిన సమాధానం వైసిపికి చెంపపెట్టు ● నదుల అనుసంధాన ప్రక్రియ ద్వారా గోదావరి మిగులు జలాలను ఉత్తరాంధ్ర,రాయల సీమకు అందిస్తాం
● రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుకు నిర్మించి నీటిని నిల్వ చేయడం జరుగుతుందని ఈవిషయంలో ఎంతమాత్రం రాజీపడబోమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సియం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈఏడాది ఫిబ్రవరి 29వతేదీన 41.15 మీటర్ల ఎత్తుకు పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తామని కేంద్రానికి ప్రతిపాదను పంపగా రివైజ్డ్ కాస్ట్ కమిటీ రూ.47వేల 617 కోట్లు ఆమోదం తెలిపిందని ఈప్రకారం కేంద్ర కేబినెట్ పోలవరానికి రూ.12వేల 157 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు.
వైసిపి నేతలు వారి సాక్షి పత్రిక నిత్యం పోలవరం ప్రాజెక్టుపై విషం చిమ్మడంతో పాటు ప్రజలను తప్పుద్రోవ పట్టించే విధంగా విషపు రాతలు రాస్తోందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును,డయాఫ్రంవాల్ ను విధ్వంసం చేయగా సియం చంద్రబాబు నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ ఇతర పనులను తిరిగి పునర్మించడం జరుగుతోందని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. 2014-2019లో తమ ప్రభుత్వ పాలనలో పోలవరం ప్రాజెక్టు ఫేజ్ -1,ఫేజ్ -2,అని గాని ఎత్తు తగ్గింపు అనిగాని ఉంటే సాక్ష్యం చూపాలని తాను శాసన మండలిలో సవాలు విసిరితే వైసీపీ సభ్యులు తోక ముడిచారని మంత్రి రామానాయుడు పేర్కొన్నారు.ఈప్రభుత్వం వచ్చాక పోలవరం ఎత్తు తగ్గించేస్తోందంటూ చేస్తున్నవిష ప్రచారానికి మొసలి కన్నీటికి సమాచార హక్కు చట్టం ద్వారా పిపిఎ ఇచ్చిన సమాధానం వైసీపీకి చెంపపెట్టని అన్నారు. పోలవరం చరిత్రలో 41.15 మీటర్లు అంటూ ఫేజ్-1 కు బీజం పడింది,వేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని ప్రధాన డ్యామ్ లో 45.72 మీటర్లకు కాకుండా 41.15 మీటర్ల ఎత్తుకే నీళ్లు నింపడం అనే ప్రతిపాదన జగన్ ప్రభుత్వమే కేంద్రానికి ప్రతిపాదన పంపిందని పీపీఏ కుండబద్దలు కొట్టిందని మంత్రి పునరుద్ఘాటించారు.ఒక అబద్ధాన్ని 100 సార్లు చెప్పినా నిజం కాదన్న సత్యాన్ని మాజీ సియం జగన్ గ్రహించాలని హితవు చేశారు.ఆంధ్రుల జీవనాడి రాష్ట్ర ఆర్థిక సంపద పెరుగుదలకు ఆధార బిందువు పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు.
అదే విధంగా సియం చంద్రబాబు ఆలోచన నదుల అనుసంధానం ప్రక్రియని అందుకు అసలు పునాది పోలవరం ప్రాజెక్టని,గోదావరి మిగులు జలాలను నదుల అనుసంధాన ప్రక్రియ ద్వారా ఉత్తరాంధ్ర,రాయలసీమలకు తరలిస్తామని మంత్రి చెప్పారు.కేంద్రంలో,రాష్ట్రంలో ఉన్నది ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కారని కావున పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు సారథ్యంలో పోలవరం ప్రాజెక్టును వేగవతంగా పూర్తి చేసి తీరుతామని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు.

## రాజధానిలో భారీ స్థాయిలో

# హాస్పిటల్,మెడికల్ కాలేజీ

● గత ప్రభుత్వ మూడు ముక్కలాటతో కార్యాలయాల ఏర్పాటుకు ముందుకు రాని సంస్థలు ● డిసెంబర్ చివరికి సంస్థలకు భూ కేటాయింపులు పూర్తి
● జనవరి మొదటి వారం నుంచి రాజధాని నిర్మాణ పనులు ● మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గత ప్రభుత్వ మూడు ముక్క లాటతో రాజధానిలో కార్యాలయాల ఏర్పాటుకు సంస్థలు ముందుకు రాలేదన్నారు మంత్రి నారాయణ. 2019కి ముందు 131 సంస్థలకు భూములు కేటాయించగా...వాటిలో కొన్ని మాత్రమే తమ కార్యాలయాలు ఏర్పాటు ప్రారంభించాయన్నారు... భూములు కేటాయించిన ఇతర సంస్థల నుంచి రాతపూర్వకంగా వివరాలు కోరుతున్నట్లు మంత్రి తెలిపారు..రాజధానిలో సంస్థలకు భూ కేటాయింపులపై వేసిన కేబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో సమావేశమైంది.మంత్రులు నారాయణ,కొల్లు రవీంద్రతో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
మంత్రులు పయ్యావుల కేశవ్,టీజీ భరత్, దుర్గేష్,సంధ్యారాణి జూమ్ ద్వారా సమావేశానికి హాజరయ్యారు. 2019 కి ముందే టీడీపీ ప్రభుత్వంలో 131 సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి తెలిపారు...అయితే ఆయా సంస్థలకు కేటాయించిన భూములను సంబంధించి కాల పరిమితి ముగియడంతో తిరిగి వారి నుంచి రాత పూర్వకంగా అంగీకారం తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు...అయితే తాజాగా అమరావతిలో భారీ స్థాయిలో ఈఎస్ఐ ఆసుపత్రి,మెడికల్ కాలేజీ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఈరోజు కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు...అలాగే గత ప్రభుత్వంలో భూములు పొందిన సంస్థలకు పూర్తి అంగీకారం తెలుపుతూ మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుందన్నారు..

**"ఆయా సంస్థల వివరాలు..**
1.సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్‌కు 5 ఎకరాలు కేటాయింపు. 2. ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ 0.8 ఎకరాలు కేటాయింపు. 3. బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కు 15 ఎకరాలు కేటాయింపు.
4. లార్సన్ అండ్ టర్బో స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కి 5 ఎకరాలు కేటాయింపు. 5. బ్రహ్మకుమారి ఎడ్యుకేషన్ సొసైటీ కి 10 ఎకరాలు కేటాయింపు. 6.టీటీడీకి గతంలో కేటాయించిన 25 ఎకరాలకు పూర్తి అంగీకారం.. గతంలో ఇచ్చిన వారికి అప్పటి ధరలకే భూములు ఇస్తున్నామన్నారు మంత్రి ..దీంతో పాటు ఆయా సంస్థలకు ఇతర రాష్ట్రాల్లో ఎంత భూమి కేటాయించారు..ప్రస్తుతం ఎంత అవసరం అనేదానిపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు.కొత్తగా భూ కేటాయింపులు చేసే సంస్థలకు ధరల అంశంలో ఒక పాలసీ తయారు చేస్తామన్నారు.అన్నీ సంస్థలకు వచ్చే నెలాఖరులోగా భూకేటాయింపులు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించామన్నారు మంత్రి



**జనవరి నుంచి రాజధాని నిర్మాణ పనులు...** వచ్చే జనవరి నుంచీ రాజధానిలో నిర్మాణ పనులు మొదలవుతాయన్నారు మంత్రి నారాయణ..డిసెంబరు నెలాఖరుకల్లా 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, మిగతా టవర్ల నిర్మాణాలు కు టెండర్లు పూర్తవుతాయన్నారు...గతంలో పనులు నిలిచిపోయిన వాటికి సంబంధించి టెండర్ ల ఒప్పందాలు రెండు మూడు రోజుల్లో రద్దు చేస్తామన్నారు..ఆ వెంటనే కొత్తగా టెండర్లు పిలుస్తామని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఆగ్రో ఎకాలజీ, వాతావరణం,

# ఆహారం,ఆరోగ్య సవాళ్లకు పరిష్కారాలు

● ప్రకృతి వ్యవసాయ విదానాలపై 20 దేశాలకు చెందిన 51 మంది అంతర్జాతీయ ప్రతినిధుల పర్యటన
● ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల పరిశీలన ● రైతు సాధికార సంస్థకు ప్రశంసలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లో ఆగ్రో ఎకాలజీ, వాతావరణ, ఆహారం, ఆరోగ్య సవాళ్లకు పరిష్కారాలను చూపుతున్నారని అంతర్జాతీయ వ్యవసాయ ప్రతినిధులు ప్రశంసించారు. శుక్రవారం ప్రకృతి వ్యవసాయ విదానాలపై 20 దేశాలకు చెందిన 51 మంది అంతర్జాతీయ ప్రతినిదులతో చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో పర్యటించి వేర్వేరు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఆగ్రో ఎకాలజీలో జరుగుతున్న నూతన పరిజ్ఞానాన్ని పరిశీలించే క్రమంలో భాగంగా వాతావరణంలో వస్తోన్న మార్పులు, ఆహార భద్రత, ఆరోగ్యం తదితర అనేక సవాళ్ళకు సమాధానంగా రాష్ట్రం లో ప్రకృతి వ్యవసాయం అమలు చేయడం ప్రశంసనీయమని అంతర్జాతీయ ప్రతినిధుల బృందం ప్రశంసించింది. రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ ద్వారా అమలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం రూపొందించిన ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలు ప్రపంచంలో మరెక్కడా చూడలేదని, అనేక సవాళ్లను అధిగమించేలా ఈ సూత్రాలు ఉన్నాయని, ఈ సూత్రాలు ప్రపంచానికి ఎంతో అవసరమని అంతర్జాతీయ ప్రతినిధులు తెలిపారు.
ఆంధ్రప్రదేశ్ లో ఆగ్రో ఎకాలజీ, వాతావరణ, ఆహారం, ఆరోగ్య సవాళ్లకు పరిష్కారాలను చూపుతున్నారని, చిన్న స్థాయి రైతుల కోసం ఇది గొప్ప అనుభవ మార్పిడి సమావేశమని పేర్కొన్నారు. పనామా, బ్రెజిల్, గాంబియా, దక్షిణ కొరియా,ఇండోనేషియా, నెదర్లాండ్స్ తదితర దేశాల నుంచి ఆగ్రో ఎకాలజీ నిపుణులు, పరిశోధకులు, రైతు నాయకులు, వ్యవసాయ నిపుణులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ బృందం శుక్రవారం ఉదయం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రారంభమై రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు ప్రకృతి వ్యవసాయ చక్రం ప్రదర్శించి ప్రకృతి వ్యవసాయం వెనుక దాగి ఉన్న తొమ్మిది సూత్రాలను వివరించారు.
అనంతరం మూడు బృందాలు గా విడిపోయిన అంతర్జాతీయ ప్రతినిధులు కుప్పం మండలం లోని సీగలపల్లి, అంకిరెడ్డిపల్లి, సింగా సముద్రం, జీడిమాకులపల్లి గ్రామాలలో పర్యటించి వేర్వేరు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. క్షేత్ర పర్యటనల్లో భాగంగా రైతు సాధికార సంస్థ అధికారులు బీజామృతం, ఘన జీవా మృతం, ద్రవజీవామృతం, విత్తన గుళికల తయారీని డెమో పద్ధతిలో ప్రదర్శించారు.




IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

**బంగారు ఆభరణాల ఇ-వేలం యొక్క పబ్లిక్ నోటీసు**

మేము, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ (''ఐఐఎఫ్ఎల్'') డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించని లేదా బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించలేదని నిర్దిష్టంగా మరియు సాధారణంగా సంబంధిత రుణగ్రహీతలందరికీ తెలియజేయబడింది. రిజిస్టర్డ్ వేలం నోటీసులు మరియు పదేపదే రిమైండర్ల ద్వారా తెలియజేయబడింది. క్రింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం వారి ఆన్లైన్ వేలం ప్లాట్ఫారమ్ **https://gold.samil.in**లో **05.12.2024**న మధ్యాహ్నం **02:00** గంటలనుండి **05:00** గంటల మధ్య శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఆన్లైన్లో నిర్వహించబడుతుంది. వేదిక లేదా తేదీలో మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో ఇ-వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం ప్లాట్ఫారమ్లో ఏదైనా తదుపరి తేదీలో ఈ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కు ఐఐఎఫ్ఎల్ కి ఉంది మరియు/ లేదా అదే నిబంధనలు మరియు షరతులతో వేలం కేంద్రంనికి ఉంది. వేలం వేయని బంగారు ఆభరణాలు వేలం వేదిక మరియు/లేదా వేలం కేంద్రంలో వివరాలను ప్రదర్శించిన తర్వాత తదుపరి పని దినాలలో వేలం వేయబడతాయి. శాఖ స్థాయిలో వేలం విఫలమైతే, నిర్దేశిత జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో తదుపరి నోటీసు లేకుండా **16.12.2024**న తిరిగి వేలం వేయబడుతుంది. ఏ కారణం చేతనైనా, ఇక్కడ పేర్కొన్న తేదీలో జిల్లా స్థాయి వేలం నిర్వహించలేకపోతే లేదా వేలం అదే రోజున పూర్తి కాకపోతే, ఐఐఎఫ్ఎల్ అదే నిబంధనలతో తదుపరి తేదీలో జిల్లా స్థాయి వేలం నిర్వహించడానికి లేదా కొనసాగించడానికి హక్కును కలిగి ఉంటుంది మరియు కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టపరమైన వారసుడికి వర్తిస్తాయి.
జిల్లా కేంద్రం: విజయవాడ-ఏలూరు రోడ్ జిఎల్ - #44-1-41, 1వ అంతస్తు, ఎదురుగా: పోస్ట్ ఆఫీసు, ఏలూరు రోడ్, విజయవాడ - 520004, (ఆంధ్ర ప్రదేశ్).

శాఖ పేరు: గుడివాడ- బస్ స్టాండ్ రోడ్. తాలూకా - గుడివాడ
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL32261960, GL32033128, GL32042582, GL31939079, GL31921798, GL30063959, GL23255504, GL28349149, GL31937315, GL31911017, GL31838362, GL31823067, GL31809928, GL31801474
శాఖ పేరు: ఇబ్రహీంపట్నం-జిఎల్. తాలూకా - కృష్ణ
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL23212336, GL28156274, GL32148989, GL32175214, GL30292146, GL23134067, GL30095951, GL30112998, GL30092199
శాఖ పేరు: కంచికచెర్ల-జి ఎల్. తాలూకా - కృష్ణ
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL32238199, GL32218410, GL32078022, GL31974802, GL31993429, GL26150064, GL22972948, GL31716725
శాఖ పేరు: కొండపల్లి-జి ఎల్. తాలూకా - కొండపల్లి
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL31842063, GL31831813, GL31814134, GL31789862, GL29487938
శాఖ పేరు: మచిలీపట్నం-రాజా గారి సెంటర్. తాలూకా - మచిలీపట్నం
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL33375879, GL33362865, GL32106187, GL32125281, GL32085872, GL23045214, GL33244292, GL31812439, GL31812073, GL31007529
శాఖ పేరు: మైలవరం-మెయిన్ రోడ్ జిఎల్. తాలూకా - కృష్ణ
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL32041191, GL32020240, GL31980906, GL31992103, GL30462400, GL31964250, GL31942968, GL31923482, GL31938934, GL30031492, GL30059460, GL31887727, GL31905881, GL32179682, GL31813170, GL31801243, GL31793773, GL30777368
శాఖ పేరు: నందిగామ-రైతుపేట జి ఎల్. తాలూకా - కృష్ణ
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL26177042, GL31950017, GL24034762, GL32007669, GL31925481, GL28186649, GL23063015, GL26298084, GL31863387, GL27514921, GL22909177, GL29856853
శాఖ పేరు: విజయవాడ-అజిత్ సింగ్ నగర్ జి ఎల్. తాలూకా - విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL30365844, GL30364308, GL23177291, GL32164764, GL30251964, GL23117463, GL30202856, GL30204334, GL31870457, GL31067321, GL31812829
శాఖ పేరు: విజయవాడ-భవానీపురం. తాలూకా - విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL23223940, GL32103600, GL32088644, GL32050366, GL31993679, GL31966078, GL30116951, GL31917908, GL29998883, GL29996361, GL31827871, GL31812102, GL31815257, GL29876342, GL34063676, GL29864194, GL31758283, GL31741895
శాఖ పేరు: విజయవాడ-చిట్టినగర్ జిఎల్. తాలూకా - విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL32090607, GL31984913, GL31925580, GL31904869, GL31882415, GL31898462
శాఖ పేరు: విజయవాడ-ఏలూరు రోడ్ జిఎల్. తాలూకా - విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL30340889, GL30348925, GL32148488, GL32137244, GL23143892, GL25917331, GL32624455, GL23154073
శాఖ పేరు: విజయవాడ-ఎన్ఆర్పి రోడ్. తాలూకా - విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL32174583, GL32158969, GL23098511, GL28767185, GL32033631, GL31973400, GL30876805, GL31993089, GL31971880, GL31978449, GL31993358, GL31896066, GL31872344, GL31849069, GL31784014, GL31770823, GL31782929, GL31763095, GL31719757, GL31710187
శాఖ పేరు: విజయవాడ-పటమట. తాలూకా - విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL32201564, GL31530864, GL31974347, GL31979265, GL31547481
శాఖ పేరు: విజయవాడ-సూర్యారావుపేట. తాలూకా - విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ **A/c.** నెం.: GL30348184, GL30331682, GL32060876, GL32045580, GL30265210, GL32076595, GL31853941, GL31841987, GL31831465, GL33845120, GL33862484, GL31799360, GL31787507, GL31772382, GL31783657

ఇ-వేలం ఎక్కడ ఎలా ఉందో అలాగే, ఏది ఎలా ఉందో అలాగే మరియు ఏది ఉంటే అది ఆధారంగా నిర్వహించబడుతుంది మరియు ఐఐఎఫ్ఎల్ నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యాన్ని లేదా హామీలను ఇవ్వదు. ఇ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఇ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) ఐఐఎఫ్ఎల్ తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినట్లుగా భావించే నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది. ఐఐఎఫ్ఎల్, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్లు లేదా ఆఫర్లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) తాజా వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఎంపికను కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా, వేలం తేదీ వరకు, విఫలమైతే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు మిగులు బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి వసూలు చేయబడుతాయి. అయితే, ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి /అప్డేట్ చేయడం ద్వారా వేలం ద్వారా వచ్చిన అదనపు సొమ్మును సకాలంలో వాపసు చేయడం సాధ్యమవుతుంది.
వివరణాత్మక సమాచారం, నిబంధనలు మరియు షరతుల కోసం, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత శాఖ కార్యాలయాన్ని సంప్రదించండి.

తేదీ: **30.11.2024**
వేదిక: కృష్ణ

సదరు/-
అధీకృత సంతకం
ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్

# క్షీణిస్తున్న మానవీయ విలువలు

పుట్టేటప్పుడు చెప్పి పుడతామా? పోయేటప్పుడు చెప్పి పోతామా? తల్లిగర్భంలో నవమాసాలు తలదాచుకుని,భూమిపై అడుగిడి,ఆనందాన్ని కురిపించి, బోసి నవ్వులతో అలరించి, జోలపాడించుకుని,లాల పోయించుకుని బొమ్మలతో ఆటలా డుకుని, ముద్దుగా చంకనెక్కి, ఉయ్యాల్లో ఓలలాడి,అన్న ప్రాసనతో గోరు ముద్దలు తిని, నేలపై పాకుతూ, పడుతూ లేస్తూ, బుడిబుడి నడకలతో మొదలై వడి వడి అడుగులు పడుతూ నిలబడి వయ్యారాలు పోతూ, నెలవంకను చూస్తూ గోరుముద్దలు తింటూ, కూనిరాగాల మధ్య కునికిపాట్లు పడుతూ, నిద్ర పుచ్చే తరుణంలో కనులు మూస్తూ, ఓర కంట పరికిస్తూ తనకు రక్షణగా మరొకరున్నారని ధైర్యంగా నిదురబోతూ,అమాయకంగా అగుపించే పసిబిడ్డల నగుమోమును గాంచి ముసిముసి నవ్వులు నవ్వకుంటూ, తడబడే గొంతుతో తబ్బిబ్బవుతూ, ప్రేమామృతంలో తడిసిన గొంతునుండి పలికే భావాలకు విలువ కట్టగలమా? బోసినవ్వులను కోట్లతో కొనగలమా? తడబడుతూ,పడుతూ లేచే పసిప్రాయాన్ని డబ్బుతో తులతూచగలమా? తప్పటడుగులను తప్పని చెప్పే సాహసం చేయగల మా? మురిపిస్తూ,మైమరపిస్తూ, క్రమక్రమంగా పెరుగుతూ, అక్షరాభ్యాసం చేసి, బాల్యాన్ని బడికి అంకితమిచ్చి,అక్షరాలను అవపోసన పట్టి, ఓనమాలు దిద్ది పదాలను పలికి,పుస్తకాలను పఠించి,పాఠాలను నేర్చుకుని, పాఠశాలలో గెలిచి,కళాశాలకు అడుగిడే సమయంలో అల్లరి చేసే వయసొస్తుంది. అది పసప్రాయంలో చేసే అల్లరి కాదు. చిరుప్రాయంలో చిందించే అమాయకపు నవ్వులు కావు. తప్పటడుగులని సరిదిద్దే వయసు కాదది. తప్పుటడుగులని తెలిసి, మందలించే వయసది. యవ్వనం దరిచేరి, కోరికలకు రెక్కలొచ్చి,కవ్వించే ప్రాయంలో నూనూగు మీసాల దశలో పట్టాలు పుచ్చుకుని, పట్నమెల్లి ప్రేమల్లో మునిగి, నా అన్న వారిని మరచి,ముద్దాడిన చేతులను వదలి,మత్తెక్కించే విలాసాల్లో మునిగి, ఉద్యోగాల వేటలో, జీతాల రాకతో జేబునిండా పైసాలతో షికార్లు చేసి, ప్రేమల్లో తరించి, పెళ్ళిళ్ళు చేసుకుని ఊహల రెక్కలు కట్టుకుని, ఆశల సౌధాలను నిర్మించుకుని పడి లేస్తూ, నిలబడుతూ రెక్కలొచ్చిన పక్షుల్లా ఎగిరిపోతూ,మట్టిలో పుట్టి,మట్టినే తూలనాడి,మైమరచి,నేలవిడిచి సాము చేసి, అందని కోరికలకు అర్రులు చాస్తూ, ఆకాశానికి నిచ్చెనలేస్తూ,ఎక్కిన నిచ్చెనను నేలపై తోసేసి, ఎదుగుతున్న దశలో జీవితమనే పరమపద సోపానంలో స్వార్ధం ఆవహించి, విచక్షణ నశించి,నడత చెడి, ఎవరో తిప్పే రంగుల రాట్నంలో పైకె గురుతూ,క్రిందకు పడుతూ నింగికెగిరి,నేలను గేలి చేస్తూ జీవితాన్ని గెలిచేసామని భ్రమిస్తూ, వ్యక్తిత్వం లేని జీవితమనే బానిసత్వపు సంకెళ్ళలో బందీగా మారి పసి ప్రాయపు ఆప్యాయతలను,ఆస్వాదించిన అమృతపు క్షణాలను మరచిపోయి,ఎత్తుకున్న చేతులను వదిలేసి, కృత్రిమమైన బంధాల్లో బరువులను మోస్తూ లేని ఆనందాన్ని ఉన్నదనుకుని ఆస్వాదిస్తూ ఆప్యాయతలు పంచిన గుండెల్లో గునపాలు దింపితే అదొక ఉన్మాదం.

తైతక్కలాడే వయసు దాటి వృద్ధాప్యం దగ్గరకొచ్చిన నాడు గతకాలం గుర్తుకు వచ్చి వగచి వగచి ఏడ్చిన ఫలముండునా? పిసరంత జాలి లేని గుండెల్లో ఆఖరి దశలో వచ్చే ఆర్ద్రత అక్కరకు వచ్చునా? నవ్వుకున్న వయసంతా, నవ్వుల పాలై, నేలపై రాలే పండు వయసులో దిక్కులేక అలమటిస్తూ,చస్తూ,బ్రతుకుతూ, నిస్సహాయమైన చూపులతో ఏదో చేద్దామని తలంచినా చేతులాడవు, కాళ్ళు కదలవు, శరీరంలో ఓపిక లేక, గుప్పెడు మెతుకులేసే దిక్కులేక, ఆదరించే వారే కరు వై, అనాథలా జీవించి, మంచంపై మూలుగుతూ లేవలేక, చావలేక,వద్దన్నా వదలని ఊపిరిని బిగబట్టుకుని,చావు కోసం తపిస్తూ,చావురాక ఏడుస్తూ, ఒంటరి పయనంలో ఆఖరి మజిలీ అస్తవ్యస్థమై అలమటిస్తే, పలకరించే దిక్కే లేక, బరువెక్కిన గుండెలపై భారాన్ని దింపుకుందామని ప్రయత్నిస్తే, ఆఖరి శ్వాస ఆగుతుంది. శరీరాన్ని విడిచి ఆత్మ ఎక్కడికో పయనమై పోతే,మంచంపై కాయం కూల బడుతుంది. పక్షులు అరుస్తుంటే, శునకాలు మొరుగుతుంటే, శవం పక్కన చీమలు పాకుతుంటే, ఎలుకలొచ్చి కొరుక్కుతింటుంటే, ప్రాణం పోయిన జీవిలో జీవమొచ్చునా? పీక్కుతింటున్న రాబంధులను బెదిరించునా? ఇదీ నిస్సహాయుల ఆఖరి మజిలీ. చిరుప్రాయపు నవ్వులెక్కడ? యవ్వనపు హుంకరింపులెక్కడ? నీ వాళ్ళని నమ్మిన వారెక్కడ? గత కాలపు స్మృతులన్నీ ఎడారి ఇసుకపై వెతుక్కునే లేని నీటి ధారల్లా జీవం కోల్పోయిన కాయాన్ని వెక్కిరిస్తుంటే ఇదే జీవితమని చెప్పే ఫిలాసఫర్లు బయలు దేరుతున్నారు జవసత్వాలుడిగిన వార్ధక్యంలో!! స్వార్ధంతో జీవించి, అహంలో తేలియాడి, వృద్ధాప్యంలో వైరాగ్యం ఆవహిస్తే ఫలితమేముంటుంది?బాల్యం చిరునవ్వులతో వికసించాలి. ఆటపాటలతో గడపాలి.యవ్వనం విద్యలతో రాణించాలి. సంస్కారంతో శోభించాలి. సద్గుణాలతో జీవితం సాగాలి. జీవితం మానవత్వపు మాధుర్యంలో ఓలలాడాలి. వృద్ధాప్యం సేవాభావంతో పునీతం కావాలి. ఆఖరి క్షణాలు నా అనుకున్న వారి మధ్య ప్రశాంతంగా గడిచిపోవాలి. ఇదే నిండైన జీవితానికి నిజమైన నిర్వచనం. మనిషికి మనిషి భారమైపోతున్న వర్తమాన పరిస్థితుల్లో మానవత్వం గురించి మాట్లాడడం కూడా హాస్యాస్పదంగా మారింది. విలువలు విధ్వంసమై పోయి, స్వార్ధం పరాకాష్ఠకు చేరి,ధనమే పరమార్ధంగా రూపాంతరం చెందిన నేపథ్యంలో కనీసం భావి తరాల మస్తిష్కాల్లో నైనా మానవీయ విలువలను ప్రేరేపించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# నేతల అంతరంగాలు-వైవిధ్య జన జీవన గమనాలు

- ప్రజలను చైతన్య పరచేందుకే నేతలు విన్నూత్న ప్రయత్నాలు
- తక్కువ జనాభా కారణంగా అనేక పార్లమెంటు స్థానాలను కోల్పోవలసిన పరిస్థితులు
- దక్షిణ భారతదేశంలో జనాభా పెరగవలసిన ఆవశ్యకత పై ఏపి సిఎం పిలుపు
- తెలుగు రాష్ట్రాలలో పంచాయితీ రాజ్ చట్టంలోని నియమానికి మార్పులు
- ముగ్గురు సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇక అర్హులు






కైలసాని శివప్రసాద్
.9440203999


సమాజాన్ని ప్రభావితం చేసే అత్యంత శక్తివంతమైన ప్రముఖులు కొందరు ఇటీవల సమాజంలోని పలు అంశాలపై అంతర్లీనమగా ఉన్న తమ ఆలోచనలను బహిరంగ పరచడం జరిగింది. ప్రజలను చైతన్య పరచేందుకే నేతలు అనేక విన్నూతన అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారనడంలో ఎటువంటి సందేహం లేదు. అవే అంశాలపై క్షేత్ర స్థాయిలో మాత్రం విభిన్న వాస్తవ పరిస్తితులు ఉండడం గమనార్హం. దక్షిణ భారతదేశంలో జనాభా పెరగవలసిన ఆవశ్యకత ఎక్కువగా ఉంది. కనుక ఇద్దరికంటే ఎక్కువ సంతానానికి జన్మ నివ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని యువతీ యువకులకు ఇటీవల పిలుపునిచ్చారు. అందుకు అనుగుణంగా ఎప్పటి నుంచో ఉన్న ముగ్గురు సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే పంచాయితీ రాజ్ చట్టంలోని నియమానికి మార్పులు చేసి దాని స్థానంలో ఎంతమంది పిల్లలు ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయ వచ్చు అనే నూతన నియమాన్ని అమలులోకి చంద్రబాబు నాయుడు తెచ్చారు. దేశవ్యాప్తంగా త్వరలో జనాభా ప్రాతిపధికన జరగబోయే పార్లమెంటు స్థానాల పునర్విభజనలో దక్షిణ భారత దేశం తక్కువ జనాభా కారణంగా ప్రస్తుతం ఉన్న అనేక పార్లమెంటు స్థానాలను కోల్పోవలసి వస్తుంది. అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటూ దక్షిణ భారతదేశానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులలో కూడా భారీగా గండి పడుతుంది. అదేసమయంలో యువత సంఖ్య కాలక్రమేణా అత్యధికంగా తగ్గే ప్రమాదమూ ఉంది. ఈ కారణంగానే రాష్ట్రంలో జనాభా పెంచాలని చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారు. చంద్రబాబు నిర్ణయం కచ్చితంగా అందరూ ఆహ్వానించదగిందే.భవిష్యత్తులో రాష్ట్రానికి జరబోయే నష్ట నివారణ చర్యలలో భాగంగా రాష్ట్రంలోని యువతీ యువకులు కచ్చితంగా చంద్రబాబు ఆలోచనలకు తగ్గట్టుగా ఇద్దరికి పైగా సంతానానికి జన్మనివ్వవలసిన ఆవశ్యకత అత్యధికంగా ఉంది.కానీ ఒంటరి కాపురాలతో,వలస బ్రతుకులతో, ఉద్యోగ, ఉపాధి అవకాశాల లేమితో, చాలీ చాలని జీతాలతో, ఒత్తిడితో కూడిన జీవన పోరాటం చేస్తున్న యువత చంద్రబాబు ఆశయాన్ని ఎంత వరకు నెరవేరుస్తారు అనేది అంతుచిక్కడం లేదు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు లక్షలలో జీతాలు వస్తున్నందు వలన ఇద్దరి కంటే ఎక్కువ సంతానానికి వారు సులభంగా జన్మనివ్వచ్చు అని ఇదే సందర్భంలో చంద్రబాబు వ్యాఖ్యానించారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులలో అత్యధికంగా భార్య, భర్తలిరువురూ ఉద్యోగాలు చేస్తూ సుదూర ప్రాంతాలలో ఉంటారు. ఉద్యోగ రీత్యా భార్య ఒక ప్రదేశంలో, భర్త ఇంకొక ప్రదేశంలో ఉండే సందర్భాలు వీరిలో అనేకం కనిపిస్తాయి. దీంతో ఒకరు లేదా ఇద్దరి బిడ్డలకు జన్మనిచ్చి వారిని ప్రయోజకులు చేసేందుకే వీరు అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఇటువంటి పరిస్తితులన్నీ క్షుణ్ణంగా పరిశీలిస్తే స్థానికంగానో లేదా దగ్గిరి ప్రాంతాలలో యువతకు సరైన, సంతృప్తికరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ప్రశాంతమైన జీవన మనుగడకు ప్రభుత్వం అవకాశం కల్పించినప్పుడే చంద్రాబాబు నాయుడు ఆశిస్తున్నట్లు రాష్ట్రంలో జనాభా పెరిగే అవకాశం అధికంగా ఉంటుందని చెప్పవచ్చు. యువత రాజకీయాలలోకి రావాలని యువతకు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిరోజుల క్రితం పిలుపునిచ్చారు.అందుకు అనుగుణంగా చట్టసభలకు పోటీచేసే వయస్సు 25 నుంచి 21 సంవత్సరాలకు తగ్గించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభలో తీర్మానం చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. యువత అధికంగా రాజకీయాలలోకి రావలసిన ఆవశ్యకత ప్రస్తుత పరిస్థితులలో అత్యధికంగా ఉంది. నేటి రాజకీయాలలో కుల, అర్ధ, అంగ బలాల ప్రాబల్యం పెరగడం, నైతిక విలువలు లోపించడంతో యువత రాజకీయాల వైపు మొగ్గు చూపడం లేదనేది నిర్వివాద అంశం. రాజ్యాంగ పరంగా చట్టసభల్లో రిజర్వేషన్లు ఉన్న వారి యువత మరియు వంశపారంపర్యంగా వచ్చే వారికి సంభందించిన యువతే ప్రస్తుతం అధికంగా రాజకీయాలలోకి ప్రవేశిస్తున్నారు. కులము,డబ్బు,దౌర్జన్యాల ప్రాబల్యం రాజకీయాలలో నశింపజేసిన రోజు కచ్చితంగా యువత అధికంగా రాజకీయాల వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. యువతకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంపై కూడా పాలకులు దృష్టి సారించాలి. యువత రాజకీయాలలోకి రావలసిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ,రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తెలియచేయడంతో పాటూ విలువలతో కూడిన సేవాతత్పరత బాల్యంలోనే కలిగించే విధంగా పాఠ్యాంశాలు రూపొందించవలసిన అవసరం కూడా ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వాలపై అత్యధికంగా ఉంది. సనాతన ధర్మంపై తద్వారా హిందూ మతం పై జరుగుతున్న దాడిని ప్రజలు ప్రశ్నించడంతో పాటూ సనాతన ధర్మాన్ని ఆచారిస్తూ హిందువులంతా ఐకమత్యంగా ఉండాలని ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ పలు బహిరంగ సభల్లో హిందువులకు పిలుపు నిచ్చారు. అదేవిధంగా హిందూ దేశంలో హిందువులను చీల్చే కుట్ర జరుగుతుందని,దానిని అడ్డుకుని హిందువులంతా ఐకమత్యంగా ఉండాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మరియు ఆర్.యస్.యస్.చీఫ్ మోహన్ భగవత్ ఇటీవల హిందువులకు సూచించారు. వీరి వ్యాఖ్యలు అక్షర సత్యాలు.వీరి సూచనలను ప్రతి హిందువు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ప్రస్తుతం దేశంలో ఉంది. దేశంలోని మారుమూల ప్రాంతాలలో సైతం ఉన్నటువంటి మైనారిటీలకు, చర్చిలకు , మసీదులకు ఏవైనా చిన్నపాటి ఇబ్బందికర పరిస్తితులు ఏర్పడితే దానిని దేశ సమస్యగా, అంతర్జాతీయ సమస్యగా చిత్రీకరించే రాజకీయ పరిస్థితులు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. దేశంలో అత్యధికంగా ఉన్న హిందువులను బహిరంగంగా మైనారిటీ నేతలు ఎంతటి పరుష పదజాలంతో దూషించినా, హిందూ దేవాలయాలపై దాడులు చేసినా దోషులను ప్రశ్నించలేని మరియు కనీసం వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోలేని రాజకీయ వాతావరణం దేశంలో తిష్ట వేసింది. ఈ పరిణామాల వలనే దేశంలో హిందువుల ఐక్యతను నేతలు కోరుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో 77 శాతం వరకు బిసి,యస్.సి,యస్.టి వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారు. వీరంతా హిందువులే. వీరు హిందూ సాంప్రదాయాలను కచ్చితంగా పాటిస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వీరి జనాభా అయితే పెరిగింది కానీ వారి జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. వీరంతా పేద, మధ్యతరగతులకు చెందిన వారిగానే తమ మనుగడ సాగిస్తున్నారు. అనేక విషయాలలో నేటికీ ఈ కులాల వారు కేవలం కొన్ని కులాల ఆధిపత్యంతో దేశవ్యాప్తంగా అణగదొక్కబడుతున్నారు. దీంతో దిన దిన గండంగా మారిన జీవన మనుగడ కొరకు ప్రతి నిత్యం సతమతమవుతున్న వీరిలో మతం విషయంలో రోడ్డెక్కే పరిస్థితి లేదు. పాలకులు ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వీరి జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తే వీరికీ మతం విషయంలో ప్రశ్నించే వెసలుబాటు కలుగుతుంది. కులగణన చేయడం అంటే దేశాన్ని విభజించడమే అని ఆర్.యస్. యస్. చీఫ్ మోహన్ భగవత్ కులగణనపై ఉన్న అభిప్రాయాన్ని ఇటీవల బహిర్గత పరచారు. అదేవిధంగా కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని చీల్చాలని చూస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల వ్యాఖ్యానించారు. దేశ సంపద, రాజ్యాధికారం, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రజలందరికీ సమానంగా కల్పించినప్పుడే కదా దేశ ప్రజలను తద్వారా దేశాన్ని ఒకే తాటిపై నిలిపేందుకు వీలుకలుగుతుంది. అలా జరగనంత కాలం అసమానతలతో దేశంలోని ప్రజలు అష్ట కష్టాలు అనుభవిస్తూనే ఉంటారు.వాస్తవంగా మహిళలకు, యస్.సి, యస్.టి లకు రాజ్యాధికారం, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దాదాపు వారి జనాభాకు తగ్గట్టుగా వారికి రాజ్యాంగ పరంగా కల్పించబడ్డాయి. అగ్రవర్ణాల వారికీ ఆర్థికంగా వెనుకడిన వారి జాబితా క్రింద విద్య, ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్ రాజ్యాంగ పరంగా కల్పించబడింది. అగ్రవర్ణాల వారిలో విద్య,ఉద్యోగ రిజర్వేషన్లకు అర్హులైన వారు 10 శాతం మించే పరిస్థితి కనిపించడం లేదు. రాజ్యాంగంలో చట్ట ప్రకారం కల్పించకున్నా రాజ్యాధికారంలో దేశ వ్యాప్తంగా అగ్రవర్ణాల వారిదే పై చేయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రస్తుతం దేశ వ్యాప్తం గా అన్ని విధాలుగా నష్ట పోతున్న వారు దేశంలో 54 శాతం పైగా జనాభా ఉన్న బిసిలు. వీరికి రాజ్యాంగ పరంగా రాజ్యాధికారంలో ఎటువంటి వాటా కల్పించబడలేదు. వీరి జనాభా 54 శాతం ఉంటే వీరికి విద్య, ఉద్యోగాలలో కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు రాజ్యాంగ పరంగా కల్పించబడ్డాయి. బిసిలందరూ చేతివృత్తుల ద్వారా జీవనమనుగడ సాగించే వారు. వీరి వృత్తులలోకి కార్పొరేట్ కంపనీలు ప్రవేశించడంతో చేతి వృత్తులు దాదాపు కనుమరగు అయ్యే పరిస్తితి ఏర్పడింది. పర్యవసానంగా బిసిల బ్రతకులు దుర్భరంగా మారాయి. కనుక పాలకులు వివక్షత లేకుండా ప్రజలందరికీ అన్నింటిలో సమాన అవకాలు కల్పించి దేశంలోని అసమానతలు తొలగించినప్పుడే ప్రజలు, దేశము ఒకటిగా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

# లింగవేతన వ్యత్యాసం తగ్గేదెప్పుడు ?

- నర్గేష్ మీర్జా కేసులో సుప్రీం కోర్ట్ కీలకమైన తీర్పు
- ఆ ర్టికల్ 14, ఆర్టికల్ 21 ప్రకారం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన
- ఈ నిబంధనను కోర్టు కొట్టివేసిన ధర్మాసనం
- ఒకే ఉద్యోగాలు చేసే స్త్రీ పురుషుల మధ్య సంపాదనలో సగటు వ్యత్యాసం.
- మనదేశం 2024 లో లింగ అంతరంలో 64.1% మాత్రమే




జనక మోహన రావు దుంగ
8247045230


1981లో ఎయిర్ ఇండియా వర్సెస్ నర్గేష్ మీర్జా కేసులో భారత సుప్రీం కోర్ట్ ఇచ్చిన కీలకమైన తీర్పు కార్యాలయాల్లో లింగ ఆధారిత వివక్షతను గుర్తించి సరిదిద్దడానికి తొలి అడుగని చెప్పవచ్చు.

ఎయిర్ ఇండియా మహిళా క్యాబిన్ సిబ్బంది ఉద్యోగులలో ఎవరైనా గర్భం దాల్చినచో వారు తప్పనిసరిగా పదవీ విరమణ చేయాలనే నిబంధనను సవాల్ చేస్తూ నెర్గెస్ మీర్జా సుప్రీంకోర్టు తలుపు తట్టారు. సుప్రీం తన తీర్పులో నిబంధన రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, ఆర్టికల్ 21 ప్రకారం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా భావించి నిబంధనను కోర్టు కొట్టివేసింది. ఇది మన దేశంలో ఉపాధి చట్టం, లింగ సమానత్వం, రాజ్యాంగ సూత్రాల అన్వయంపై చర్చలకు ఈ కేసు కీలకమైన సూచనగా మిగిలిపోయింది.

**లింగ వేతన వ్యత్యాసం:**

ప్రపంచంలో అన్ని ప్రాంతాలలో మహిళలు పురుషుల కంటే తక్కువ వేతనం పొందుతున్నారు. లింగపరంగా సమాన పనికి సమాన వేతనం పొందలేకపోవడాన్ని లింగవేతన వ్యత్యాసం అంటారు. సరళంగా చెప్పాలంటే ఒకే ఉద్యోగాలు చేసే స్త్రీ పురుషుల మధ్య సంపాదనలో సగటు వ్యత్యాసం. ఒకే రకమైన ఉద్యోగానికి పురుషుల కంటే మహిళలు తక్కువ సంపాదించడం వల్ల మాత్రమే లింగవేతన వ్యత్యాసం ఏర్పడదు. ఒక్కోసారి మహిళలు తక్కువ సంఖ్యలో సీనియర్ ఉద్యోగాల్లో ఉండడం వలన లింగవేతన వ్యత్యాసం ఉండొచ్చు. లింగవేతన వ్యత్యాసం సుమారు 20 శాతంగా ఉంటుందని అంతర్జాతీయ అధ్యయనాల అంచనాలు తెలుపుతున్నాయి. పూర్తి సమయం పనిచేసే మహిళలు ఇప్పటికీ పురుషుల కంటే 15% తక్కువ సంపాదిస్తున్నారు. స్త్రీ, పురుషులకు సమాన వేతనం విస్తృతంగా ఆమోదించబడినప్పటికీ ఆచరణీయం కావడం లేదు. లింగవేతన వ్యత్యాసంపై లింగ అసమానతల ప్రభావం ఉంటుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం జెండర్ గ్యాప్ ఇండెక్స్ రిపోర్ట్ 2024 ప్రకారం, లింగ అంతరం 68.5 శాతానికి తగ్గింది. మనుగడలో లింగ వ్యత్యాసం 96 శాతం, ఆర్థిక ప్రమేయం అంతరం 60.5 శాతం తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగం చేస్తున్న మహిళల్లో కేవలం 28 శాతం మంది మాత్రమే వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను అనుభవిస్తున్నారని అంచనా. పురుషుల కంటే మహిళలు కనీసం రెండున్నర రెట్లు ఎక్కువ వేతనం లేని గృహ, సంరక్షణ పనులను నిర్వహిస్తారు. వేతన వ్యత్యాసం మొత్తం ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది. మహిళలక సమానమైన వేతనం ఇచ్చినప్పుడు, వారి పెరిగిన ఆర్థిక భద్రత అధిక ఖర్చు శక్తికి దారితీసి స్థానిక ఆర్థిక వ్యవస్థలను పెంచి జాతీయ వృద్ధికి దోహదం చేస్తుంది. వేతన సమానత్వం ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ అంతరాన్ని తగ్గించే దిశగా పురోగతి మందకొడిగా సాగుతోంది.

**లింగవేతన వ్యత్యాసం ఎందుకు కొనసాగుతుంది?**

లింగవేతన వ్యత్యాసానికి లింగ అసమానతలు ఒక కారణం. అసంఘటిత రంగంలో వలస మహిళలు వారికుండే పరిస్థితుల వల్ల తక్కువ వేతనానికే పనిచేస్తున్నారు. గృహ బాధ్యతలు ఎక్కువగా ఉండే మహిళలు పార్ట్ టైమ్ ఉపాధికే పరిమితం కావడం వలన తక్కువ వేతనం పొందుతున్నారు. పిల్లలు ఉన్న మహిళలు ఈ అసమానతలకు ఎక్కువగా గురవుతారు. దీనిని మాతృత్వ శిక్ష అని కూడా పిలుస్తారు. సబ్ సహారా ఆఫ్రికా, దక్షిణాసియాలో పిల్లలు ఉన్న మహిళలకు లింగ వేతన వ్యత్యాసం వరుసగా 31 శాతం, 35 శాతంగా ఉండగా పిల్లలు లేని మహిళలకు 4 శాతం, 14 శాతంగా ఉంది. జెండర్ స్టీరియోటైప్స్ ( అనాదిగా వస్తున్న ఆచారాలు ), వివక్షతో కూడిన నియామక పద్ధతులు, ప్రమోషన్ నిర్ణయాలు కూడా వేతన అసమానతలకు దోహదం చేస్తున్నాయి.

**మనదేశంలో లింగ వేతన వ్యత్యాసం:**

ప్రపంచ లింగ అసమానత నివేదిక 2022 అంచనాల ప్రకారం, మన దేశంలో శ్రామిక ఆదాయంలో పురుషులు 82% సంపాదిస్తుండగా మహిళలు 18% సంపాదిస్తున్నారు. 2024 లో లింగఅంతరంలో 64.1% మాత్రమే మూసివేసి 129 వ స్థానంలో మనదేశం ఉంది. ఇది 2023లో 127 వ స్థానంలో ఉండేది. గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్ 2022 నివేదిక మొత్తం 146 దేశాలలో మనదేశం 135 వ స్థానంలో ఉంది. 2023 - 24 లో యుఎన్డిపి విడుదల చేసిన లింగ అసమానత సూచిక (జిఐఐ) 2022 లో 193 దేశాల్లో భారత్ 0.437 స్కోరుతో 108వ స్థానంలో ఉంది. జూలై 2022 నుండి జూన్ 2023 మధ్య సంవత్సరంలో ఒక నెలలో భారతీయ పురుషుడు సగటు జీతం రూ. 20,666 ఉండగా మహిళకు రూ.15,722.25 ఉంది. ఐఐఎం అహ్మదాబాద్ అధ్యయనం ప్రకారం ఒకే విధమైన పనిలో మహిళలు, పురుషుల కంటే 2.2% తక్కువ సంపాదిస్తున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ప్రకారం భారతీయ పురుషులు రూ.100 సంపాదిస్తే మహిళలు కేవలం రూ.40 మాత్రమే సంపాదిస్తున్నారు. ఇది గణనీయమైన లింగ వేతన వ్యత్యాసాన్ని ప్రతిబింబిస్తుంది. దేశంలో మహిళలు తరచుగా ఇంటి పనులు, శిశు సంరక్షణ, వృద్ధుల సంరక్షణ వంటి కంటికి కనిపించని శ్రమ వలన పేదరికానికి దోహదం చేస్తుంది.

**వేతన వ్యత్యాసాన్ని తగ్గించడం ఎలా ?**

సమాన వేతనం సాధించడం అనేది మానవ హక్కులు, లింగ సమానత్వానికి ఒక ముఖ్యమైన మైలురాయి లాంటిది. లింగ వేతన అంతరాన్ని తొలగించడానికి, శ్రామిక శక్తిలో మహిళలు పూర్తిగా, సమానంగా పాల్గొనకుండా నిరోధించే అడ్డంకులను తొలగించే సాంస్కృతిక మార్పులు చేయాలి. ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మికసంస్థతో సహా, సభ్య దేశాలు, పౌర సమాజం, మహిళా కమ్యూనిటీ ఆధారిత సంస్థలు, స్త్రీవాద సమూహాలు, వ్యాపార సంస్థల యాజమాన్యాలు సహకరించాలి. సమాన పని విధానాలకు సమాన వేతనాన్ని అమలు చేయడం, నాయకత్వ స్థానాల్లో లింగ వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, వేధింపులు వివక్ష లేని పని జీవిత సమతుల్యత, సురక్షితమైన పని వాతావరణాలకు మద్దతు ఇచ్చే పనిప్రాంత విధానాలను అమలు చేయాలి. సమాన వేతన అంతర్జాతీయ కూటమి (ఇపిఐసి)అనేది అన్ని చోట్లా మహిళలు, పురుషులకు సమాన వేతనం సాధించడమే దీని లక్ష్యంగా పనిచేస్తుంది. విభిన్న నైపుణ్యం కలిగిన విభిన్న సమూహాన్ని ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా ఇపిఐసి ఈ లక్ష్యం దిశగా ఖచ్చితమైన సమన్వయ పురోగతిని సాధించడానికి ప్రభుత్వాలు, యజమానులు, కార్మికులు, వారి సంస్థలకు మద్దతు ఇస్తుంది. అంతర్జాతీయ, జాతీయ,ప్రాంతీయ స్థాయిలలో లింగ వేతన వ్యత్యాసాన్ని తగ్గించడానికి పనిచేస్తున్న ఏకైక బహుళ భాగస్వామ్య భాగస్వామ్య సంస్థ ఇది. ఇక మన దేశంలో లింగ వేతన వ్యత్యాసం వివిధ కారకాలచే ప్రభావితమైన సంక్లిష్ట సమస్య. కనీస వేతనాల చట్టం (1948), సమాన వేతన చట్టం (1976), వేతనాలపై 2019 కోడ్ వంటి మైలురాయి చట్టాలతో లింగవేతన వ్యత్యాసాన్ని పరిష్కరించడానికి కేంద్రం చట్టబద్ధమైన చర్యలు చేపట్టింది. 2017లో పెద్ద సంస్థల్లోని మహిళలకు ప్రసూతి సెలవులను 26 వారాలకు పొడిగించేందుకు మెటర్నిటీ బెనిఫిట్ చట్టం సవరించబడింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి పే ఈక్విటీ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా పురుష, మహిళా క్రికెటర్లకు సమాన మ్యాచ్ ఫీజులను నిర్ధారించడం ద్వారా ఒక ఉదాహరణగా నిలిచింది. గృహ, వృత్తిపరమైన విధుల్లో ఇద్దరూ చురుకుగా పాల్గొనే వాతావరణాన్ని పెంపొందించాలి. క్రియాశీల ఉద్యోగాలలో మహిళలను నియమించాలి. వేతన నిర్ణయాలలో పారదర్శకత పాటించాలి. వివక్ష, వేధింపుల కోసం జీరో-టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలి. మహిళా శక్తి కేంద్రం (ఎమ్మెస్కే) ఉపాధి అవకాశాల ద్వారా గ్రామీణ మహిళల సాధికారతను లక్ష్యంగా పెట్టుకుంది. నేషనల్ క్రెచ్ స్కీమ్ చిన్నపిల్లలు ఉన్న తల్లులకు మహిళలు ఉపాధిని కొనసాగించడానికి వీలు కల్పిస్తుంది. 19నవంబర్ 2024 నాడు బ్యాంకాక్ లో ఐక్యరాజ్యసమితి ఎకనామిక్ అండ్ సోషల్ కమిషన్ ఫర్ ఆసియా అండ్ దిపసిఫిక్ (ఎస్కాప్), యూఎన్ ఉమెన్ సంయుక్తం గా నిర్వహిస్తున్న సదస్సులో శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ప్రీతమ్ బి యశ్వంత్ మాట్లాడుతూ లింగ వేతన అంతరం, లింగ డిజిటల్ విభజన, మెరుగైన ఆరోగ్యం, శ్రేయస్సు, పోషకాహార ఫలితాలను తగ్గించడంపై దృష్టి పెట్టామని చెప్పారు.

# పాలస్తీనా ప్రజలకు జీవించే హక్కు లేదా !

పాలస్తీనా ప్రజలకు గౌరవం, మానవ హక్కులు, న్యాయం, ఆత్మ విశ్వాసం ఇనుమడించే విధంగా ఐరాస సభ్య దేశాలు, ప్రపంచ మానవాళి గళం కలపవలసిన సందర్భంగా ప్రతి ఏట 29 నవంబర్ రోజున "అంతర్జాతీయ పాలస్తీనా ప్రజలతో సంఘీభావ దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ సాలిడారిటీ విత్ ది పాలస్తీనా పీపుల్)" పాటించుట 1978 నుంచి ఆనవాయితీగా మారింది. 07 అక్టోబర్ 2023న హమాస్ సంస్థ ఇజ్రాయిల్‌పై ఆకస్మిక రాకెట్ దాడులు చేయడంతో 1,139 మంది చని పోవడంతో ప్రతీకారంగా ఇజ్రాయిల్ ప్రతి దాడులు చేయడంతో రెండు ప్రాంతాల మధ్య ఇప్పటి వరకు భీకర యుద్ధం కొనసాగుతోంది. నేడు ఇజ్రాయిల్ చేస్తున్న దాడులతో పాలస్తీనా ప్రజలు, ముఖ్యంగా గాజా ప్రాంత ప్రజలు, పిల్లలు/మహిళలు నిరాశ్రయులు కావడం, ఆవాసాలు నేల మట్టం కావడం, 43,000 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది, ఈ మారణహోమం ఇంకా కొనసాగుతూనే ఉన్నది.

**మానవ హక్కుల హననంతో సంక్షోభంలో పాలస్తీనియన్లు:** నేడు పాలస్తీనా ప్రజలు అత్యంత ప్రమాదకర మానవ హక్కుల సంక్షోభంలో పడడంతో ప్రపంచ పౌర సమాజం వారి పక్షాన నిలిచి సంఘీభావం తెలుపుతున్నది. ప్రస్తుతం వెస్ట్ బ్యాంక్, ఈస్ట్ జెరుసాలెమ్ ప్రాంతాలను ఇజ్రాయిల్ ఆక్రమించి మిలటరీ ఆపరేషన్స్, ఆవాసాల విధ్వంసాలు, బలవంతంగా ఖాళీ చేయించడం, అక్కడి ప్రజలను హింసించడం, ప్రాణాలు తీస్తామని బెదిరించడం కొనసాగుతూనే ఉన్నది. వెంటనే బేషరతుగా కాల్పుల విరమణ ఒప్పందంపై ఇరు ప్రాంతాలు సంతకాలు చేయడం, బంధాలను విడుదల చేయడం, అక్రమంగా ఆక్రమించిన పాలస్తీనా భూభాగాన్ని ఖాళీ చేయడం జరగాలని అంతర్జాతీయ సమాజం కోరుతున్నది.

ఐరాస సర్వసభ్య సమావేశం సూచించినట్లుగా రెండు భాగాలు లేదా రాజ్యాలుగా (అరబ్, జూయిష్) విడిపోయి, జెరుసాలెమ్ రాజధానిగా రెండు రాజ్యాలు శాంతి, సహజీవన విలువలతో జీవించాలని కోరుతూ 29 నవంబర్ 1947 రోజున తీర్మానించడం జరిగింది. ఆ చారిత్రాత్మక రోజుకు గుర్తుగా ప్రతి ఏట "అంతర్జాతీయ పాలస్తీనా ప్రజలకు సంఘీభావ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. 29 నవంబర్ వేదికగా అంతర్జాతీయ సమాజం పాలస్తీనా పక్షాన నిలవడం, వారి హక్కుల కోసం గళమెత్తడం, స్వయం నిర్ణయాలు తీసుకోవడం, వారి ప్రాంతాన్ని వారే పాలించుకోవడం, వలస వెళ్లిన వారు తిరిగి తమ పూర్వపు గృహాలు/ఆస్తులపై హక్కులను పొందడం లాంటి కనీస విషయాల్లో పాలస్తీనాకు సంఘీభావంగా నిలబడడం జరుగుతున్నది.


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఎందుకు ఓడిపోయాం

● హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మేధోమధనం ● ఏఐసీ హెడ్ క్వార్టర్స్ సమావేశానికి అధ్యక్షత వహించిన మల్లికార్జున్ ఖర్గే ● హాజరైన, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సీడబ్ల్యూసీ సభ్యులు



న్యూఢిల్లీః ఇటీవల జరిగిన మహారాష్ట్ర , హర్యానా ) అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాలను మూటగట్టుకున్న నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. హాజరైన వారిలో పీ చిదంబరం, జైరామ్ రమేశ్, శశిథరూర్, అజయ్ మాకెన్, రాజీవ్ శుక్లా, రణ్‌దీప్ సుర్జేవాలా, సచిన్ పైలట్, ప్రియాంకాగాంధీ తదితరులు ఉన్నారు. మహారాష్ట్ర, హర్యానాల్లో గెలిచేందుకు మంచి అవకాశాలున్నా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడగానికి కారణాలు ఏమిటి..? లోపాలు ఎక్కడున్నాయ్..? అనే అంశాలు ఈ సమావేశంలో చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. కాగా హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలువు తమదేనన్న ధీమాతో బరిలో దిగిన కాంగ్రెస్.. ఫలితాలు భిన్నంగా రావడంతో ఖంగుతిన్నది.
హర్యానాలో అధికార బీజేపీకి వ్యతిరేక పవనాలు వీచినా.. ఆ పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోలేకపోయింది. మహారాష్ట్రలో కూడా మహాయుతి కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. కానీ ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి దాన్ని తనకు అనుకూలంగా మలచుకోవడంలో విఫలమైంది. మహాయుతికే ప్రజలు మళ్లీ పట్టం కట్టారు.

# బీజేపీపై కోపంతో దేశంపై కుట్రలు

● ఎవరైనా రాజ్యాంగ బద్ధంగా తమ అభిప్రాయాలను వెల్లడించొచ్చు ● అధికారం తమ జన్మహక్కుగా భావించే వారికి దశాబ్ద కాలంగా అదిదక్కలే ● వారి అబద్ధాల దుకాణం 50-60 ఏళ్లుగా నడుస్తోంది ● ప్రతిపక్షాలు పౌరులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం ● భువనేశ్వర్‌లో బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రధాని మోడీ



భువనేశ్వర్ : ప్రతిపక్షాలు దేశ పౌరులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు. బీజేపీపై కోపంతో దేశానికి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. వారంతా అధికారం అనే ఆకలిలో ఉన్నారని విమర్శించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో శుక్రవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మోడీ ప్రసంగించారు. నేను సీఎంగా, ప్రధానిగా పనిచేస్తున్నప్పుడు రకరకాల రాజకీయాలను చూశానని, పాలిటిక్స్లో విధాన వ్యతిరేకత చాలా సహజమని అంగీకరిస్తున్నట్టు చెప్పారు. ఏ నిర్ణయానికైనా భిన్నమైన అభిప్రాయాలు ఉండొచ్చని స్పష్టం చేశారు. ఎవరైనా రాజ్యాంగ బద్ధంగా తమ అభిప్రాయాలను వెల్లడించొచ్చని తెలిపారు.

గత కొంత కాలంగా ప్రజలు దేశంలో పెద్ద మార్పును చూశారు. కానీ అధికారం తమ జన్మహక్కుగా భావించే వారికి దశాబ్ద కాలంగా కేంద్రంలో అధికారం లేదు. మొదటి రోజు నుంచి మరొకరిని ఆశీర్వదించినందుకు వారు దేశ ప్రజలపై కోపంగా ఉన్నారు అని తెలిపారు. అందుకే వారంతా దేశానికి వ్యతిరేకంగా కుట్రలు చేయడంలో బిజీగా ఉన్నారని ఫైర్ అయ్యారు. ప్రజలను నిరంతరం తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. వారి అబద్ధాల దుకాణం 50-60 ఏళ్లుగా నడుస్తోంది. ఇప్పుడు ఈ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. అలాంటి పరిస్థితుల్లో దేశాన్ని ప్రేమించే వారికి, రాజ్యాంగాన్ని గౌరవించే వారికి అలాంటి వ్యక్తుల చర్యలు, పెద్ద సవాలుగా మారుతున్నాయి అని వ్యాఖ్యానించారు. కాబట్టి ప్రజలు ప్రతీక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
మోడీ 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దేశం అంతటా వార్షిక మహాసభ నిర్వహణను ప్రోత్సహిస్తున్నారు. మహాసభ ఇంత వరకు



గౌహతి (అస్సాం), రాణ్ ఆఫ్ కచ్ (గుజరాత్), హైదరాబాద్ (తెలంగాణ), టెకన్పూర్ (గ్వాలియర్, మధ్య ప్రదేశ్), స్టాట్యూ ఆఫ్ లిబర్టీ (కేవడియా, గుజరాత్), పుణె (మహారాష్ట్ర), లక్నో (ఉత్తర ప్రదేశ్), న్యూఢిల్లీ, జైపూర్ (రాజస్థాన్)లలో జరిగింది. ఇప్పుడు ఒడిశా రాజధానిలో జరుగుతోంది. విశిష్ట సేవకు రాష్ట్రపతి పోలీస్ పతకాన్ని కూడా మహాసభ సమయంలో ప్రదానం చేయనున్నారు. డిజిపి మహాసభ పట్ల మోడీ సదా అత్యంత ఆసక్తి ప్రదర్శిస్తున్నారు.. ఈ ఏడాది కొన్ని విలక్షణ అంశాలను మహాసభకు చేర్చారు. , యోగా సెషన్, వాణిజ్య సెషన్ నుంచి రోజంతా సమర్థంగా వినియోగించుకుంటారని పిఎంఒ వివరించింది. దేశాన్ని ప్రభావితం చేసే అంతర్గత భద్రత వ్యవహారాలు, కీలక పోలీసింగ్ వంటి అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలను మోడీకి వివరించే అమూల్య అవకాశం కూడా సీనియర్ పోలీస్ అధికారులకు ఈ మహాసభలో కలుగుతుందని ప్రధాని అభిప్రాయం కాగా భువనేశ్వర్లో జరిగిన మహా సభకు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, ప్రధానికి ప్రిన్సిపల్ కార్యదర్శి పికె మిశ్రా, జాతీయ భద్రత సలహాదారుల అజిత్ దోవల్, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల డిజిపిలు, కేంద్ర పోలీస్ సంస్థల అధిపతులు కూడా మహాసభకు హాజరయ్యారు.

## సీఎం పదవిపై కొనసాగుతున్న

# మహా ఉత్కంఠ..

● మీటింగ్ రద్దు చేసి సొంతూరుకు వెళ్లిపోయిన శిందే..!
● మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు
● ఎన్నికలు పూర్తయినా ఇంకా తేలని సీఎం పేరు
● పదవికి అర్హులెవరన్నది తేల్చని బిజెపి అధిష్టానం



ముంబయి: అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా మహారాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. సీఎం పీఠం కోసం చర్చలు జరుగుతున్నాయి. అయితే ముంబయిలో జరగాల్సిన కీలక సమావేశం రద్దు అయినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి
నిన్న కేంద్ర హోం మంత్రి అమిత్షాతో మహాయుతి నేతలు ఏక్నాథ్ శిందే, దేవేంద్ర ఫడణవీస్, అజిత్పవార్ సమావేశమయ్యారు. మహారాష్ట్ర సీఎం పదవి పై ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వ ఏర్పాటుపై సానుకూల చర్చలు జరిగాయి. ముంబయిలో మరోసారి చర్చించిన అనంతరం దీనిపై నిర్ణయం ప్రకటిస్తాం అని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి శిందే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ భేటీ గురించి చర్చించేందుకు ముంబయిలో కూటమి సమావేశం జరగాల్సి ఉంది. ఇప్పుడు అది రద్దయిందని తెలుస్తోంది. శివసేన పార్టీ సమావేశం కూడా క్యాన్సిల్ అయినట్లు సమాచారం. శిందే ప్రస్తుతం తన స్వగ్రామం సతారాకు వెళ్లారని, అక్కడినుంచి తిరిగి వచ్చిన తర్వాత ఈ సమావేశాలు జరగొచ్చని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.
ఇదిలాఉంటే.. ఫడణవీస్ ముఖ్యమంత్రి రేసులో ముందున్నా మరో ఆలోచన పైనా భాజపా అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలోని సామాజిక సమీకరణాలను భాజపా అధిష్ఠానం బేరీజు వేస్తున్నట్లు సమాచారం. ఇదిలాఉంటే.. ఉప ముఖ్యమంత్రి పదవిని ఏక్నాథ్ శిందే తిరస్కరించారని ఆయన సన్నిహితుడు ఒకరు తెలిపారు. క్యాబినెట్లో ఆయన భాగంగా ఉండాలని, అయితే సీఎంగా చేసి మళ్లీ ఉప ముఖ్యమంత్రిగా ఎలా చేయగలరని శివసేన ఎమ్మెల్యే సంజయ్ సిర్సాత్ అభిప్రాయపడ్డారు.

## అదానీ వ్యవహారం అమెరికాపై వినతి రాలేదు

### ఇటీవల వచ్చిన ఆరోపణలపై స్పందించిన భారత ప్రభుత్వం




డిల్లీ: అదానీ సంస్థపై ఇటీవల వచ్చిన ఆరోపణలపై భారత విదేశాంగశాఖ స్పందించింది. ఈ వ్యవహారానికి సంబంధించి అమెరికా నుంచి ఎటువంటి విజ్ఞప్తి రాలేదని పేర్కొంది. బంగ్లాదేశ్ సహా అంతర్జాతీయ పరిణామాలకు సంబంధించి భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైశ్వాల్ మీడియాతో మాట్లాడారు.
బంగ్లాలో పరిస్థితులపై ఆందోళన..
బంగ్లాదేశ్లో హిందువులతో పాటు ఇతర మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని జరుగుతోన్న దాడులపై భారత్ మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. మైనారిటీలందరికీ రక్షణ కల్పించాల్సిన బాధ్యత బంగ్లా తాత్కాలిక ప్రభుత్వానిదేని స్పష్టం చేసింది.
తీవ్రవాద భావజాలంతో రెచ్చగొట్టే చర్యలు, హింసాత్మక ఘటనలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ముఖ్యంగా హిందువులతోపాటు ఇతర మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని జరుగుతోన్న దాడులు, బెదిరింపు ఘటనలపై బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఇప్పటికే మా ఆందోళన తెలియజేశాం. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉంది. మైనారిటీలందరికీ భద్రత కల్పించాల్సిన బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉంది అని రణ్ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఇస్కాన్ను నిషేధించాలని చేస్తున్న వాదనలపై స్పందిస్తూ.. సామాజిక సేవలో ప్రపంచవ్యాప్తంగా ఇస్కాన్కు మంచి గుర్తింపు ఉందన్నారు.

## భారీ స్థాయిలో అణు ఇంధన శుద్ధికి

# ఇరాన్ ప్లాన్..!

ఇరాన్ : భారీ స్థాయిలో అణు ఇంధన శుద్ధికి ఇరాన్ ప్లాన్ చేస్తున్నట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఐఏఈఏ చెబుతోంది. దీనిలో భాగంగా 6,000 అదనపు సెంట్రిఫ్యూజ్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆ నివేదిక వెల్లడించింది. గత వారం ఐఏఈఏ 35 దేశాల బోర్డ్ గవర్నర్స్ ఇరాన్కు వ్యతిరేకంగా చేసిన తీర్మానానికి ప్రతిచర్యగా దీనిని చేపట్టారు. దీనిని అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ అభ్యర్థన మేరకు పాస్ చేశారు.
ఈ అదనపు సెంట్రిఫ్యూజ్ల ఏర్పాటుతో ఇరాన్ చాలా వేగంగా అణు ఇంధనాన్ని శుద్ధి చేయగల సామర్థ్యాన్ని సంతరించుకోనుంది. సాధారణంగా 60శాతం శుద్ధి చేసిన యురేనియాన్ని పౌర అవసరాలకు వినియోగిస్తారు. అదే 90శాతానికి పైగా శుద్ధి చేస్తే అణు బాంబులకు మాత్రమే వాడతారు.
ప్రస్తుతం ఇరాన్ వద్ద 10,000 సెంట్రిఫ్యూజ్లు ఉన్నాయి. ఇవి నటాంజ్, ఫార్డో భూగర్భ అణు కేంద్రాల్లో అమర్చారు. నటాంజ్లో భూమి ఉపరితలంపై కూడా ఓ ప్లాంట్ ఉంది. ఇక్కడ ఒక్కోదానిలో 160 యంత్రాలు ఉండేలా 32 క్లస్టర్లు కూడా ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తోంది. గత వారం ఐఏఈఏ త్రైమాసిక సమావేశం సందర్భంగా ఇరాన్ ప్రతినిధులు ఓ ప్రతిపాదన ముందుకు తెచ్చారు. తమ దేశం 60శాతం శుద్ధి చేసిన యురేనియం స్టాక్పై పరిమితులు విధించుకొంటామని.. అదే సమయంలో ఐఏఈఏ బోర్డు తమ దేశానికి వ్యతిరేకంగా ఏ తీర్మానం చేయకూడదని పేర్కొన్నారు.


## ట్రయల్ కోర్టు ఎలాంటి

# ఉత్తర్వులు ఇవ్వొద్దు

● సంభాల్లోని ప్రార్థనా మందిరం సర్వేలో భాగంగా ఘర్షణలు ● ఈ వ్యవహారంపై సుప్రీం ఆదేశాలు


డిల్లీ: ఉత్తరప్రదేశ్లోని సంభాల్లో న్యాయస్థానం ఆదేశాలతో ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై సంభాల్ జామా మసీద్ కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సర్వేపై స్టే విధించాలని కోరింది. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం .. శాంతి, సామరస్యాలను పరిరక్షించాలని ఉత్తర్రపదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ట్రయల్ కోర్టు తదుపరి విచారణను నిలిపివేసింది.ఆ మసీదు ఉన్న స్థానంలో ఆలయం ఉందని కొందరు హిందూ పిటిషనర్లు గతంలో ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ జరిపిన కోర్టు సర్వేకు ఆదేశాలు ఇచ్చింది. ఆ సర్వే జరుగుతోన్న సమయంలోనే అల్లర్లు చెలరేగాయి. స్థానికులు, పోలీసులపై కొందరు రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పోలీసులు, అధికారుల వాహనాలకు నిప్పంటించారు. ఆ ఘర్షణల్లో ఐదుగురు మృఎతిచెందగా, పలువురు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దానిని పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం.. ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాలు చేసేందుకు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని సంబాల్లోని షాహీ జామా మసీద్ మేనేజ్మెంట్ కమిటీని ఆదేశించింది. శాంతి, సమగ్రతలను పరిరక్షించాలి.
అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలి. తటస్థంగా వ్యవహరించాలి అని యూపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. ఈ కేసు హైకోర్టులో విచారణకు వచ్చేవరకు ట్రయల్ కోర్టు తదుపరి విచారణ చేపట్టొద్దని ఆదేశించింది.

# వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు



న్యూఢిల్లీ: వైఎస్ భాస్కర్ రెడ్డి కి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు లో నిందితుడు భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో భాస్కర్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సీబీఐ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృఎత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అనంతరం భాస్కర్ రెడ్డికి నోటీసులు జారీచేస్తూ... తదుపరి విచారణ మార్చికి వాయిదా వేసింది.
కాగా వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును సీబీఐ విచారిస్తోంది. దాదాపు హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఈ దారుణానికి ఒడిగట్టింది ఎవరనే దానిపై అధికారికంగా స్పష్టత రాలేదు. ఈ హత్య చేసిందేవరో కోర్టు తుది తీర్పు తర్వాతనే తేలనుంది. సీబీఐ సుదీర్ఘకాలంగా కేసును విచారిస్తోంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తర్వాత ఈ కేసు విచారణలో స్పీడ్ తగ్గింది. వాస్తవానికి వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడానికి ప్రయత్నించినా.. కుదరలేదు. చివరికి తెలంగాణ హైకోర్టులో ఆయన ముందస్తు బెయిల్ పొందడంతో అవినాష్ అరెస్ట్ విషయం వెనక్కి వెళ్లిపోయింది. ఇంత జరుగుతున్నా.. వివేకానంద రెడ్డి హత్య ఎందుకు జరిగింది.. ఈ హత్యలో ఎవరు పాత్రదారులు.. ఎవరు సూత్రదారులు అనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. చట్టప్రకారం దర్యాప్తు సంస్థలు విచారణ పూర్తి చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన తర్వాత.. న్యాయస్థానం తీర్పు తర్వాత ఈ హత్యలో దోషులు ఎవరో అధికారికంగా తేలుతుంది.
సార్వత్రిక ఎన్నికలకు ముందు సీబీఐ విచారణ మందగించింది. ఓవైపు ఎన్నికల సమయం కావడంతో కొంత గ్యాప్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లుగా సీబీఐ ఈ కేసులో అసలు నిందితులను అరెస్ట్ చేసే ప్రయత్నం చేసినా.. గత వైసీపీ ప్రభుత్వం ఏదో విధంగా వారి విధులకు ఆటంకం కలిగిస్తూనే ఉందనే ఆరోపణలు ఉన్నాయి. నిందితులను కాపాడేందుకు జగన్ తీవ్రంగా ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. దర్యాప్తు సక్రమంగా జరగకుండా మాజీ సీఎం జగన్ కుట్రలు చేసినట్లు ప్రచారం జరిగింది. ఏకంగా సీబీఐ అధికారులపై కేసులు నమోదు చేసిన సందర్భాలు చూశాము. దర్యాప్తు సంస్థల అధికారుల నైతికతను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం గత వైసీపీ ప్రభుత్వం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైసీపీ అధికారంలో లేదు. జగన్ ప్రజల మద్దతును కోల్పోయారు. ఈ నేపథ్యంలో సీబీఐ వివేకా కేసు దర్యాప్తును వేగవంతం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.
నిందితులకు అండగా..
2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్రప్రభుత్వ దర్యాప్తు సంస్థలపై విశ్వాసం లేదని.. నిందితులను ప్రభుత్వం కాపాడే అవకాశం ఉందన్న అనుమానంతో వివేకా కుమార్తె సునీత కోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ కేసు దర్యాప్తును న్యాయస్థానం సీబీఐకి అప్పగించింది. సీబీఐ దర్యాప్తుతో అసలు విషయాలు బయటకు వస్తాయని అంతా భావించారు. అనుకున్నట్లుగానే కడప ఎంపీ అవినాష్ రెడ్డి పాత్ర ఈ హత్యలో ఉన్నట్లు సీబీఐ ప్రాథమికంగా ఆధారాలు సేకరించిందనే ప్రచారం జరిగింది. గూగుల్ టేకవుట్, టైమ్ లైన్ ఆధారంగా అవినాష్ రెడ్డికి ఈ హత్యతో ప్రమేయం ఉన్నట్లు సీబీఐ నిర్ధారణకు వచ్చిందన్న ప్రచారం జరిగింది. కానీ అవినాష్ రెడ్డిని ఇప్పటిరవకు ఈ కేసులో అరెస్ట్ కాలేదు. సీఎం జగన్మోహన్ రెడ్డి అవినాష్ రెడ్డిని కాపాడుతూ వస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అవినాష్ రెడ్డిని కస్టడీలోకి తీసుకుని సీబీఐ అధికారులు విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని.. అదే జరిగితే మాజీ సీఎం జగన్తో పాటు ఆమె భార్య భారతి ఇరుక్కునే అవకాశం ఉండటంతోనే అవినాష్ రెడ్డిని జగన్ కాపాడుతున్నారనే చర్చ జరుగుతోంది. ఎంపీ టికెట్ కోసమే ఈ హత్యను చేసినట్లు కేసులోని కొందరు సాక్ష్యులు, నిందితులు ఇప్పటికే చెప్పారు. దీంతో ఈ విషయం బయటకు వస్తే వైసీపీతో పాటు జగన్ రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉండటంతోనే జగన్ నిందితులకు అండగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది.

## జపాన్ సముద్రంపై రష్యా, చైనాల గగనతల గస్తీ..



టోక్యో: జపాన్ సముద్రంపై రష్యా, చైనాలు గగనతల గస్తీ నిర్వహించాయి. చైనా, రష్యాలు శుక్రవారం జపాన్ సముద్రం మీద సంయుక్తంగా గస్తీ నిర్వహించాయని చైనా రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. వార్షిక ప్రణాళికలో భాగంగా పెట్రోలింగ్ నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. 2019 నుంచి రెండు దేశాల మిలిటరీల మధ్య ఇది 9వ ఉమ్మడి వ్యూహాత్మక వైమానిక గస్తీ అని.. ద్వైపాక్షిక సైనిక సహకారం కూడా ఇందులో భాగమని అన్నారు.
జులైలోనూ ఇరుదేశాల మిలిటరీలు బేరింగ్ సముద్రంపై సంయుక్తంగా గస్తీ నిర్వహించాయి. ఉత్తర పసిఫిక్, ఆర్కిటిక్లోని యూఎస్కు చెందిన అలాస్కా సమీపంలో అణుసామర్థ్యం గల వ్యూహాత్మక బాంబర్లను ఉపయోగించి రెండు మిలిటరీలు సంయుక్తంగా గస్తీ నిర్వహించినట్లు సమాచారం. తమ అధ్యక్షుడు లై చింగ్-టే పసిఫిక్ దేశాల పర్యటనకు ముందు చైనాకు చెందిన 41 చైనా సైనిక విమానాలు, నౌకలను గుర్తించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. జపాన్ సముద్రంపై దాదావు మూడు వారాలకు పైగా అవి గస్తీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది.
తైవాన్ తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. కాగా తైవాన్ దీనిని తిరస్కరిస్తోంది. ఇటీవల ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. దీంతో డ్రాగన్ తైవాన్ చుట్టూ ఫైటర్ జెట్లు, డ్రోన్లు, యుద్ధనౌకలను మోహరిస్తుంది. ఇటీవల తమ దేశం చుట్టూ 153 చైనా సైనిక విమానాలు చక్కర్లు కొట్టినట్లు తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. ఇదే సమయంలో యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ తమ దళాలకు పిలుపునిచ్చినట్లు అక్కడి మీడియా సంస్థలు పేర్కొన్నాయి. కాగా తాజాగా మరోసారి తమ గగనతలంలో 33 చైనా విమానాలు, జలాంతర మార్గాల్లో ఎనిమిది నౌకాదళ నౌకలను గుర్తించినట్లు తైవాన్ తెలిపింది.

# ట్రంప్ ప్రాణాలకు రక్షణ లేదు

● ఇప్పటికే హత్యాయత్నాలు దిగ్భ్రాంతి కలిగించాయి ● రష్యా అధినేత పుతిన్ హెచ్చరిక



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. ఈక్రమంలో అగ్రరాజ్యానికి కాబోయే అధ్యక్షుడిపై రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. ఆయన తెలివైన రాజకీయ నేత అని అన్నారు. అయితే, ఇటీవల ఆయనపై జరిగిన హత్యాయత్నాలు దిగ్భ్రాంతి కలిగించాయన్న పుతిన్.. ప్రస్తుతం ట్రంప్ ప్రాణాలకు రక్షణ లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కజకిస్థాన్లో జరిగిన ఓ సదస్సులో పాల్గొన్న రష్యా అధినేత మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా అమెరికా ఎన్నికల ప్రచారంలో జరిగిన ఘటనలను గుర్తుచేసుకున్నారు. అమెరికా చరిత్రలోనే ఈసారి దురదృఎష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల్లో ట్రంప్తో పోరాడేందుకు కొందరు అనాగరిక పద్ధతులు పాటించారు. ఆయన కుటుంబాన్ని, పిల్లలను లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పించడం దిగ్భ్రాంతి కలిగించింది. ఒకటికంటే ఎక్కువసార్లు ఆయనపై హత్యాయత్నాలు జరగడం విచారకరం. నా ఆలోచన ప్రకారం.. ఇప్పుడు ట్రంప్ ఏమాత్రం సురక్షితంగా లేరు. అయితే ఆయన తెలివైన వ్యక్తి. ముప్పును అర్థం చేసుకొని జాగ్రత్తగా ఉంటారని విశ్వసిస్తున్నా అని పుతిన్ తెలిపారు.
ఈసందర్భంగా ఇటీవల దీర్ఘశ్రేణి క్షిపణులను ప్రయోగించేందుకు ఉక్రెయిన్కు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇచ్చిన అనుమతులపై పుతిన్ తీవ్రంగా స్పందించారు. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచే నిర్ణయమని ఆగ్రహించారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక దీనికి పరిష్కారం కనుగొంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. చర్చలకు మాస్కో సిద్ధంగా ఉందన్నారు.
ఉక్రెయిన్ కు తాము అందిస్తున్న దీర్ఘ శ్రేణి క్షిపణులను (ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్) రష్యా భూభాగంపై దాడికి వినియోగించుకునేందుకు అనుమతిస్తున్నట్లు బైడెన్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని మాస్కో తీవ్రంగా ఖండించింది. తమ దేశం పైకి క్షిపణులు వస్తే తగినవిధంగా బదులిస్తామని హెచ్చరించింది. అన్నట్లుగానే ఇటీవల కీవ్పై రష్యా సేనలు దూకుడు పెంచాయి. క్షిపణులతో విరుచుకుపడుతున్నాయి. దీంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి.

## డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరు జలాంతర్గాములు సీజ్..!

● కొకైన్‌తో పట్టుకున్న అంతర్జాతీయ భద్రతా దళాలు
● మొత్తం 225 టన్నుల కొకైన్ను స్వాధీనం చేసుకొన్నట్లు అధికారులు వెల్లడి



కొలంబియా: వివిధ దేశాలకు సరఫరా చేస్తున్న 1400 మెట్రిక్ టన్నుల మాదక ద్రవ్యాలను కొలంబియా నేతృఎత్వంలో అంతర్జాతీయ భద్రతా బృఎందాలు స్వాధీనం చేసుకొన్నాయి. ఈ సందర్భంగా డ్రగ్స్ సరఫరాకు వాడుతున్న ఆరు జలాంతర్గాములను (నార్కో సబ్స్)ను కూడా సీజ్ చేశారు. మొత్తం 62 దేశాలు ఈ ఆపరేషన్లో పాల్గొన్నాయి.
ఈ దాడుల్లో పట్టుబడిన వాటిల్లో మొత్తం 225 టన్నుల కొకైన్ కూడా ఉన్నట్లు కొలంబియా నేవీకి చెందిన ఆపరేషన్స్ చీఫ్ వెల్లడించారు. కొలంబియా నుంచి ఆస్ట్రేలియాకు వెళుతున్న ఒక జలాంతర్గామిలో తాము ఏకంగా ఐదు టన్నుల కొకైన్ను గుర్తించామన్నారు. ఈ నౌకను పసిఫిక్ జలాల్లో అడ్డగించగా.. ఆస్ట్రేలియా తీరానికి వెళ్లడానికి తగినంత స్థాయిలో ఇంధనం కూడా దానిలో ఉన్నదని చెప్పారు. తొలుత దీనిని కొలంబియా జలాల్లో గుర్తించామని.. ఆ తర్వాత అది వెళుతున్న మార్గాన్ని పూర్తిగా పసిగట్టి ఆస్ట్రేలియా భద్రతా దళాలతో కలిసి ఆపరేషన్ నిర్వహించామన్నారు.
మరోవైపు ఆస్ట్రేలియా పోలీసులు ఈ వ్యవహారంపై స్పందించేందుకు నిరాకరించారు. కొన్నేళ్లుగా డ్రగ్స్ ముఠాలకు తమ దేశం లక్ష్యంగా మారిందని అక్కడి పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కొలంబియా డ్రగ్స్ ముఠాలు అక్రమ రవాణకు జలాంతర్గాములను వాడటం ఇదే తొలిసారి కాదు. 1990ల నుంచి అక్కడి స్మగ్లర్లు అమెరికా భద్రతా దళాల గస్తీలను తప్పించుకోవడానికి వీటిని వాడుతున్నాయి. తాజాగా ఇక్కడ 225 టన్నుల కొకైన్ స్వాధీనం చేసుకోవడం అంటే చాలా పెద్ద విషయం. 2022లో రికార్డు స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా 2,700 టన్నుల కొకైన్ను ఉత్పత్తి చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# క్రికెట్‌లానే.. పాక్‌తో డీల్ చేయబోం

● భారత విదేశాంగ విధానంలో కూడా కీలక మార్పులు ● విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్



న్యూఢిల్లీ : క్రికెట్ లాగానే భారత విదేశాంగ విధానం కూడా ఉందని కేంద్రం విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. భారత మాజీ క్రికెటర్ మొహిందర్ అమర్నాథ్ జ్ఞాపకాలతో సిద్ధం చేసిన ఫియర్లెస్ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాక్ విషయంలో మారిన భారత వైఖరిని ఆయన క్రికెట్తో పోలుస్తూ చెప్పారు.
భారత క్రికెట్కు 1983 ఓ కీలక మలుపు అనడంలో ఎవరికీ సందేహాలు లేవు. పాకిస్థాన్ ఓ దశలో ప్రపంచ కప్పును గెలిచింది. శ్రీలంక కూడా గెలుచుకొంది. కానీ, 1983 అనేది క్రికెట్ చరిత్రలోనే కీలక మలుపు. ఎందుకంటే ఆ ఏడాది తర్వాత భారత క్రికెట్ ఎలా మారిపోయిందో మీరు చూస్తున్నారు. విదేశాంగ విధానం, క్రికెట్లో వచ్చే మార్పులతో పోలిక పెట్టడానికి నేను ఎప్పుడూ ఇష్టపడతాను. చాలామంది ఫారిన్ పాలసీని చదరంగంతో పోల్చేందుకు ఇష్టపడతారు. కానీ దానికి, దీనికి ఎలాంటి పోలిక లేదు.
విదేశాంగ విధానం క్రికెట్లానే ఉంటుంది. ఎందుకంటే దీనిలో చాలామంది ఆటగాళ్లు ఉంటారు. ఆదే పరిస్థితులు ఉంటాయి. ఇక్కడ కూడా సొంత మైదానంలో ఆడటం.. విదేశీగడ్డపై ఆడటంలో తేడాలు ఉంటాయి. కొన్నిసార్లు అంపైర్ల నిర్ణయాలపై మీ పరిస్థితులు ఆధారపడి ఉంటాయి. ఇందులోనూ చాలా ఫార్మాట్లు ఉన్నాయి. మానసికంగా సిద్ధంగా ఉండటం, విభిన్నంగా ఆలోచించడం, ఎదుటి వారి ఆలోచనలు పసిగట్టడం వంటివి ఉంటాయి. ప్రతిసారీ మీరు గెలవాలని ఆలోచిస్తారు. అందుకే సంక్లిష్టమైన విషయాలను ప్రజలకు వెల్లడించడంలో క్రికెటర్లతో సారూప్యతలు ఉంటాయి.
ప్రపంచం ఎలాంటి భారత్తో డీల్ చేయాలనుకుంటోందో అలాంటి భారత్ ఇప్పుడుంది. ప్రపంచ వ్యవహారాల్లో చాలా బాగుంది. ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఇతరుల శక్తిసామర్థ్యాలను పరీక్షిస్తోంది. పాకిస్థాన్లో మన జట్టు 1982-83లో పర్యటించింది. అక్కడ మనవాళ్లు మెరుగ్గా ఆడారు. ఎందుకంటే సంప్రదాయ ఆటతీరు నుంచి బయటకొచ్చి.. దూకుడును ఎంచుకొన్నారు. పాక్తో విదేశాంగ విధానంలో చెప్పడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ దొరకదు అని జైశంకర్ విశ్లేషించారు.
లాలా అమర్నాథ్ కుమారుడు మొహిందర్ అమర్నాథ్. ఆయన 1969-89 మధ్యలో భారత జట్టుకు ఆడారు. టెస్టుల్లో 4,378 పరుగులు చేశారు. ఆయన చేసిన మొత్తం 9 శతకాల్లో 7 విదేశీ గడ్డపైనే సాధించారు. 1983 వన్డే ప్రపంచకప్ సెమీస్, ఫైనల్స్లో మొహిందర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచారు.

## కేసీఆర్ దీక్ష ఫేక్..విచారణ జరపాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అధికారం కొల్పోయిన అనంతరం బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు అనుసరిస్తున్న వైఖరిపై మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు మండిపడ్డారు. గతంలో దీక్షా పేరుతో కేసీఆర్ ఫేక్ దీక్ష చేశారని ఆయన గుర్తు చేశారు. దీనిపై విచారణ జరపాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం నాటి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) అధ్యక్షుడు కేసీఆర్ చేపట్టిన దీక్ష ఫేక్ అని మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు శుక్రవారం ఢిల్లీలో విమర్శించారు. కేసీఆర్ చేసిన దొంగ దీక్ష దివాస్‌పై కమిటి వేసి విచారణ జరపాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్ష చేసిన సమయంలో కేసీఆర్ జ్యూస్‌లు, మెడిసన్ తీసుకున్నారని ఆయన వివరించారు. ఈ విషయాన్ని ఆ సమయంలోనే... తాను మీడియాకు వివరించానని గోనే ప్రకాష్ రావు తెలిపారు. ఈ విషయాన్ని బహిర్గతం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ వైఫల్యం చెందాయన్నారు. ఇక కేసీఆర్ సమీప బంధువు.. హరీష్ రావు ఆత్మాహుతి చేసుకుంటానంటూ పెట్రోల్ డబ్బా పట్టుకుని బెదిరించారని.. కానీ ఆయన అగ్గి పెట్టె తెచ్చుకోలేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమకారులను రెచ్చగొట్టి.. 1200 మంది ప్రాణాలను కేసీఆర్ తీశారని గోనే ప్రకాశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన అమరవీరుల కుటుంబాలను గుర్తించి.. వారికి ఉద్యోగాలు కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయితే దీక్ష దివాస్ పేరుతో గత రెండు రోజులు నుంచి బీఆర్ఎస్ పార్టీ ఒకటే హడావుడి చేస్తుందన్నారు. తెలంగాణ జాగృతి పేరిట కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత శుక్రవారం రంగ ప్రవేశం చేస్తున్నారని చెప్పారు..ఈశాన్య రాష్ట్రాల్లోని ఒకటైన ఇంఫాల్‌లో ఇరోం షర్మిల.. కేసీఆర్ కన్నా తక్కువ ఫ్లూయిడ్స్ తీసుకొని 13000 రోజులు దీక్ష చేసిందని ఈ సందర్భంగా గోనే ప్రకాష్ రావు గుర్తు చేశారు. కేసీఆర్ చేసిన దొంగ దీక్షను బయటపెడతామని గతంలో కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా గోనే ప్రకాష్ రావు ప్రస్తావించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం 1200 మంది మరణించారని తొలి అసెంబ్లీలో కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని సైతం గోనే ప్రకాష్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్‌ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో గోనే ప్రకాష్ రావుపై విధంగా స్పందించారు. మరోవైపు.. గత పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది.

ఆ సమయంలో ఈ దీక్ష దివాస్‌ను నిర్వహించలేదనే ఓ చర్చ సైతం సాగుతుంది. అధికారం కోల్పోయిన అనంతరం మళ్లీ బీఆర్ఎస్ పార్టీ దీక్ష దివాస్ పేరుతో కార్యక్రమాలు చేపట్టాలనే ఆలోచనతో బీఆర్ఎస్ అగ్రనేతలు వ్యూహాత్మకంగా వెళ్తున్నట్లు ఓ ప్రచారం సైతం సాగుతుంది. అదీకాక.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన వారి కుటుంబాలను ఆదుకోలేదనే విమర్శ సైతం ఉంది. అలాగే ఉద్యమ సమయంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన అనంతరం.. ఆయన పాలనలో తీసుకున్న నిర్ణయాలకు ఏ మాత్రం పొంతన లేదనే ఓ చర్చ సైతం నేటికి తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది.


# దుర్గమ్మ సేవలో మాజీ రాష్ట్రపతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని కనకదుర్గమ్మ సన్నిధికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వచ్చారు. శుక్రవారం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కుటుంబసభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేయగా, ఆలయ ఈవో కె.ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా, ఈవో రామారావు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో తో పాటుగా ఆలయ డిప్యూటీ ఈవో ఎమ్.రత్నరాజు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

**విజయవాడలో రాంనాథ్ కోవింద్, సవితా కోవింద్ దంపతులు**

మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్, సవితా కోవింద్ దంపతులు రెండు రోజుల రాష్ట్ర పర్యటన నిమిత్తం విజయవాడ చేరుకున్నారు. గురువారం రాత్రి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న కోవింద్‌కు అధికారులు స్వాగతం పలకారు. అనంతరం కోవింద్ బస చేసేందుకు రాజ్‌భవన్‌కు చేరుకోగా%ౌ% రాజ్ భవన్‌లో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ ఘనస్వాగతం పలికారు. కాగా, కేఎల్ యూనివర్సిటీ సహా శుక్ర, శనివారాల్లో జరిగే వివిధ



కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు.


# అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం



- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీపై ఇప్పటికే కమిటీల ఏర్పాటు
- దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులకు ప్రాధాన్యక్రమం
- పంపిణీలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయండి
- ఉన్నతాధికారుల సమావేశం లో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
- పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్: కాంగ్రెస్ ఎన్నికల ఆరు గ్యారంటీల హామీల్లో కీలకమైనది ఇందిరమ్మ ఇళ్ళు . సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే ఈ హామీ అమలుపై కసరత్తులు జరుగుతున్నాయి. ఇదివరకే ఇందిరమ్మ ఇళ్ల పంపిణీపై ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. ఇక ఇళ్ల పంపిణీపై శ్రద్ధ పెట్టింది. అందులో భాగంగా శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు విధి విధానాలు, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో తీసుకోవాల్సిన చార్యలలు, ఇతర అంశాలపై చర్చిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని అన్నారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీటితోపాటు గత భారాస ప్రభుత్వం నిర్మించిన రెండు పడక గదుల నివాసాల్లో లక్ష ఇళ్ల నిర్మాణం, పంపిణీ ప్రక్రియలు వివిధ దశల్లో ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. కొన్నేళ్లుగా వృథాగా ఉన్న వాటిని ముస్తాబు చేసి ఇప్పటికే లబ్ధిదారులను ఎంపిక చేసిన చోట వారికే ఇవ్వడం, ఎంపిక కాని చోట అర్హులను గుర్తించాలని నిర్ణయించారు. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు.

## బంగాళాఖాతంలో
# వాయుగుండం




- రెడ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ
- పలు ప్రాంతాల్లో సహాయ శిబిరాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిన నేపథ్యంలో నేడు, రేపు తూర్పు రాయలసీమ జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షాల ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా తిరుపతి జిల్లాకు ఈరోజు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ రేపటికి రెడ్ అలర్ట్ ప్రకటించింది.అదేవిధంగా చిత్తూరు, కడప, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. దీంతో అప్రమత్తం అయిన ఈ ఐదు జిల్లాల యంత్రాంగాలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి.ముఖ్యంగా సముద్ర తీరప్రాంతం ఉన్న తిరుపతి జిల్లాలో రెవెన్యూ, పోలీసు అధికారులు పలు చర్యలు తీసుకుంటున్నారు. గూడూరు, సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధుల్లో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని పేర్కొంటూ ఎవరూ చేపల వేటకు వెళ్ళారాదనీ నిషేధాజ్ఞలు విధించారు. వైద్య, ఆరోగ్య, విద్యుత్, జలవనరుల, రవాణా శాఖల అధికారులు సంబంధిత వ్యవస్థల సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో సహాయ కేంద్రాలను ఏర్పాటుచేసారు. భారీ వర్ష ప్రభావం ఉన్న ఐదు జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు తాము నిర్దేశించిన సహాయక చర్యలను, ముందు జాగ్రత్త చర్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. ఆయా జిల్లాలలోని మునిసిపల్ పరిధుల్లో పల్లపు ప్రాంతాలపై సిబ్బంది ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.

# 16లక్షల 75వేలమంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలి



- ఒక్క పైసా ఫీజు బకాయిలు చెల్లించకుండా విజయోత్సవాలా?
- ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్పు బకాయిలు రాక రక్తాన్ని- కిడ్నీలు అమ్ముకుంటున్న విద్యార్థులు
- సమావేశంలో ఆర్ కృష్ణయ్య ధ్వజం
- విద్యార్థులకు ప్రభుత్వం భరోసా కల్పించాల్సింది పోయి ఆటంకం కల్గిస్తుంది
- నిధుల విడుదలకు అడ్డుకట్ట వేస్తూ గాలిలో దీపంలాగా మారిన చదువులు
- తెలంగాణ బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలోని ఇంజనీరింగ్/పీజీ/డిగ్రీ తదితర కాలేజీ కోర్సులు చదువుతున్న 16 లక్షల 75వేలమంది బీసీ/ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ విద్యార్థుల స్కాలర్షిప్పు ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొందరు విద్యార్థులు రక్తాన్ని-కిడ్నీలను అమ్ముకొని బకాయిలు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో వివిధ విద్యార్థి సంఘాలు, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ విద్యార్థి యువజన బిసి సంఘాలు పాల్గొన్నాయి. విద్యార్థులను ఉద్దేశించి ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకం పెట్టిన ఈ 16సంవత్సరాల సమయంలో సమాజంలో పెద్ద ఎత్తున గుణాత్మకమైన పరిణామాలు జరిగాయి అన్నారు. ఒక క్రమ పద్ధతిలో జ్ఞాన సమాజం ఏర్పాటుతుంది. పల్లె సీమలలో ప్రతి ఇంటిలో ఇద్దరు-ముగ్గురు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ లేదా డిగ్రీ/పీజీలు చదివిన వారు ఉన్నారు. ఇటీవల జరిపిన సామాజిక సర్వేలో తెలుస్తుంది. అంతేకాదు విదేశీ విద్యకు - ఉద్యోగాలకు వెళ్లిన వారిలో అమెరికా/ఇంగ్లాండ్/కెనడాలో ఒక సర్వేలో తెలుగువారే ఎక్కువ ఉన్నారని దాదాపు 40 శాతం వరకు ఉన్నారని తెలిసింది. సమాజంలో ఇతర మార్పు తెస్తున్న ఈ స్కీము ప్రభుత్వం నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నట్లు విమర్శించారు. ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు 4వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఫీజులబకాయిలు రాకపోవడం వలన కోర్సు పూర్తి అయినవారికి సర్టిఫికెట్లు ఇవ్వలేదు. సర్టిఫికెట్లు రాకపోవడంతో ఉన్నత కోర్సులలో చేరడం లేదు. అంతే కాదు ఉద్యోగాలు కూడా పొందడం లేకపోతున్నారు. దేశాలలో ఉన్నత కోర్సులలో చేరే వారికి ఉద్యోగాలు వచ్చిన వారు కూడా సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వమ్ ఒక్క పైసా కూడా విద్యార్థులకు ఫీజులు బకాయిలు చెల్లించకుండా ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థులు గోస పడుతుంటే ప్రభుత్వ మాత్రం విజయోత్సవాలు చేసుకోవడం విడ్డూరం అన్నారు. 16లక్షల75వేలమంది విద్యార్థుల ఫీజులు చెల్లించాలని, “కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తున్నారు - విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు వందల కోట్లు కూడా చెల్లించడం లేదు. ఇదేమి న్యాయం - ఇదేమి ప్రభుత్వం అంటూ విమర్శించారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీద వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులు అంటే పట్టించుకోవడం లేదు. తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు. గతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునః ప్రారంభ చేసాము. కానీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవదికంగా బంద్ చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11నెలలు నడుస్తున్న ఇంతవరకు బకాయిలు చెల్లించడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ఈ 11 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు 80వేల కోట్లతే ఆదాయం ఏంటంటే ఒక లక్ష కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వేముల రామకృష్ణ, గొరిగె మల్లేశ్ యాదవ్, గుజ్జ సత్యం, నీల వెంకటేష్, నందా గోపాల్, పగ్గెళ్ళ సతీష్, వంశీ, చంద్రశేఖర్, మోదీ రాందేవ్, నర్సింహా, బాలయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 13 జిల్లాల స్పౌజ్ టీచర్ల బదిలీలను చేపట్టాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. అనిల్ కుమార్ అధ్యక్షతన హైదరాబాద్ అబిడ్స్ లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్. అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి గార్లు మాట్లాడుతూ 317 జీవో ద్వారా అన్యాయానికి గురైన ఉపాధ్యాయుల ఉద్యమ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రుల సబ్ కమిటీ ఇచ్చిన రిపోర్టును రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఆమోదించారు. ఈనాటి వరకు కూడా రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకపోవడంతో ఉపాధ్యాయులలో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదించిన విధంగా మిగిలిపోయిన 13 జిల్లాల స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయుల,మెడికల్ గ్రౌండ్ ఉపాధ్యాయుల, మ్యూచువల్ టీచర్ల బదిలీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన వేలాదిమంది ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ లో ఓటు హక్కు కల్పించేటువంటి విధంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి, రాజ్యాంగ సవరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయిని పోస్టును కేటాయిస్తూ, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులగణన సర్వే విధులు ప్రాథమిక పాఠశాలలకు అప్పజెప్పడం వల్ల గత 15 రోజులుగా పాఠశాలలు ఒక పూట మూసివేయడం తద్వారా విద్యార్థులకు అభ్యసనములో తీవ్రమైన నష్టం జరిగిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ విధుల నుండి ఉపాధ్యాయులను తప్పించి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికలకు ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష మరియు కేజీబీవిల్లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బందికి కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ రెగ్యులరైజ్ చేసి , మినిమం టైం స్కేల్ను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు . పాఠశాలలో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్రభుత్వం మౌలికమైన వసతులు కల్పించకుండా, నాణ్యమైన బియ్యాన్ని అందించకుండా,వంట సామాగ్రిని , సరుకులను అందించకుండా, వంట కార్మికులకు నెలనెలా జీతాలు అందించకుండా మధ్యాహ్నం భోజనం తిన్న విద్యార్థులకు అస్వస్థకు గురయ్యారని ప్రధానోపాధ్యాయులను, ఇన్చార్జి ఉపాధ్యాయులను సస్పెన్షన్లకు గురి చేయడం సరైనది కాదని, ప్రభుత్వము అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని,వివిధ జిల్లాల్లో జరిగిన టీచర్ల సస్పెన్షన్లను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.398 స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ లు మంజూరు చేయాలని, పేరుకుపోయిన పెండింగు బిల్లులను, డీఏ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాల.

## రైతుల వద్ద నుంచి క్వింటాకు 10 శాతం దిగ్గోత

- తేమ శాతం సడలించినా తొలగని ఇబ్బందులు
- మొక్కుబడిగా సిసిఐ కొనుగోలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. తేమ శాతం 12 నుంచి 15 శాతం వరకు అనుమతిస్తామని సిసిఐ అధికారులు ప్రకటించినా ఆచరణలో మాత్రం తేమ శాతాన్ని సాకుగా చూపి కొనుగోలులో రైతుల నుంచి క్వింటాలుకు గరిష్టంగా 10 కేజీల వరకు బయ్యర్లు తీసుకుంటున్నట్టు తెలిసింది. దీంతో కొనుగోలు కేంద్రం వరకు వచ్చిన రైతులు సిసిఐ అధికారుల ఆంక్షలకు తలొగ్గక తప్పడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 65 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిసిఐ నిర్ణయించింది. అయితే ఇప్పటి వరకు 49 కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. వీటిల్లో 41 జిన్నింగ్ మిల్లుల వద్ద కొనుగోలు ప్రారంభం అయింది. ఇంకా ఎనిమిది ప్రాంతాల్లో కొనుగోలు ప్రారంభం కాలేదు. మొత్తంగా 65 కేంద్రాలకు గాను 41 మాత్రమే పనిచేస్తున్నాయి. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్, ప్రకాశం, ఏలూరు జిల్లాల్లో మొత్తం ఎనిమిది కేంద్రాలకు గాను నాలుగు మాత్రమే ప్రారంభమయ్యాయి. అనంతపురంలో రెండు, కడప, విజయనగరం జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున నాలుగు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉన్నా అనంతపురంలో ఒకటి, కడపలో ఒకటి మాత్రమే ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం వరకు కేవలం 7172 మంది రైతుల నుంచి 2,37,144 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసినట్టు సిసిఐ అధికార వర్గాలు తెలిపాయి. పత్తి క్వింటాలుకు రూ.7521 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించినా ఈ ధర రావాలంటే రైతులు క్వింటాకు ఎనిమిది నుంచి పది కిలోలు వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం రూ.6,000 వేల నుంచి రూ.6500కు కొనుగోలు చేస్తున్నారు. సిసిఐ ఆంక్షలను సాకుగా చూపి దళారులు పెద్ద ఎత్తున రంగ ప్రవేశం చేశారు. ప్రధానంగా తేమ శాతం 12 శాతం మించకూడదని సిసిఐ నిబంధన విధించింది. అయితే ప్రస్తుతం 18 నుంచి 20 శాతం వరకు తేమ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో తేమ శాతం ఆంక్షలు సడలించాలని సిసిఐ ఉన్నతాధికారుల దృష్టికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీసుకువెళ్లారు. దీంతో తేమ శాతం 15 శాతం వరకు ఉన్నా కొంటామని సిసిఐ ప్రకటించింది. అయినా 18 నుంచి 20 శాతం వరకు ఉందని సాకు చూపి క్వింటాకు 10 కిలోలు తగ్గించి బయ్యర్లు, సిసిఐ అధికారులు నమోదు చేస్తున్నారు. కనీస మద్దతు ధర రూ.7521 రావాలంటే సిసిఐ అధికారుల ఆంక్షలకు తలొగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇ-క్రాప్ చేసిన వారే కొనుగోలు కేంద్రానికి రావాలనే నిబంధన వల్ల చాలా మంది కౌలు రైతులు నేరుగా సిసిఐ కేంద్రాలకు రాలేక ఇంటి వద్దకు అమ్ముకుంటున్నారు. తేమ శాతం తగ్గించి తీసుకువెళ్లేందుకు రైతులు పత్తిని ఆరబెట్టుకుని ఇళ్లలో నిల్వ చేసుకోవడం ఇబ్బందిగా మారింది. ఆరబెట్టుకోవడానికి, నిల్వ చేసుకోవడానికి స్థలం లేక పొలం నుంచి ఇంటికి తీసుకువచ్చిన వెంటనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

## పారిశుధ్య పనుల నిర్వహణ.. మరో 64 కి.మీ. ప్రైవేటుకు

- అప్పగించేందుకు రంగం సిద్ధం చేసిన అధికారులు
- కారిడార్ల వారీగా ఏజెన్సీల ఎంపిక
- అదే ఫైల్‌లో స్వీపింగ్ కాంట్రాక్టు గడువు పొడిగింపు
- అధికారుల తీరుపై అనుమానాలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పారిశుధ్య నిర్వహణ ప్రైవేటీకరణకు జీహెచ్ఎంసీ అమితాసక్తి చూపుతోంది. ఈసారి టెండర్ లేకుండా మరో 64.40 కిలోమీటర్ల పరిధిలోని కారిడార్లను ఏజెన్సీలకు అప్పగించేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో ఇప్పటికే ఏజెన్సీల ఆధీనంలో ఉన్న 60.15 కిలోమీటర్ల (ఖైరతాబాద్ జోన్) పరిధిలోని స్వీపింగ్ కాంట్రాక్టు గడువు కూడా పొడిగించాలని భావిస్తున్నారు. దీనికి సంబంధించిన ఫైల్ వేగంగా కదులుతోంది. చార్మినార్ జోన్ పరిధిలో మరో 13 కిలోమీటర్ల స్ట్రెచ్‌ల పారిశుధ్య నిర్వహణను ఏజెన్సీలు నిర్వహిస్తున్నాయి. పర్యాటకప్రాంతాలు, వీవీఐపీ/వీఐపీలు, వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే రోడ్ల పారిశుధ్య నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు గతంలో అధికారులు అప్పగించారు. ఒప్పంద కాలవ్యవధి ముగియగా పొడిగించిన గడువు నవంబరు 30తో ముగియనుంది. రెన్యూవల్ లేదా కొత్త ఏజెన్సీ ఎంపికకు చర్యలు తీసుకోవాలని కేంద్ర కార్యాలయం నుంచి ఖైరతాబాద్ జోన్‌కు పంపిన ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. కాగా.. అదే ఫైల్‌లో నూతన రహదారుల అప్పగింతకు సంబంధించి.. కారిడార్ల వారీగా ఏజెన్సీల పేర్లూ ఉండడం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటి వరకు సంబంధిత టెండర్ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం గమనార్హం. కొత్తగా ప్రతిపాదించిన స్ట్రెచ్‌ల పారిశుధ్య నిర్వహణకు ఏజెన్సీల ఎంపిక కోసం టెండర్ పిలుస్తామని పారిశుధ్య నిర్వహణ విభాగం వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఏజెన్సీల పరిధిలోని కారిడార్లకు సంబంధించి రెన్యూవల్ చేయాలా..? అన్నింటికి కలిపి బిడ్‌లు ఆహ్వానించాలా..? అన్నది చర్చిస్తున్నట్టు పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాలు, గ్రేటర్‌లోని పలు ప్రధాన రహదారుల్లో 24 గంటలూ స్వీపింగ్ జరిగేలా మెక్‌లిన్, ఇక్సోరా కంపెనీలకు బాధ్యత అప్పగించారు. 73 కిలోమీటర్ల మేర రహదారుల్లో మూడు షిఫ్టులుగా కార్మికులు స్వీపింగ్ చేస్తున్నారు. సాధారణంగా రోజుకోమారు రహదారులను ఊడుస్తారు. దేశ, విదేశీ సందర్శకులు రానున్న దృష్ట్యా పర్యాటక ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని, వీవీఐపీలు, వీఐపీలు రాకపోకలు సాగించే మార్గాల్లో చెత్తా చెదారం కనిపించవద్దని 24 గంటల స్వీపింగ్‌కు ప్రైవేట్ సంస్థల ద్వారా శ్రీకారం చుట్టారు. ఇందుకుగాను కిలోమీటర్‌కు సగటున నెలకు రూ.3.12 లక్షలు ఖర్చు చేస్తున్నారు. జీహెచ్ఎంసీ కార్మికులు చేస్తున్న స్వీపింగ్‌కు నెలకు అయ్యే వ్యయం రూ.40 వేలతో పోలిస్తే ఇది ఎనిమిది రెట్లు అధికం. మరో 64 కిలోమీటర్లు ప్రైవేటుకు అప్పగించనున్న నేపథ్యంలో సంస్థపై నెలకు రూ.2 కోట్ల చొప్పున ఏటా రూ.24 కోట్ల ఆర్థిక భారం పడనుంది. గతంలోనే అప్పగించిన రోడ్లకు ప్రస్తుతం ఏటా రూ.22.46 కోట్లు చెల్లిస్తున్నారు. ఇక నుంచి ఈ మొత్తం రూ.47 కోట్లకు పెరగనుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న సంస్థకు ఇది అదనపు భారమే.

# బీఆర్ఎస్ నేతల దీక్షా దివస్ ర్యాలీ



హైదరాబాద్ : 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టిన సందర్భంగా నేడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమాలు జరిపిన విషయం తెలిసిందే. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు దీక్ష దివస్ పేరుతో సభలు, సమావేశాలు జరిపారు. అలాగే నేటి సాయంత్రం బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ , కవిత , తలసాని శ్రీనివాస్ యాదవ్ తోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దీక్ష దివస్ ర్యాలీ చేపట్టారు. హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నుంచి తెలంగాణ భవన్ వరకు ఈ పాదయాత్ర ర్యాలీ సాగింది. ఎమ్మెల్సీ కవిత కేడర్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో కార్యకర్తల డ్యాన్స్ లు ఆకట్టుకున్నాయి. భవన్ లో ఉద్యమఘట్టాలను తెలిపే ఫొటోలను ఎగ్జిబిషన్ కి ఉంచారు. కాగా శుక్రవారం దీక్షా దివాస్ సందర్భంగా కరీంనగర్‌లోని అల్గునూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ దీక్ష స్ఫూర్తిగా మళ్లీ ఒకసారి సంకల్పం తీసుకొని, కాంగ్రెస్ పార్టీ మీద పోరాటం చేయాలి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ ఆ పార్టీ మీద పోరాటం చేయాలని, ప్రతి వేదికలో తెలంగాణ పక్షాన పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.





# మిస్ ఆసియా గ్లోబెల్

# తమన్నా భరత్

**మిస్ ఆసియా గ్లోబల్ 2024 గ్రాండ్ ఫినాలే నవంబర్ 21, 2024న కేరళలోని కొచ్చిలో జరిగింది. అర్జెంటీనా, బెల్జియం, బ్రెజిల్, చిలీ, చెక్ రిపబ్లిక్, ఇథియోపియా, ఫ్రాన్స్, గినియా, ఇండోనేషియా, రష్యా, జపాన్, మారిషస్, మెక్సికో, మంగోలియా, ఫిలిప్పీన్స్, పోర్చుగల్, సెర్బియా, స్లోవేకియా, దక్షిణాఫ్రికా, శ్రీలంకతో సహా 20కి పైగా దేశాల నుండి పోటీదారులు ఈ ప్రతిష్టాత్మక పోటీలో ఉక్రెయిన్, యుఎస్ఏ మరియు జాంబియా పాల్గొన్నాయి. అయితే భారత్కు చెందిన 19 ఏళ్ల తమన్నా భారత్ ఈ టైటిల్ను కైవసం చేసుకుంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**




మిస్ ఆసియా గ్లోబెల్ తమన్నా భరత్ ఎస్ఏజె గ్రూప్ హోటల్స్ & రిసార్ట్ మరియు అల్కాజర్ వాచెస్ భారతదేశానికి చెందిన తమన్నా భారత్ను మిస్ ఆసియా గ్లోబల్ 2024 టైటిల్ విజేతగా సగర్వంగా ప్రకటించాయి, చెక్ రిపబ్లిక్కు చెందిన తెరెజా జకోవా మొదటి రన్నరప్గా, ఫిలిప్పీన్స్కు చెందిన క్రిస్టీన్ గ్లోరీ బల్బోవా రెండవ రన్నర్– పోర్చుగల్కు చెందిన విటోరియా గేల్ అమోరిమ్ పెడ్రో డా సిల్వా మూడో రన్నరప్గా నిలిచారు. మిస్ ఆసియా గ్లోబల్ 6వ ఎడిషన్ నవంబర్ 21 న కొచ్చిలోని గోకులం కన్వెన్షన్ సెంటర్లో జరిగింది . ఈవెంట్ ప్రొడక్షన్లో వారి నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన పెగాసస్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, డాక్టర్ అజిత్ రవి యొక్క దూరదృష్టితో కూడిన నాయకత్వంలో అసాధారణమైన మరియు మరపురాని ఈవెంట్ను నిర్వహించింది. శ్రేష్ఠత పట్ల దృఢమైన అంకితభావంతో మరియు వివరాలపై నిశిత శ్రద్ధతో, పెగాసస్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పరిశ్రమలో ఎందుకు గౌరవించబడ్డారో మరోసారి ప్రదర్శించారు.

ఆవిష్కరణ మరియు నాణ్యత డాక్టర్ అజిత్ రవి నిబద్ధతతో మార్గనిర్దేశం చేయబడిన బృందం అంచనాలను మించిన ఈవెంట్ను అందించింది మరియు పాల్గొన్న వారందరికీ శాశ్వతమైన ముద్ర వేసింది. మిస్ ఆసియా 2024 టైటిల్ను జీ గ్రూప్ ఆఫ్ హోటల్స్ & రిసార్ట్స్ యొక్క జవీణ సాజన్ వర్గీస్ విజేతకు అందించారు. మొదటి రన్నరప్గా ఆ్యాజీ గ్రూప్ యొక్క జజూా అయిన మినీ సజన్, రెండవ రన్నరప్గా మాజీ మిస్ ఆసియా 2015 కనికా కపూర్ కిరీటాన్ని గెలుచుకున్నారు. పరక్కత్ జ్యువెల్స్ వీణ, ప్రీతి పరక్కత్ మూడవ రన్నరప్గా నిలిచారు.

## న్యాయ నిర్ణేతలు

మిస్ ఆసియా గ్లోబల్ పోటీ వ్యవస్థాపకుడు మరియు పెగాసస్ ఛైర్మన్ డాక్టర్ అజిత్ రవి అధ్యక్షత వహించిన బహుమతి ప్రకటన మరియు పట్టాభిషేక వేడుకలో ప్రపంచవ్యాప్తంగా 18 మంది పోటీదారులు పాల్గొన్నారు. లారా విటోరియా గామా డి ఒలివేరా ఇ సిల్వా (మోడల్



& పేజెంట్ విజేత, (బ్రెజిల్), డాక్టర్ ఫాంగ్ టో జెంగ్ (జజూా మరియు ఫౌండర్, ఖ= క్లినిక్, మలేషియా), మేఘనా ఆలం (మోడల్ & నటి, బంగ్లాదేశ్), కనికా కపూర్ (మోడల్ & నటి, భారతదేశం) మరియు రీటా మాథెన్ (యజమాని, ప్రో నెయిల్స్ స్టూడియో, రష్యా) జడ్జింగ్ ప్యానెల్లో ఉన్నారు. ఉపశీర్షిక విజేతలను ప్రముఖ వ్యక్తుల ప్యానెల్ ఎంపిక చేసింది. మిస్ ఆసియా గ్లోబల్ విజేతలకు బహుకరించిన అద్భుతమైన బంగారు కిరీటాన్ని పరక్కత్ జ్యువెలర్స్కు చెందిన ప్రీతి పరక్కత్ రూపొందించారు. ఉపశీర్షికలు మిస్ ఆసియా గ్లోబల్ సాలిడారిటీ – భారతదేశంమిస్ ఆసియా గ్లోబల్ ఫ్యాషన్వా – ఇండోనేషియామిస్ ఆసియా గ్లోబల్ టాలెంట్ – జపాన్మిస్ ఆసియా గ్లోబల్ సెన్సేషనల్ – ఇండోనేషియామిస్ ఆసియా గ్లోబల్ డిలిజెంట్ – ఫిలిప్పీన్స్మిస్ ఆసియా గ్లోబల్ ఇన్స్పైరింగ్ – పోర్చుగల్మిస్ ఆసియా గ్లోబల్ వివాసియస్ – పోర్చుగల్మిస్ ఆసియా గ్లోబల్ షైనింగ్ స్టార్ – ఇజ్రాయెల్మిస్ ఆసియా గ్లోబల్ రాంప్ వాక్ – చెక్ రిపబ్లిక్మిస్ ఆసియా గ్లోబల్ ఆరాధ్య – తైవాన్మిస్ ఆసియా గ్లోబల్ నేషనల్ కాస్ట్యూమ్ – మలేషియా



## పోటీదారులు



జెస్రిన్ హొస్సేన్ తోమా (బంగ్లాదేశ్),
కార్లెట్ అన్నా బార్బరా (బెల్జియం),
కవానే బ్యూనో (బ్రెజిల్),
తెరెజా జకోవా (చెక్ రిపబ్లిక్),
జేడ్ మోర్క్రెట్ (ఫ్రాన్స్),
తమన్నా భరత్ (భారతదేశం),
రాడెన్ అయు బెల్వా ఎలోరా నూరో ఇర్యాడి (ఇండోనేషియా),
ంచల్ హనా ఐయోఫెడోవ్ (ఇజ్రాయెల్),
మిజుకి కాసే (జపాన్),
వెనెస్సా క్రూజ్ అలోసియస్ క్రూజ్ (మలేషియా),
రోష్నీ ప్రియదర్శి డౌలట్ (మారిషస్),
పాన్ లా యంగ్ (మయన్మార్),
క్రిస్టీన్ గ్లోరీ బాల్బోవా (ఫిలిప్పీన్స్),
విటోరియా గేల్ అమోరిమ్ పెడ్రో డా సిల్వా (పోర్చుగల్),
డారియా ఇయానిచెవా (రష్యా),
మిల్జానాటోవ్ , సోఫియా పావ్లికోవా (స్లోవేకియా)
చిహ–యి (తైవాన్) .

## భాగస్వాములు.

SAజీ గ్రూప్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ మరియు అల్కాజర్ వాచెస్ పెగాసస్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నిర్వహించబడిన మిస్ ఆసియా గ్లోబల్ 2024లో ప్రధాన భాగస్వాములు. మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్, గ్రీన్ మీడియా, పరక్కత్ రిసార్ట్స్, VIBE మరియు DQUE వాచీలు భాగస్వాముల ద్వారా అందించబడ్డాయి. కల్పనా ఇంటర్నేషనల్, FICF, యూనిక్ టైమ్స్, ఐశ్వరియా అడ్వర్టైజ్మెంట్స్, పడిక్కల్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇమేజ్ ఫ్యాక్టరీ, సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ ట్రస్ట్, వీకేవీస్ క్యాటరర్స్, అక్షయ్ ఇంకో JD ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ సహ భాగ స్వాములు. ఈ పోటీని నిర్వహించడం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం దేశంలోని సుసంపన్నమైన మరియు విభిన్నమైన సాంస్కృతిక విలువలను ప్రదర్శించడం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం. PEGASUS GLOBAL PVT LTD తమ పోటీల నుండి విస్తృతంగా గుర్తింపు పొందిన బికినీ రౌండ్ను తొలగించడానికి ఎంచుకున్న ప్రపంచం లోని ఏకైక సంస్థగా గుర్తింపు పొందింది. బదులుగా, వారు ప్రతిభ మరియు వ్యక్తిత్వానికి మూల్యాంకనానికి ప్రధాన ప్రమాణాలుగా ప్రాధాన్యత ఇస్తారు.



## నిబద్ధత - కృషిని ప్రతిబింబించే విజయం

తమన్నా భరత్ విజయం ఆమె నిబద్ధత, కృషి మరియు విజయం పట్ల మక్కువను ప్రతిబింబిస్తుంది. ఈ విజయంతో, ఒక యువతి ఎక్కడి నుండి వచ్చినా తనదైన ముద్ర వేయగలదని మరియు తన కలలను నెరవేర్చుకోగలదని ఆమె చూపించింది. ప్రతిభ, సంకల్పం మిమ్మల్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తాయనడానికి ఈ విజయం నిదర్శనం.ఆమె మద్దతు వ్యవస్థకు క్రెడిట్ ఇవ్వడంఈ ప్రయాణంలో అడుగడుగునా తనకు మార్గనిర్దేశం చేసి, తనకు అండగా నిలిచిన తన కుటుంబం, సలహాదారులు మరియు మద్దతుదారులే తన విజయానికి కారణమని తమన్నా పేర్కొంది. ఒక ఇంటర్వ్యూలో, తమన్నా మహిళా సాధికారత మరియు విద్య కోసం పని చేయాలనే తన అభిరుచిని వ్యక్తం చేసింది, ఈ రంగాలలో తన కలలను సాకారం చేసుకోవడానికి ఈ విజయం ఒక ముఖ్యమైన అడుగు అని వెల్లడించింది.మిస్ ఆసియా గ్లోబల్ టైటిల్ను గెలుచుకోవడానికి ముందు, తమన్నా మిస్ నవీ ముంబై 2024 కిరీటాన్ని క్లెయిమ్ చేసింది మరియు మిస్ క్వీన్ ఆఫ్ ఇండియా 2024లో మొదటి రన్నరప్గా నిలిచింది. ఈ టైటిల్లతో, ఆమె భారతదేశ అందాల పోటీల సర్క్యూట్లో పెరుగుతున్న స్టార్గా ఉద్భవించింది. మిస్ ఆసియా గ్లోబల్లో ఆమె సాధించిన విజయం ఇప్పుడు ఆమె ప్రయాణాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లింది.



## 17 మ్యాచ్‌లలో 100 వికెట్స్.. చరిత్ర సృష్టించిన జయసూర్య!

శ్రీలంక బౌలర్ ప్రభాత్ జయసూర్య చరిత్ర సృష్టించాడు. టెస్టో అత్యంత వేగంగా 100 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. దర్బన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో టోనీ డి జోర్జి వికెట్ తీసిన జయసూర్య.. 100 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. 17 టెస్ట్ మ్యాచ్లలో 100 వికెట్స్ మార్క్ అందుకోవడం విశేషం. 100 టెస్టు వికెట్లు పూర్తి చేసిన నాలుగో శ్రీలంక స్పిన్నర్గా కూడా నిలిచాడు. జయసూర్య టెస్టుల్లో నిలకడగా రాణిస్తున్నాడు. టెస్టో అత్యంత వేగంగా 100 వికెట్లు తీసిన రికార్డు ఇంగ్లండ్కు చెందిన జార్జ్ జార్జ్ ఆల్ఫ్రెడ్ లోమన్ పేరిట ఉంది. 1886లో లోమన్ కేవలం 16 టెస్టోనే 100 వికెట్ల మార్కును అందుకున్నాడు. కేవలం ఒక టెస్ట్ గేమ్ ద్వారా 33 ఏళ్ల ప్రభాత్ జయసూర్య అరుదైన రికార్డు కోల్పోయాడు. టర్నర్, బార్నెస్, గ్రిమ్మెట్, యాసిర్ షా కూడా 17 టెస్టో 100 వికెట్ల మైలురాయిని అందుకున్నారు. ఇక జయసూర్య తరవాత శ్రీలంక తరఫున దిల్రువాన్ పెరీరా 25 మ్యాచ్లలో 100 వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్లో శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 42 పరుగులకే ఆలౌట్ అయింది. మార్కో జన్సెన్ 7 వికెట్లు తీసి లంక పతనాన్ని శాషించాడు. కమిందు మెండిస్ (13), లహీరు కుమార (10 నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోర్ అందుకున్నారు. లంక ఐదుగురు ఆటగాళ్లు డకౌట్ అయ్యారు. అంతకుముందు ప్రొటీస్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 191 పరుగులు చేసింది. అశిత ఫెర్నాండో, లహీరు కుమార తలో 3 వికెట్లు.. విశ్వ ఫెర్నాండో, ప్రభాత్ జయసూర్య చెరో రెండు వికెట్లు తీశారు. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 143/3తో ఆడుతోంది.

# పాక్ వెళ్లేందుకు నిరాకరించిన భారత్



- టీమిండియా లేకుండానే ఛాంపియన్స్ ట్రోఫీ
- సెక్యూరిటీ కారణాల వల్ల అనుమతి ఇవ్వలేమన్న ఎంఈఏ

వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే ఈ టోర్నీ నిర్వహణకు సంబంధించి బీసీసీఐ, పీసీబీ మధ్య వివాదం ముగియడం లేదు. ఇప్పుడు ఐసీసీ రెండు బోర్డుల మధ్య విభేదాలను పరిష్కరించడానికి వర్చువల్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమయంలో టోర్నీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహించాలని ఐసీసీ పాకిస్థాన్పై ఒత్తిడి తెచ్చింది. ఇదిలా ఉంటే, పిసిబి ఇప్పుడు కొత్తగా బ్లాక్ మెయిల్ కు దిగింది. భవిష్యత్తులో ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా ప్రతీకారం తీర్చుకుంటానని, భారతదేశం ముందు కూడా ఇలాంటి డిమాండ్ చేస్తానని పేర్కొంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత భారత్లో రెండు భారీ టోర్నీలు జరగనున్నాయి. మహిళల వన్డే ప్రపంచకప్ వచ్చే ఏడాది భారత్లో జరగనుంది. దీని తర్వాత, పురుషుల టీ20 ప్రపంచకప్కు 2026లో భారత్, శ్రీలంకలో ఆతిథ్యం ఇవ్వనున్నారు. పిసిబి కూడా బిసిసిఐ వైఖరిని అవలంబించవచ్చు. ఒకవేళ ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహించాలని ఒత్తిడి చేస్తే, వచ్చే రెండు ప్రధాన టోర్నమెంట్లకు కూడా అదే డిమాండ్ చేస్తుందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వర్గాలను ఉటంకిస్తూ టెలిగ్రాఫ్ నివేదించింది. భవిష్యత్తులో మహిళల వన్డే ప్రపంచ కప్ కోసం తమ జట్టును భారత్కు పంపబోమని పిసిబి బెదిరించింది. ఇందుకోసం ఐసీసీ హైబ్రిడ్ మోడల్ను కూడా అనుసరించాల్సి ఉంటుంది.భారత్, పాకిస్తాన్ మధ్య వివాదం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్పై ప్రమాద మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఒకవైపు తమ జట్టును సరిహద్దుల్లోకి పంపేందుకు నిరాకరించిన బీసీసీఐ, మరోవైపు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కూడా టోర్నీ మొత్తాన్ని పాకిస్థాన్లోనే నిర్వహించాలనుకుంటున్నట్లు స్పష్టం చేసింది. ఇది కాకుండా, హైబ్రిడ్ మోడల్ను అంగీకరించడానికి కూడా పీసీబీ ససేమీరా అంటుంది. ఈ వర్చువల్ సమావేశానికి ఐసీసీలోని మొత్తం 12 మంది పూర్తి సభ్యులు, ముగ్గురు అసోసియేట్ సభ్యులు హాజరు అయ్యారు. ఐసీసీ ఛైర్మన్తో సహా, ఓటింగ్ సభ్యుల సంఖ్య 16 అవుతుంది. ఈ భేటీలో మూడు అంశాలపై చర్చ జరగవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

పిసిబి హైబ్రిడ్ మోడల్ను తిరస్కరిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ, ఇటీవల హైబ్రిడ్ మోడల్పై చర్చలు తీవ్రమయ్యాయి. హైబ్రిడ్ మోడల్ అమలైతే యూఏఈలో భారత్ మ్యాచ్లు జరుగుతాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. హైబ్రిడ్ మోడల్ను అవలంబించడంపై చాలా ఆశలు ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వడాన్ని పాకిస్తాన్ వదులుకోవాల్సిన అవసరం లేదు. అయితే భారతదేశం భద్రతా ఏర్పాట్ల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. కానీ ఇంకా ఏమీ స్పష్టంగా లేదు, కాబట్టి ఇతర ఎంపికలు కూడా సమావేశంలో పరిగణించబడతాయి. రెండు దేశాల మధ్య నెలకొన్న రాజకీయ పరిస్థితులు, సెక్యూరిటీ కారణాల వల్ల అనుమతి ఇవ్వలేమని బీసీసీఐ తెలిపింది.. తటస్థ వేదికపై నిర్వహించాలని హైబ్రిడ్ పద్ధతిని టీమిండియా ప్రతిపాదించింది. అయితే, భారత్ లేకుండానే ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహిస్తామన్న పాక్ క్రికెట్ బోర్డు తేల్చి చెప్పింది. భారత్-పాక్ల మధ్య మ్యాచ్ ఎప్పుడు జరిగినా అది పాకిస్థాన్లోనే జరగాలనే డిమాండ్ పాకిస్థాన్ నుంచి వినిపిస్తోంది. ఇది కాకుండా, ఫైనల్ను కూడా పాకిస్తాన్లో ఆడాలని పిసిబి డిమాండ్ చేసింది. కానీ సరిహద్దు దాటడానికి భారత జట్టు స్పష్టంగా నిరాకరించినందున, భారత్-పాక్ మ్యాచ్ను పాకిస్తాన్లో నిర్వహించే ఎంపిక రద్దు చేసుకుంది. పాకిస్తాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ హైబ్రిడ్ మోడల్ను అంగీకరించకపోతే, ఐసిసి పాకిస్తాన్ నుండి ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యాన్ని ఉపసంహరించుకోవలసి వస్తుంది. మొత్తం టోర్నమెంట్ పాకిస్తాన్ వెలుపలికి మార్చబడుతుంది. అలాంటి పరిస్థితి తలెత్తితే, శ్రీలంకకు ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమిచ్చే అవకాశం ఇవ్వవచ్చు.

**బీసీసీఐ ఏం చెప్పింది? :** ఛాంపియన్స్ ట్రోఫీ అంశంపై బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా కూడా స్పందించారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహించేందుకు కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇది కాకుం డా ఇతర ఎంపికలు కూడా ఉన్నాయి. మాకు భారత ఆటగాళ్ల భద్రతే ప్రధాన మని, దాని ఆధారంగానే నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి, అన్నీ ఖరారు అయిన తర్వాత తెలియజేస్తామన్నారు.

## విరాట్ కోహ్లీ సెంచరీ చేస్తుంటే.. మా ప్లేయర్స్ ఏం చేశారో

- బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్ శుభారంభం
- మొదటి టెస్టులోనే ఫామ్ అందుకున్న కోహ్లీ
- ఆసీస్ వ్యూహాలపై క్లార్క్ ఆగ్రహం



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024లో భారత్ శుభారంభం చేసింది. బౌలర్లతో పాటు బ్యాటర్లు విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్ సెంచరీలతో చెలరేగారు. సుదీర్ఘ టెస్ట్ సిరీస్లో విరాట్ మొదటి టెస్టులోనే ఫామ్ అందుకోవడంతో.. టీమిండియా ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేశారు. అయితే ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ తమ జట్టు వ్యూహాలపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. విరాట్ పెర్త్ టెస్ట్ ముందు వరకు పెద్దగా రన్స్ చేయలేదని, అతడిపై మరింత ఒత్తిడి తీసుకొచ్చి కట్టడి చేసేందుకు ఆసీస్ ప్రయత్నించి ఉండాల్సిందని క్లార్క్ అన్నాడు. ఇక కోహ్లీని ఆపడం కష్టమే అని తమ జట్టును హెచ్చరించాడు. మైకెల్ క్లార్క్ మాట్లాడుతూ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ చేయడం గొప్ప విషయం, అంతకంటే అత్యుత్తమం మరేదీ ఉండదు. తొలి ఇన్నింగ్స్‌లో ఎక్కువగా పరుగులు చేయని విరాట్ కోహ్లీ రెండో ఇన్నింగ్స్‌లో క్రీజ్లోకి వచ్చే సమయానికి కాస్త ఒత్తిడితోనే ఉన్నాడు. భారత్ జట్టు పరంగా ఆధిపత్యం ప్రదర్శిస్తున్నా.. విరాట్ మాత్రం ఎక్కువగా పరుగులు చేయలేదు. ఆ సమయంలో మరింత ఒత్తిడి తీసుకొచ్చి అతడిని కట్టడి చేసేందుకు ఆస్ట్రేలియా ప్రయత్నించాలి. ఒక్కసారి కోహ్లీ పరుగులు చేయడం ప్రారంభిస్తే.. అతడిని ఆపడం చాలా కష్టం అని అన్నాడు. పెర్త్ టెస్టుకు ముందు విరాట్ చాలా శ్రమించాడు. ఇన్నింగ్స్ ముగిశాక విరాట్ మళ్లీ ఫామ్లోకి వచ్చేశాడు అని అందరూ ప్రశంసించారు. స్టార్ బ్యాటర్లను ఎప్పుడూ తొలి మ్యాచ్లోనే సెంచరీ చేయనివ్వకూడదు. 4, 5 టెస్టులో సెంచరీ చేస్తే పెద్దగా ఏమీ కాదు. మొదటి టెస్టులోనే సెంచరీ చేస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మిగతా టెస్టుల్లో కూడా పరుగులు చేస్తారు. ఇప్పుడు కోహ్లీ ని ఆపేందుకు ఆసీస్ తీవ్రంగా శ్రమించాలి. ఇప్పుడు కోహ్లీ చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు. గత కొన్నేళ్లుగా అత్యుత్తమ బ్యాటర్గా ఉండేందుకు కారణం అదే. ఒక్కసారి పరుగులు చేయడం మొదలు పెడితే.. ఆపడు అని మైకెల్ క్లార్క్ చెప్పుకొచ్చాడు. గత టెస్టుల్లో విరాట్ పెద్దగా పరుగులు చేయని విషయం తెలిసిందే.

## ఆర్జనలో టాప్ ప్లేయర్.. విరాట్‌ని అధిగమించిన రిషభ్ పంత్



ఐపీఎల్ మెగా వేలం భారత క్రికెటర్లకు అదృష్టం తీసుకొచ్చింది. స్టార్ ప్లేయర్లకు కాసుల వర్షం కురిపించింది. మెగా లీగ్ చరిత్రలోనే అత్యంత భారీమొత్తం దక్కించుకున్న క్రికెటర్గా రిషభ్ పంత్ రికార్డు సృష్టించాడు. మెగా వేలంలో లఖ్నవూ సూపర్జెయింట్స్ రూ. 27 కోట్లను వెచ్చించింది. ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్కు రూ. 26.75 కోట్లు దక్కాయి. ఐపీఎల్ వేలంలో పంత్ రూ. 27 కోట్లను సొంతం చేసుకోవడంతో ఓ విషయంలో విరాట్ కోహ్లీని అధిగమించాడు. ఇన్నాళ్లూ సంపాదనలో అగ్రస్థానంలో నిలిచిన విరాట్ను పంత్ వెనక్కి నెట్టాడు.

ఐపీఎల్ వేలంతోపాటు బీసీసీఐ కాంట్రాక్ట్ ద్వారా రిషభ్ పంత్ క్రికెట్ ద్వారా ఆదాయం రూ.32 కోట్లకు చేరనుంది. ఐపీఎల్లో శాలరీ రూ.27 కోట్లు కాగా.. బీసీసీఐ కాంట్రాక్ట్తో అతడికి రూ.5 కోట్లు రానున్నాయి. ప్రస్తుతం పంత్ కేటగిరీ ప్లేయర్. ఈ రెండింటితో అత్యధిక ఆదాయం పొందే భారత క్రికెటర్గా పంత్ అవతరించాడు.

విరాట్ కోహ్లీకి ఐపీఎల్లో రూ.21 కోట్లు దక్కనున్నాయి. కోహ్లీని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రిటైన్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్తో విరాట్కు రూ.7 కోట్లు వస్తాయి. ఎందుకంటే విరాట్ + కేటగిరీ ప్లేయర్. మొత్తం రూ.28 కోట్లతో రెండో స్థానంలో నిలిచాడు.

శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్ వేలంలో రూ. 26.75 కోట్లు దక్కించుకున్నాడు. పంజాబ్ కింగ్స్ తీసుకుంది. కానీ, బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి అతడిని గతేడాది తప్పించిన సంగతి తెలిసిందే. ఒకవేళ అతడు ఉండుంటే.. కనీసం రూ.5 కోట్లను అందుకొన్నా విరాట్ కంటే ముందుండేవాడు.

అప్పుడు పంత్తో పోటీలో నిలిచేవాడు. మళ్లీ జాతీయ జట్టులోకి వస్తే వచ్చే ఏడాది కాంట్రాక్ట్ సొంతం చేసుకొనే అవకాశం లేకపోలేదు.

## కోహ్లీ ఆర్సీబీ కెప్టెన్.. ఏబీ డివిలియర్స్ క్లారిటీ!



ఐపీఎల్ మెగా వేలంతో జట్లన్నీ తమ అస్త్రాలను సిద్ధం చేసుకున్నాయి. వచ్చే ఏడాది మార్చి నుంచి మే వరకు ఐపీఎల్ 2025 సీజన్ జరగనుంది. అయితే, కొన్ని జట్లకు కెప్టెన్సీ సమస్య ఉంది. అందులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. ఫ్యాన్బేస్ పరంగా భారీ ఆదరణ కలిగిన ఆర్సీబీని గత ఏడాది వరకు ఫాఫ్ డుప్లెసిస్ నడిపించాడు. అతడిని రిటైన్ చేసుకోకపోవడంతోపాటు మెగా వేలంలోను బెంగళూరు తీసుకోలేదు. సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ మరోసారి ఆ జట్టు బాధ్యతలను చేపట్టాలని అభిమానుల నుంచి డిమాండ్లు వస్తున్నాయి. అతడు మాత్రం ఇంకా ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఈక్రమంలో ఆర్సీబీ మాజీ ఆటగాడు, విరాట్ కోహ్లీకి ఆప్తుడు ఏబీ డివిలియర్స్ కూడా ఆ జట్టు ఫ్రాంచైజీ కెప్టెన్సీపై స్పందించాడు. విరాట్ కోహ్లీనే జట్టు పగ్గాలను తీసుకుంటాడని వ్యాఖ్యానించాడు.

విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, ఇప్పుడున్న స్క్వాడ్లో విరాట్ మాత్రమే కెప్టెన్గా చేయగల సత్తా ఉన్న క్రికెటర్. ఐపీఎల్ మెగా వేలంలో ఆర్సీబీ మంచి జట్టునే తీసుకుంది. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్వుడ్ ఉన్నారు. లుంగి ఎంగిడి మంచి బౌలరే. స్లో బంతులతో ప్రత్యర్థిని కట్టడి చేయగలడు. ఇప్పుడు మంచి ఫామ్తో పాటు ఫిట్గా ఉన్నాడు. కానీ, స్పిన్ విభాగంలోనే ఆర్సీబీ కాస్త వెనకబడినట్లు అనిపించింది. రవిచంద్రన్ అశ్విన్ను మిస్ అయ్యాం. సీఎస్కే అతడిని తీసుకుంది. అయితే, మళ్లీ యెల్లో జెర్సీలో అశ్విన్ను చూడబోతుండటం ఆనందంగానూ ఉంది. అయినప్పటికీ ఆర్సీబీ స్క్వాడ్ బ్యాలెన్స్డ్‌గానే ఉంది. మ్యాచ్ విన్నింగ్స్పిన్నర్ లేని లోటును అధిగమిస్తుందని భావిస్తున్నా. చిన్నస్వామి స్టేడియంలో రాణించేందుకు ప్రతి ఆటగాడూ శ్రమించాలి అని ఏబీడీ తెలిపాడు.

ఆ ఆప్షన్ కూడా ఉంటే..

ఆర్సీబీకి సరైన స్పిన్నర్ లేని లోటు తీరాలంటే ఐపీఎల్ కమిటీ ట్రాన్స్ఫర్ విండోను తెరవాలి. భవిష్యత్తులోనైనా తీసుకొస్తుందని భావిస్తున్నా. టోర్నీ మధ్యలోనైనా నిబంధనను అమలు చేస్తే ఆర్సీబీకి కాస్త బెనిఫిట్గా మారుతుంది. అప్పుడు అదనంగా స్పిన్నర్ను జట్టులోకి తీసుకొనే వెసులుబాటు కలుగుతుంది. కనీసం అన్సోల్డ్ జాబితాలో ఉన్న ప్లేయర్లను తీసుకొనేందుకు అవకాశం ఇచ్చినా బాగుంటుంది. తప్పకుండా దీనిపై ఆలోచన చేస్తారని అనుకుంటున్నా అని ఆర్సీబీ మాజీ ప్లేయర్ వ్యాఖ్యానించాడు.

## స్మృతీ మంధానతో రిలేషన్.. తొలిసారి స్పందించిన బాయ్ ఫ్రెండ్..



మహిళా క్రికెటర్ స్మృతీ మంధానకు ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. ఆమె ఆటతో పాటు ఆమెను కూడా ఎంతోమంది అభిమానిస్తుంటారు. జులైలో స్మృతీ 27వ పుట్టినరోజు సందర్భంగా తన బాయ్ఫ్రెండ్ను పరిచయం చేశారు. వారి రిలేషన్కు ఐదేళ్లు పూర్తయిందంటూ బాయ్ ఫ్రెండ్ పలాష్ ముచ్చల్తో కలిసి ఉన్న ఫొటోలను ఇన్స్టాలో షేర్ చేశారు. తాజాగా పలాష్ తొలిసారి వారి రిలేషన్ గురించి మాట్లాడారు.

వీరిద్దరూ బహిరంగంగా ఒకరి గురించి ఒకరు ఇప్పటివరకు ఎక్కడా మాట్లాడలేదు. మొదటిసారి స్మృతీని ఉద్దేశించి పలాష్ ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. వారి రిలేషన్ను ఇప్పటివరకు బహిర్గతం చేయకపోవడానికి గల కారణాన్ని వివరించారు. నాకు బిడియం ఎక్కువ. ఈవెంట్లలో, పార్టీల్లో ఫొటోలు దిగే సమయంలోనూ చాలా సిగ్గుపడతాను. స్మృతీ బాయ్ఫ్రెండ్ని అయినందుకు నేనెంతో గర్వపడుతున్నా. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలు గోప్యంగా ఉంచడానికి ఇష్టపడతాను. అందుకే ఇన్ని రోజులు దీని గురించి మాట్లాడలేదు. మహిళల ప్రీమియర్ లీగ్ సమయంలో నేను ఆమెతో మైదానంలో ఉన్నప్పుడు కెమెరాను చూడలేదు. ఒకవేళ కెమెరా మమ్మల్ని చిత్రీకరిస్తుందని చూసి ఉంటే వెంటనే నేను అక్కడినుంచి వెళ్లిపోయేవాడిని. కానీ, ఇప్పుడు మా బంధం గురించి అందరికీ తెలిసిపోయింది. నేను ఏ కార్యక్రమాలకు వెళ్లినా ప్రజలంతా ఆర్సీబీ, ఆర్సీబీ అని కేరింతలు కొడుతున్నారు అని చెప్పారు. మ్యూజిక్ కంపోజర్గా పలాష్ అందరికీ సుపరిచితమే. పేద పిల్లలకు నిధులు కేటాయించడం కోసం భారత్తో పాటు విదేశాల్లోనూ పలు స్టేజ్షోలు నిర్వహించారు.

ఈ ఏడాది మే నెలలో పలాష్ పుట్టినరోజు సందర్భంగా స్మృతీ మంధాన అతడితో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అతడి చేతిపై 18 అనే టాటూ చూసి వీరిద్దరూ ప్రేమలో ఉన్నారనే వార్తలు మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్ది రోజులకే స్మృతి వీరి రిలేషన్ను బయటపెట్టింది.

## లైవ్ మ్యాచ్‌లో మరణించిన భారత క్రికెటర్

ఇమ్రాన్ సికందర్ పటేల్ అనే ఆటగాడు మైదానంలోనే మరణించాడు



మహారాష్ట్రలో జరిగిన సంఘటన ఇప్పుడు క్రికెట్ ప్రేమికులను విషాదంలో ముంచేసింది. ఛత్రపతి శంభాజీ నగర్ జిల్లాలో జరుగుతున్న మ్యాచ్లో ఇమ్రాన్ సికందర్ పటేల్ అనే స్థానిక ఆటగాడు మైదానంలోనే మరణించాడు. ఈ ఘటన క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. సమాచారం మేరకు 35 ఏళ్ల ఇమ్రాన్ స్థానిక టోర్నమెంట్లో పాల్గొంటున్నాడు. గరవాడే క్రికెట్ స్టేడియంలో లక్కీ బిల్డర్స్ అండ్ డెవలపర్స్, యంగ్ ఎలెవన్ మధ్య ఈ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో లక్కీ బిల్డర్స్కు ఇమ్రాన్ కెప్టెన్గా ఉన్నాడు. లక్కీ బిల్డర్స్ తరఫున ఆడుతున్న ఇమ్రాన్ పటేల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను మ్యాచ్ ఆరో ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టాడు. ఆ తర్వాత అతను అకస్మాత్తుగా అస్వస్థకు లోనయ్యాడు. ఆ తర్వాత 7వ ఓవర్ ప్రారంభానికి ముందు మెడ, చేయిలో నొప్పి రావడంతో అంపైర్కు ఫిర్యాదు చేశాడు. అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో.. మైదానంలో ఉన్న అంపైర్లు వెంటనే ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. దాంతో, ఇమ్రాన్ మైదానం నుండి బయటకు వెళ్లడం ప్రారంభించాడు. అయితే అతను బౌండరీకి చేరుకున్న వెంటనే ఒక్కసారిగా పడిపోయాడు. ఇది చూసిన ఆటగాళ్లు, మ్యాచ్ అధికారులంతా ఆందోళనకు గురయ్యారు. వీలైనంత త్వరగా ఇమ్రాన్ను ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించినా అతడి ప్రాణాలను కాపాడలేకపోయారు. ఇమ్రాన్ ను ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ అతడు చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. దింతో ఆటగాళ్లందరూ విషాదంలో మునిగిపోయారు. 35 ఏళ్ల ఇమ్రాన్కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనతో భార్య, తల్లితో సహా కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. ఇమ్రాన్ మృతితో స్థానిక ఆటగాళ్లు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘటనను వారు నమ్మలేకపోతున్నారు. ఇమ్రాన్ స్థానిక క్రికెట్లో బాగా ఫేమస్.

## ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్.. గుకేశ్ - లిరెన్ గేమ్ డ్రా



సింగపూర్: ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్లో భారత ఆటగాడు గుకేశ్, చైనాకు చెందిన డింగ్ లిరెన్ మధ్య శుక్రవారం జరిగిన గేమ్ డ్రాగా ముగిసింది. దీంతో 14 రౌండ్ల గేమ్లో ప్రస్తుతం ఈ ఇద్దరు ఆటగాళ్లు చెరో రెండు పాయింట్లతో సమంగా నిలిచారు. వీరి మధ్య శనివారం ఐదో గేమ్ జరగనుంది. తొలి గేమ్లో ఓటమి పాలైన గుకేశ్.. రెండో గేమ్ను డ్రాగా ముగించాడు. రెండు రౌండ్లు ముగిసే సరికి 0.5-1.5తో వెనుకబడ్డాడు. బుధవారం మూడో గేమ్లో అమోఘమైన ఆధిపత్యం సాధించాడు. 14 రౌండ్లలో ఎవరైతే ముందుగా 7.5 పాయింట్లు సాధిస్తారో వారు విజేతగా నిలుస్తారు.

# చైతూ మ్యారేజ్.. ఫుల్ సెన్సేషనల్



నాగచైతన్య, శోభితల వివాహం డిసెంబర్4న అన్నపూర్ణస్టూడియో వేదికగా జరగనుంది. ఏయన్నార్ విగ్రహం సాక్షిగా ఒక్కటయ్యే ఈ జంట.. గురువారం నుంచి పెళ్ళితంతు మొదలుపెట్టింది. పెళ్లిలో అతి ముఖ్యమైన మొదటి ఘట్టం హాల్దీ వేడుకను ఇరు ఫ్యామిలీలు పూర్తి చేసుకున్నారు. ఇరు కుటుంబాల సమక్షంలో కాబోయే వధూవరులకు ఒకే చోట మంగళ స్నానాలు చేయించారు. సాధారణంగా పెళ్లి కొడుకు, పెళ్లి కూతురుకు మంగళ స్నానాలు వేరు వేరుగా చేయిస్తారు. కానీ నాగ చైతన్య, శోభితలకు మాత్రం మంగళ స్థానాలు ఒకే చోట, ఒకే రోజు చేయించడం విశేషం. ఇది వారి సాంప్రదాయామా లేదంటే పెళ్లి తంతు స్ట్రీమింగ్ రైట్స్ ఓటీటీ వారికి ఇచ్చారు కనుక షూటింగ్‌కి అనుకూలంగా ఉంటుందని, సినిమాటిక్‌గా ఉంటుందని భావిస్తున్నారా అంటూ కొందరు నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రక్రియతో శోభిత, నాగ చైతన్యల పెళ్లి తంతు మొదలైందని మంగళ స్నానాల వీడియోలు, ఫోటోలు షేర్ చేయడం ద్వారా క్లారిటీ ఇచ్చారు. పెళ్లికి ఇంకా సమయం ఉండగానే మంగళ స్నానాలు పూర్తి చేయడంతో.. రాబోయే రోజుల్లో ఏదో ఒక ప్రత్యేక కార్యక్రమం రూపంలో పెళ్లి తంతు జరుగుతూనే ఉంటుంది. హిందూ బ్రాహ్మణ ఆచారాల ప్రకారం ఈ పెళ్లి వేడుక జరుగుతుంది. పెళ్లికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు బయటకు రాకుండా జాగ్రత్త పడాలని భావించినప్ప టికీ మంగళ స్నానాలకు సంబంధించిన ఫోటోలు అప్పుడే బయటకు వచ్చాయి. ముందు ముందు పెళ్లి తంతు ఫోటోలు, వీడియోలు లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఫోటోలు మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉన్నాయి.

# సుదీప్ యాక్షన్ థ్రిల్లర్ "మ్యాక్స్"



కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ మూవీ "మ్యాక్స్". వరలక్ష్మీ శరత్ కుమార్, సునీల్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ బ్యానర్స్ పై కలైపులి ఎస్ థాను నిర్మించారు. విజయ్ కార్తికేయా దర్శకత్వం వహించారు. మ్యాక్స్ చిత్రం తెలుగులో డిసెంబర్ 25న థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది."మ్యాక్స్" చిత్రంలో అర్జున్ మహాక్షయ్ అనే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కిచ్చా సుదీప్ కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. తెలుగులో మ్యాక్స్ సినిమాపై హై ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.


# ప్రియదర్శి క్రైమ్‌థ్రిల్లర్ 'నారదన్'

## 'నారదన్'స్టార్ట్ స్ట్రీమింగ్... ఎందులోఅంటే?




ఈ వీక్ ఆహాలో రెండు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ ఓటీటీ లవర్స్ కోసం స్ట్రీమింగ్ కు వచ్చాయి. టాలెంటెడ్ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి' నిన్నటి నుంచి (నవంబర్ 28) స్ట్రీమింగ్ అవుతుండగా..నవంబర్ 29నుంచి మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ "నారదన్" స్ట్రీమింగ్ కు వచ్చేసింది. "తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి" చిత్రంలో నిరంజన అనూప్, మణికందన్ ఆర్. ఆచారి ఇతర కీలక పాత్రలు పోషించారు. నారాయణ చెన్నా దర్శకత్వం వహించారు. బ్యాంక్ దోపిడీ నేపథ్యంలో సాగే ఈ మూవీలో ప్రియదర్శి పర్ ఫార్మెన్స్ ప్రేక్షకులని ఆకట్టుకుంటోంది. ఓ మంచి క్రైమ్ థ్రిల్లర్ చూడాలనుకునేవారికి ఆహాలో తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి మంచి ఆప్షన్ గా చెప్పుకోవచ్చు. ఇక మలయాళ స్టార్ టోవినో థామస్ లీడ్ రోల్ లో నటించిన చిత్రం "నారదన్" నేటి నుంచి ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది.


# సమంత తండ్రి మృతి



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది సమంత ఇప్పటికే ఎన్నో సమస్యలతో సతమతమవుతుండగా.. ఇప్పుడు మరో విషాదం ఆమెను చుట్టుముట్టింది. ఆమె తండ్రి జోసెఫ్ ప్రభు మృతి చెందారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన ఇన్స్టాలో పోస్ట్ చేశారు. "నాన్నను ఇక కలవలేను" అంటూ పేర్కొంటూ హార్ట్ బ్రేకింగ్ ఏమోజీ ని షేర్ చేసి ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఇక సమంతకు సానుభూతి తెలియజేస్తూ అభిమానులు సెలబ్రిటీలు పోస్టులు పెడుతున్నారు. నాన్న లేరు... సమంత ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆమె త్రండి జోసెఫ్ ప్రభు కన్నుమూసినట్టుగా తెలుస్తోంది. ఇక సమంత కూడా తన ఇన్‌స్టా వేదికగా ఇదే విషయాన్ని తెలిసయజేసింది. బ్రోకెన్ హార్ట్ ఎమోజీతో.. అంటిల్ విల్ మీట్ ఎగైన్ డాడ్ అంటూ%ౌ% స్టేటస్‌ను పోస్ట్ చేసింది. ఇక మీడియాకు ఎప్పుడూ దూరంగా ఉండే సమంత ఫాదర్ జోసెఫ్%ౌ% సమంత విడాలకులు తీసుకున్న టైంలో మాత్రం మీడియాతో మాట్లాడారు. కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేశారు. ఇక జోసెఫ్ ప్రభును తన కూతురిని అమితంగా ప్రేమిస్తుంటారు. ఆమె కోరుకున్న రంగంలో రాణించేందుకు చాలా సపోర్ట్ చేశారు. ఇదే విషయాన్ని గతంలో సమంత చాలా ఇంటర్వ్యూలో చెప్పారు. సమంత తన తండ్రి మరణించినట్టు ఇన్‌స్టాగ్రామ్ లో అధికారికంగా వెల్లడించింది. కానీ ఆయన ఏ కారణాల చేత మరణించారు అనే విషయాన్ని మాత్రం తెలియజేయలేదు. ఈ విషయం తెలుసుకున్న సమంత అభిమానులు.. సమంతకు ధైర్యం చెబుతున్నారు. ఇలాంటి కష్ట సమయంలో మరింత ధైర్యంగా ఉండాలని ఆమెకు సలహా ఇస్తున్నారు. ఏది ఏమైనా సమంత తండ్రి మరణించడంతో ఉన్న తోడు కూడా కోల్పోయింది అంటూ అభిమానులు ఎమోషనల్ అవుతున్నారు.

# నందమూరి మోక్షజ్ఞ చరిష్మాటిక్ లుక్

విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు మనవడు, అగ్రహీరో–పొలిటీషియన్ నందమూరి బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ, రీసెంట్ బ్లాక్‌బస్టర్ హనుమాన్ డైరెక్టర్ క్రియేటివ్ జెమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించే క్రేజీ ప్రాజెక్ట్‌తో అరంగేట్రం చేయబోతున్నారు. మోక్షజ్ఞ తొలి చిత్రం ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో భాగం అవుతుంది. మెమరబుల్ పెర్ఫార్మెన్స్ తో అలరించడానికి మోక్షజ్ఞ నటన, ఫైట్లు, డ్యాన్స్‌లలో ఇంటెన్స్ ట్రైనింగ్ పొందారు. మోడరన్, స్టైలిష్ లుక్‌లో అద్దంలోకి చూస్తున్న మోక్షజ్ఞ కొత్త స్టిల్ విడుదలైంది. ఈ స్టిల్ అతని నేచురల్ చరిష్మా, కాన్ఫిడెన్స్ ని ప్రజెంట్ చేస్తోంది. పర్ఫెక్ట్ స్టైల్ చేసిన హెయిర్, గడ్డంతో, చెక్ షర్ట్ ధరించి అద్భుతంగా కనిపించారు. అతని స్లీక్ ఎప్పిరియన్స్ తెలుగు చిత్ర పరిశ్రమలో కాబోయే ప్రామిసింగ్ స్టార్‌ని సూచిస్తుంది.



# ఆసక్తికరంగా 'విడముయార్చి'



'విడముయార్చి' అజిత్ కుమార్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ టీజర్ ఆసక్తికరంగా ఉంది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్ నిర్మిస్తున్న ఈ సినిమా 2025 పొంగల్ సందర్భంగా విడుదల కానుంది. అజిత్ కుమార్‌తో మరోసారి త్రిషాక్రిష్ణన్ జత కడుతున్న ఈ మూవీలో ఇతర కీలక పాత్రల్లో సీనియర్ యాక్టర్ అర్జున్, హీరోయిన్ రెజీనా కసాండ్రా నటిస్తున్నారు. అలాగే యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచంద్రన్ బాణీలు అందిస్తున్నారు.

# ఇండస్ట్రీలో అమీర్‌కి సల్మాన్ సపోర్ట్..?

బాలీవుడ్ కా భాయ్ సల్మాన్‌ఖాన్ అభిమానులతో పాటు హేటర్స్ కూడా ఎక్కువే. కానీ, భాయ్ హేటర్స్‌ని మాత్రం పట్టించుకోకుండా కొన్ని దశాబ్దాల నుండి బాలీవుడ్‌లో స్టార్ హీరోగా కొనసాగుతున్నారు. ఆయనకు సహచర నటీనటులతో కూడా చాలా మంచి సంబంధాలు కొనసాగిస్తారు. మరికొందరు నటులు ఆయనపై తీవ్ర ఆరోపణలు చేసిన సల్మాన్ పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించరు. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే... 2016 డిసెంబర్23న అమీర్‌ఖాన్ నటించిన 'దంగల్' చిత్రం టైటిల్ గురించి. ఇంతకీ అమీర్‌ఖాన్‌కి ఆ చిత్ర టైటిల్ ఎలా వచ్చిందో ఇటీవలె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. దంగల్ చిత్ర టైటిల్ కోసం సల్మాన్‌ఖాన్ ఆయనకు చాలా సపోర్ట్ ఇచ్చారని అన్నారు. అసలు ఈ టైటిల్ దొరకడానికి కారణమే ఆయన అని అన్నారు.



దంగల్ చిత్ర దర్శకుడు నితీష్ తివారి కథ రాసుకున్నప్పుడే సినిమా టైటిల్ కూడా దంగల్ అని రాసుకున్నారు. దీంతో అమీర్‌ఖాన్ ఆ టైటిల్ రైట్స్ కోసం సెర్చ్ చేయగా.. ఆ టైటిల్ రైట్స్ పునీత్ ఇస్సార్ వద్ద ఉన్నట్లు తెలిసింది. పునీత్ ఇస్సార్ మనందరికీ పరిచయం ఉన్న వ్యక్తే టాలీవుడ్‌లో కూడా అనేక చిత్రాల్లో ప్రతినాయ కుడి పాత్రలో కనిపించారు ఆయన. దాంతో ఆయనకు పునీత్‌తో పెద్దగా పరిచయం లేకపోవడంతో సల్మాన్‌కు కాల్ చేసి అమీర్‌ఖాన్ నాకు ఆ టైటిల్ ఎలాగైనా కావాలని పునీత్‌తో నాకు పెద్దగా పరిచయం లేదని మీరే నాక టైటిల్ విషయం హెల్ప్ చేయాలని అడిగారు. దీంతో సల్మాన్‌ఖాన్ వెంటనే పునీత్‌కి కాల్ చేసి దంగల్ టైటిల్ గురించి అడిగి ఓసారి పేనీత్‌ని అమీర్‌ఖాన్‌ని కలిపించి టైటిల్ అమీర్‌ఖాన్‌కి ఇప్పించడం జరిగింది. ఆ విధంగా అమీర్‌ఖాన్‌కి దంగల్ మూవీ టైటిల్ లభించింది. ఇక ఈ చిత్రం ఎంత మంచి హిట్ అయిందో అందరికీ తెలిసిన విషయమే.

# డిసెంబర్ 13న 'ప్రణయగోదారి'



విలేజ్ డ్రామాగా రాబోతోన్న 'ప్రణయగోదారి' చిత్రంలో సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ప్రణయ గోదారి' చిత్రాన్ని పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించారు. డిసెంబర్13న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టుగా మేకర్లు అధికారికంగా పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో సినిమాలోని ప్రధాన పాత్రలను చూపించారు. ఇందులో సాయికుమార్ అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారన్న సంగతి తెలిసిందే. ఆయన వేషధారణ, ఆహార్యం, నటన ఈ చిత్రానికి స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. ప్రణయ గోదారి నుంచి ఇప్పటి వరకు రిలీజ్ అయిన కంటెంట్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. పాటలు, పోస్టర్‌లు ఇలా అన్నీ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక ఈ చిత్రాన్ని డిసెంబర్ 13న రిలీజ్ చేస్తుండటంతో.. ప్రమోషన్ కార్యక్రమాల్లో స్పీడు పెంచనున్నారు మేకర్స్.

# "డ్రింకర్ సాయి" లిరికల్ సాంగ్



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తు న్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. "డ్రింకర్ సాయి" సినిమా నుంచి 'బాగి బాగి..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు.

# పీరియాడిక్ సిరీస్‌కు వర్క్ చేయటం ఓ డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్

"ఓటీటీల్లో, వెబ్ సిరీస్‌లకు పని చేయటం అనేది యంగ్ టాలెంట్, యంగ్ టెక్నీషియన్స్‌కు గుడ్ ఫ్లాట్‌ఫామ్స్. అయితే వర్క్ పరంగా ఎప్పటికప్పుడు హిందీ, ఫ్రెంచ్, కొరియన్ వంటి ప్రాజెక్ట్స్‌ను చూస్తుంటాను. బిజీగా ఉన్నామని అప్‌డేట్ కావటం మానుకోలేం" అని అన్నారు కాస్ట్యూమ్ డిజైనర్ జోశ్యుల గాయత్రి దేవి. తాజాగా ప్రముఖ ఓటీటీ చానెల్ జీ5లో స్ట్రీమింగ్ అవుతోన్న డిటెక్టివ్ వెబ్ సిరీస్ 'వికటకవి' సిరీస్‌కు ఆమె వర్క్ చేశారు. నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రదీప్ మద్దాలి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి. ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి వికటకవి వెబ్ సిరీస్‌ను నిర్మించారు. ఈ వెబ్ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ చేస్తోంది. ఈ పీరియాడిక్ డిటెక్టివ్ వెబ్ సిరీస్‌లో తన వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ గురించి కాస్ట్యూమ్ డిజైనర్ జోశ్యుల గాయత్రి దేవి ఇంటర్వ్యూ....



**నేపథ్యం...**

నేను పుట్టింది విజయనగరం.. పెరిగిందంతా చెన్నై. ఇంటర్ వరకు చెన్నైలోనే చదువుకున్నాను. కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశాను. సామ్ సంగ్‌లో జాబ్ చేశాను. తర్వాత మైక్రోసాఫ్ట్‌లో జాయిన్ అయ్యాను. ఆ సమయంలో నేను హైదరాబాద్ వచ్చాను. ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్‌లో డెవలపర్‌గా వర్క్ చేశాను. మూడేళ్లు హైదరాబాద్‌లో వర్క్ చేసిన తర్వాత కొన్ని వ్యక్తిగత కారణాలతో జాబ్‌కి రిజైన్ చేసేశాను.

**సినీ ఇండస్ట్రీలోకి ఎలా ఎంట్రీ ఇచ్చారు...**

రెగ్యులర్‌గా ఇతర డిజైనర్స్ వచ్చి నా దగ్గర స్టిచింగ్ చేసుకుని వెళుతుండేవారు. అలా మొదలైన ఈ ప్రయాణంతో నేను కూడా మెల్లగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాను. పలాస మూవీకి నేను డిజైనింగ్ మాత్రమే చేసిచ్చాను... షూట్‌కి వెళ్లలేదు. అయితే ఆహా వాళ్లు చేసిన కుడిఎడమైతే వెబ్ సిరీస్ ద్వారా కాస్ట్యూమ్ డిజైనర్‌గా నా కెరీర్ ఇక్కడ స్టార్ట్ అయ్యింది. తర్వాత పారాహుషార్ అనే మరో సినిమాకు వర్క్ చేశాను. అయితే కొన్ని కారణాలతో ఆ సినిమా విడుదల కాలేదు. తర్వాత కరుణకుమార్‌గారు రూపొందించిన కళాపురం సినిమాకు వర్క్‌చేశాను. తర్వాత ప్రదీప్ మద్దాలిగారు డైరెక్ట్ చేసిన సర్వం శక్తిమయం సిరీస్‌కు కాస్ట్యూమ్ డిజైనింగ్ వర్క్‌చేశాను. ఈ వెబ్ సిరీస్ నాకు చాలా ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చింది. ఎందుకంటే ఓ ఫుల్ ఔట్‌డోర్ ప్రాజెక్ట్‌ని తక్కువ బడ్జెట్..తక్కువ మ్యాన్ పవర్‌తో ఎలా హ్యాండిల్ చేయాలి అని తెలుసుకున్నాను.

**పీరియాడిక్ సిరీస్ వికటకవికి వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి...**

సర్వం శక్తి మయం సిరీస్‌కు పని చేయటం నాకు వికటకవి సిరీస్‌కు వర్క్ చేయటానికి ఎంతగానో హెల్ప్ అయ్యింది. నిజానికి సర్వం శక్తిమయం సిరీస్ తర్వాత పీపుల్ మీడియా బ్యానర్ సంస్థ నిర్మించిన సిరీస్ హరికథకు వర్క్ చేశాను. అది కూడా పీరియాడిక్ సిరీస్ 90వ దశకం కథ,కథనంతో రూపొందింది. డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒక సిరీస్ షూట్ ఉన్నప్పుడు మరో సిరీస్ షూట్ లేకుండా ఉండటం కూడా కాస్త కలిసొచ్చింది. అలాగే హరికథ చేసిన వర్క్ వికటకవి విషయంలో హెల్ప్ అయ్యిందనే చెప్పాలి.




# విజయ్ తనయుడు జాసన్ సంజయ్ దర్శకత్వంలో సందీప్ కిషన్

లైకా ప్రొడక్షన్స్ చిత్ర నిర్మాణ సంస్థ ఎన్నో గొప్ప సినిమాలను రూపొందిస్తూ తనదైన గుర్తింపును సంపాదించుకుంది. స్టార్ హీరోలు, దర్శకులతోనే సినిమాలు చేయటం కాకుండా, ఎంతో మంది న్యూ టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్‌కు సహకారాన్ని అందిస్తూ ఎంకరేజ్ చేస్తోంది. ఈ క్రమంలో ఇటీవల కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తనయుడు జాసన్ సంజయ్ దర్శకత్వంలో సినిమా చేయబోతున్నట్లు లైకా సంస్థ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అనౌన్స్‌మెంట్ సినీ ఇండస్ట్రీలో, సినీ ప్రేక్షకులు, మీడియాలో ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్నట్లు పలువురి నటీనటుల చుట్టూ అల్లుకున్న ఊహాగానాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో మూవీ మోషన్ పోస్టర్ ను చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా విడుదల చేయడం అందరిలోనూ నూతనోత్సాహాన్ని నింపింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044